సంపుటం - VIII
నెం. 3

11 డిసెంబర్, 1996
బుధవారము,
(శక సం. 1918
అగ్రహాయణం - 20)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయసూచిక

| | పేజినెం. |
|---|---|
| 1. సభా కార్యక్రమము | 121 |
| 2. ప్రశ్నలు వాగ్రూప సమాధానములు. | 122 |
| 3. జీరో అవర్ | 149 |
| 4. అర్జీల సమర్పణ | 162 |
| 5. సంతాప ప్రతిపాదనలు: | 163 |
| 1 ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీసభ్యురాలు శ్రీమతి మాగంటి వరలక్ష్మి గారి మృతిపట్ల సంతాపము. | |
| 2 ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ మొక్కపాటి వెంకటేశ్వరరావు గారి మృతిపట్ల సంతాపము. | |
| 3 ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ నీలం ఛార్లెస్‌గారి మృతిపట్ల సంతాపము. | |
| 4 ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ జి. ఈశ్వర్‌గారి మృతిపట్ల సంతాపము. | |
| 5 ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ జి. కోటయ్యగారి మృతిపట్ల సంతాపము. | |
| 6 ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ జి. గోపాలరెడ్డిగారి మృతిపట్ల సంతాపము. | |
| 7 ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యురాలు శ్రీమతి కనకరత్నమ్మగారి మృతిపట్ల సంతాపము. | |
| 8 పూర్వపు హైదరాబాదు రాష్ట్ర శాసనసభ్యులు శ్రీ జగన్నాధరావు చంద్రికిగారి మృతిపట్ల సంతాపము. | |
| 6. సభా సమక్షములో ఉంచిన పత్రము | 166 |
| 7. రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: | 166 |
| 1 6–12–96న హైదరాబాదు పాతనగరంలో జరిగిన పోలీసు కాల్పుల గూర్చి. | |
| 2 కడప జిల్లా జమ్మలమడుగు పోలీసు స్టేషను లాకప్‌లో మృతిని గూర్చి. | 197 |
| 8. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము–I) | 204 |

---

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరు గారిచే శాసనసభ
ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.

1997

J.No.69

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : | శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి |
| | | శ్రీ ఎం. రాజయ్య |
| | | శ్రీమతి వై. సీతాదేవి |
| | | శ్రీ జి. అప్పల సూర్యనారాయణ |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ సి. వెంకటేశన్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి. సుబ్బారావు |
| | | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ బి.వి. శర్మ |
| | | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |
| | | శ్రీ కె. తుల్జానందసింగ్ |
| | | శ్రీ అహమద్ అతావుల్లా |
| | | శ్రీమతి టి. అంజనీబాయి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | | శ్రీ ఖాజామొయినుద్దీన్ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ లైకూర్ రెహమాన్ అన్సారి |
| | | శ్రీ ఆర్. అంజయ్య |
| | | శ్రీ సయ్యద్ అహమద్ |
| | | శ్రీ ఎస్.వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధీ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. కాశిరాజు |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

## (పదవ శాసనసభ)

---

తొమ్మిదవ సమావేశము: డిశంబరు 11, 1996

---

(సభ ఉదయం 6.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## సభా కార్యక్రమము

(ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, కాంగ్రెసు పార్టీకి చెందిన గౌ॥ సభ్యులందరూ లేచి తమతమ అడ్జర్నుమెంటు మోషన్ను అనుమతించాలని గట్టిగా కోరారు)

**Mr. Speaker:-** Please take your seats. I have received your adjournment motions.

***శ్రీ పి. రామయ్య (నిడుమోలు):-*** అధ్యక్షా, కార్మికులకు వ్యతిరేకంగా సూపర్‌న్యూమరీ పోస్టులను క్రియేట్ చేస్తూ యిచ్చిన జీ.ఓ. వచ్చింది. దానిని గురించి చర్చించాల్సిన అవసరం వుంది కాబట్టి మా అడ్జర్నుమెంటు మోషనును అనుమతించండి.

***శ్రీ పి. జనార్ధన్ రెడ్డి (ఖైరతాబాద్):-*** మేముకూడా అడ్జర్నుమెంటు మోషనుకు నోటీసిచ్చాం అధ్యక్షా. ఆల్విన్‌కు సంబంధించి కార్మికులకు వ్యతిరేకంగా నిర్ణయాలు చేస్తున్నారు. దానిమీద చర్చ జరగాలి.

**Mr. Speaker:-** The adjournment motion given notice of by Sri P. Ramaiah, Sri B. Venkateswar Rao and 13 others with regard to the abolition of supernumerary posts created in various Government Departments to redeploy workers of closed/sick industries through an Ordinance specially in the matter of redeployed employees of Allwyn Industries, Hyderabad, has been disallowed. Ordinance has been issued. When the Ordinance comes before the House you can discuss. The second Adjournment Motion given notice of by Sri. P. Purushotham Rao with regard to killing of youth in the name of encounter by the police in Adilabad district has been disallowed. You can come in another form.

***శ్రీ పి. రామయ్య:-*** 304 యిచ్చాం. దానిని అనుమతించండి.

**Mr. Speaker:-** I have disallowed it. If you want to discuss it, you can come in another form.

**శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:-** ఏ షేపులో అనుమతిస్తున్నారో చెప్పండి. ఎంతోమంది కార్మికులకు ఈ ఆర్డినెన్సు వల్ల అన్యాయం జరుగుతోంది.

**Mr. Speaker:-** I will discuss with all the floor leaders.

**శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:-** అన్ని పార్టీల అభిప్రాయాలూ తీసుకోండి. ఈ సెషన్‌లోనే అనుమతించండి.

**Mr. Speaker:-** Your name is also there in the Adjournment Motion. Please resume your seat. I will discuss.

**శ్రీ పి. పురుషోత్తమరావు (సిర్పూరు):-** ఇది చాలా సీరియస్ ఇష్యూ సార్. 304 యివ్వండి.

**Mr. Speaker:-** Please hear me. There are several notices given under Rule 304 by various Members belonging to different parties. I will discuss with the leaders.

**శ్రీ పి. పురుషోత్తమరావు:-** ఎష్యూరెన్సు యివ్వండి, సార్. It is a serious issue.

**Mr. Speaker:-** You come in another form. **I have disallowed your Adjournment Motion. If you come in another form, I will see that it comes before the House.**

**Sri P. Purushotham Rao:-** Sir, it is a very important issue.

**Mr. Speaker:-** I will discuss with you and finalise today. I will positively consider your case. Please resume your seat. I will take it up under Rule 304.

(Interruption by Sri P. Purushotham Rao)

You cannot compel the Chair. Please resume your seat. I assure you that I will see that it comes before the House.

Question No. 3143 (11) postponed at the request of the Member.

## ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### కొత్త జిల్లాల ఏర్పాటు

**12-**

***3597 - (ఎస్)- సర్వశ్రీ ఎస్. వెంకటేశ్వరరావు (ఎల్లవరం), జి.విజయరామారావు (గజ్వేల్), జె. వెంకట అప్పారావు (జగ్గంపేట), బి.సత్యానందరావు:** ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:-

(అ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త జిల్లాలను ఏర్పాటు చేయాలనే తాజా ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వానికి వున్నదా;

(ఆ) నాలుగు జిల్లాలలోని గిరిజన ప్రాంతాలను కలిపి ఒక కొత్త జిల్లాను ఏర్పాటు చేసి దానికి విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు పేరు పెడతారా?

**ముఖ్యమంత్రి తరపున రెవెన్యూ శాఖమంత్రి (శ్రీ టి. దేవేందర్‌గౌడ్):-** (అ) లేదండి; (ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

**శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు:-** అధ్యక్షా, రాష్ట్రం మొత్తంమీద అల్లూరి సీతారామరాజు పేరుమీద ఒక విశ్వవిద్యాలయం గాని, ఒక ప్రాజెక్టుగాని, ఒక జిల్లాగాని ఏదీ లేదు. అందువల్ల గిరిజనులు అధికంగా వున్న ఖమ్మం ఏజన్సీ, తూర్పుగోదావరి ఏజన్సీ, పశ్చిమగోదావరి ఏజన్సీ, విశాఖపట్నం ఏజన్సీ - ఈ నాలుగింటినీ కలిపి అల్లూరి సీతారామరాజు జిల్లాగా ఏర్పాటు చేస్తారా? లేదా ఆయన పుట్టిన పశ్చిమ గోదావరి జిల్లాకుగాని, ఆయన విప్లవ ఉద్యమం సాగించిన తూర్పుగోదావరి జిల్లాకుగాని ఆయన పేరు పెడతారా? పరిశీలన చేస్తారా? ఆ విధంగా ఒక జిల్లాకు వారి పేరును పెట్టాలని కోరుతున్నాను.

**శ్రీ టి. దేవేందర్‌గౌడ్:-** అటువంటి ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం వద్ద లేదు.

**Dr. G. Vijaya Rama Rao:-** Sir, there are certain revenue disvisions which are far away from the district head-quarters. The Siddipet division in Medak district is 150 Kms. away from the district head-quarters. Similar is the case in other districts also, where certain divisions are far away from the district head-quarters and the people are facing lot of problems to reach the district head-quarters. In view of the difficulties experienced by the people, will the Government come forward with a proposal for formation of new districts in the State?

**శ్రీ బి. సత్యానందరావు (కొత్తపేట):-** అధ్యక్షా, తూర్పుగోదావరి జిల్లా ఎక్కువ జనాభా కలిగివున్నది. ఆ జిల్లాలో జిల్లా హెడ్‌క్వార్టర్సు దూరంగా వుండటంవల్ల యితర ప్రాంతాలవారు చాలా యిబ్బందులకు గురవుతున్నారు. కోనసీమ ప్రాంతం.......

**Mr. Speaker:-** This is not with regard to the new districts. It is with regard to a district comprising of tribal areas. Without reading the question don't ask supplementaries. You put a separate question.

**శ్రీ పి. పురుషోత్తమరావు:-** అధ్యక్షా, ఆదిలాబాదు జిల్లాలో మంచిర్యాల జిల్లాను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తామని గతంలో అన్నారు. ఈ ప్రతిపాదన ఎంతవరకూ వచ్చింది? ప్రభుత్వం గతంలో దీనిని పరిశీలిస్తామని అన్నారు. పేపర్ కటింగ్సు చూపిస్తాను. మంచిర్యాల జిల్లా ఏర్పాటు గురించి పరిశీలించారా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, కొత్తగా జిల్లాలు ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం వద్దలేదు.

8.40 ఉ. అయితే బి.పి.ఆర్. విఠల్ కమిటీ రెవిన్యూ ఎడ్మినిస్ట్రేషన్ రిఫామ్స్ గురించి కొన్ని సూచనలు చేశారు. అది మాత్రం ఇంతకుముందు ఉన్న ప్రభుత్వం కూడా పరిశీలించింది. ఇప్పుడు మాత్రం ఖచ్చితంగా, కొత్తగా ఎలాంటి జిల్లాలు ఏర్పాటుచేసే ప్రతిపాదన కోనసీమలోగానీ, ఆదిలాబాద్‌లోగానీ అలాంటి ప్రతిపాదన ప్రభుత్వం వద్ద లేదని తెలియజేస్తున్నాను.

శ్రీ చిక్కాల రామచంద్రరావు (తాళ్ళరేవు):- అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లా రాష్ట్రంలోకెల్లా అతి పెద్ద జిల్లా. ఇది గతంలో అసెంబ్లీలో కూడా వచ్చింది. దీనికి సంబంధించి 1992లో నేను క్వశ్చన్ వేసినప్పుడు ఆన్సర్ వచ్చింది. రాజమండ్రి కేంద్రంగా కోనసీమను ఏర్పాటుచేసే ప్రతిపాదన ఉందని వచ్చింది. ఇప్పుడు మంత్రిగారు కొత్త జిల్లాలు ఏర్పాటుచేసే ప్రతిపాదన లేదని అంటున్నారు. తూర్పుగోదావరి జిల్లాను పెద్ద జిల్లాగా ప్రభుత్వం గుర్తించింది. ఇది ఎప్పటినుండో జరుగుతోంది. జిల్లాలకు వచ్చే గ్రాంట్లు జిల్లాలవారీగా వచ్చినప్పుడు మాకు నష్టం జరుగుతోంది. అందువలన దానిని కోనసీమ జిల్లాగా తీసుకొని రాజమండ్రి కేంద్రంగా జిల్లా ఏర్పాటుచేసే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉందా అని అడుగుతున్నాను.

**Mr. Speaker:-** There are no such proposals before the Government. Please resume your seat.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా ఆదిలాబాద్, ఈస్ట్, వెస్ట్ జిల్లాలను తిరిగి ఏర్పాటు చేస్తున్నారని ఇదివరలో అన్నారు. చిత్తూరు జిల్లాను కూడా బాలాజీ జిల్లాగా మార్చేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. గతంలో ఇటువంటి ప్రయత్నం జరిగింది. మీరు ఇటువైపు ఉన్నప్పుడు దీనిని రెయిజ్ చేయడం జరిగింది. పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా ఈ విధంగా విభజన చేయడానికి అవకాశం ఉందా? కనీసం పరిశీలన చేస్తారా? స్పందించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- అధ్యక్షా, ఈ ప్రశ్నలో మొదట నాలుగు జిల్లాలలో ఉన్న గిరిజన ప్రాంతాలను కలిపి గిరిజన జిల్లాగా ఏర్పాటుచేసి అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాలని సూచించడం జరిగింది. ఈ జిల్లాల రీఆర్గనైజేషన్‌కు కమీషన్ వేస్తారా? చిత్తూరు జిల్లాను బాలాజీ జిల్లాగా ఏర్పాటు చేస్తామని గతంలో చెప్పడం జరిగింది. ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లాల గురించి కూడా కోరడం జరిగింది. ఇంతకు ముందు వున్న బి.పి.ఆర్. విఠల్ కమిటీ జిల్లాల గురించి కూడా కోరడం జరిగింది. ఇంతకుముందే బి.పి.ఆర్. విఠల్ కమిటీ కొన్ని సూచనలు దీనిపై చేయడం జరిగింది. మరల ఇప్పుడు ఈ విషయంపై రీఆర్గనైజేషన్ కమిటీ వేసే ప్రతిపాదన వుందా? చేస్తారా అని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- వారు రెండు క్వశ్చన్స్ అడిగారు. ఒకటి ఇప్పుడు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదు.

మిస్టర్ స్పీకర్:- రిప్రజెంటేషన్స్ ఏమైనా వచ్చాయా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- రిప్రజెంటేషన్స్ చాలా వున్నాయి. బి.పి.ఆర్. విఠల్ కమిటీ రిపోర్టు వుంది. ప్రస్తుతం అలాంటి ప్రతిపాదన లేదు. కొత్త జిల్లాలు ఏర్పాటు చేయునప్పుడు అల్లూరి సీతారామరాజుగారి పేరు పెట్టే ప్రసక్తి లేదు.

(Interruption by Sri P. Janardhan Reddy)

**Mr. Speaker:-** The Revenue Minister said there is no such proposal.

శ్రీ చప్పిడి వెంగయ్య (కంభం):- అధ్యక్షా, పి.వి. నరసింహారావుగారు ప్రాతినిధ్యం వహిస్తున్న నంద్యాల లోకసభ నియోజకవర్గంలో...

శ్రీ పి. నాగేశ్వరరావు:- గతంలో ముఖ్యమంత్రిగారు ఇటువైపు ఉన్నప్పుడు వేరే చెప్పారు.

శ్రీ చప్పిడి వెంగయ్య:- పి.వి. నరసింహారావుగారు నంధ్యాల లోకసభ నియోజక వర్గంనుండి గెలిచి ప్రధానమంత్రి అయిన తరువాత నంధ్యాల జిల్లా ఏర్పాటు చేస్తామని కొన్ని సందర్భాలలో మాకు చెప్పారు. ఆ ప్రతిపాదన ప్రస్తుతం ప్రభుత్వం వద్ద వుందా? దానిని పరిశీలన చేసి నరసింహారావుగారి మాట ప్రకారం నంధ్యాల జిల్లా ఏర్పాటు చేస్తారా అని అడుగుతున్నాను. Is there any such proposal?

శ్రీ ఎ.జె.వి. బుచ్చి మహేశ్వరరావు (అల్లవరం):- మొదటినుండి మా ప్రాంతం ఒక ప్రత్యేకత కలిగి వుంది. మూడువైపుల గోదావరి, ఒక వైపు సముద్రం ఉండి మొత్తం 35 లక్షల మంది జనాభాలో 15 లక్షల మంది వోటర్లు వున్న ప్రాంతం. ఎప్పటినుండో ప్రత్యేకజిల్లా కావాలని కోరుతున్నాము. ఆ ప్రతిపాదన లేదని మంత్రిగారు చెప్పడం దురదృష్టకరం. మాకు ఏ ఇబ్బంది కలిగినా 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న హెడ్‌క్వార్టర్స్‌కు వెళ్ళవలసి వస్తోంది. 5 గంటల ప్రయాణం. మాకు అన్ని విషయాలలోను ఇబ్బంది కలుగుతోంది కాబట్టి ప్రత్యేకజిల్లా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. రాంభూపాలరెడ్డి (పాణ్యం):- అధ్యక్షా, మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరేది ఏమిటంటే, నంద్యాల పార్లమెంటు ఎలక్షన్ల సందర్భంలో తెలుగుదేశం అభ్యర్థిని గెలిపిస్తే నంద్యాల జిల్లా ఏర్పాటు చేస్తామని పబ్లిక్ మీటింగ్‌లో ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది కాబట్టి నంద్యాల ప్రజల చిరకాల వాంఛగా ఈ జిల్లాను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. పి.వి. నరసింహారావుగారు ఏ మీటింగ్‌లో చెప్పలేదు గానీ గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు నంద్యాల పబ్లిక్ మీటింగ్‌లో, భూమా నాగిరెడ్డిగారిని గెలిపిస్తే ఖచ్చితంగా నంద్యాల జిల్లా ఇస్తామని చెప్పడం జరిగింది. అందుకనే నంద్యాల ప్రజలు అత్యధిక మెజారిటీతో నాగిరెడ్డిని గెలిపించడం జరిగింది. కాబట్టి ముఖ్యమంత్రిగారు చేసిన వాగ్దానాన్ని ఖచ్చితంగా నిలబెట్టుకోవాలని, కోరుతున్నాను.

శ్రీ కె. రామకృష్ణ (అనంతపూర్):- అధ్యక్షా, మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరేది ఏమిటంటే, రాయలసీమలో పి.వి. నరసింహారావుగారు గెలిచినప్పుడు

నంద్యాల జిల్లా ఏర్పాటుచేస్తామని ఆశ పెట్టారు. ఆయన వెళ్ళారు కాబట్టి కాలేదు. చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడే తిరుపతి కేంద్రంగా బాలాజీ జిల్లా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఆ విధంగా అక్కడి ప్రజల కోరిక తీర్చాలని కోరుతున్నాను.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి (శ్రీకాళహస్తి):- అధ్యక్షా, చిత్తూరు జిల్లాను బాలాజీ జిల్లాగా మార్చినందున ప్రభుత్వానికి ఎక్కువగా అదనపు ఖర్చు ఉండదు. తిరుపతిలోనే కావలసినంత సెక్యూరిటీ వుంది. ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్. ఆఫీసర్లు ఉన్నారు. ఎక్కువ ఖర్చు కాకుండా ఏర్పాటు చేయడానికి అవకాశం ఉంది. ప్రపంచం మొత్తం మీద ఆ జిల్లా చాలా ప్రాముఖ్యతను సంతరించుకొంది కాబట్టి దానిని ఏర్పాటు చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కుంజా బొజ్జి (భద్రాచలం):- అధ్యక్షా, భద్రాచలం కేంద్రంగా చుట్టుప్రక్కల గిరిజన ప్రాంతాలతో కలిపి భద్రాచలం జిల్లా చేస్తారని చాలాకాలం నుండి అనడం జరుగుతోంది. ఇది పార్లమెంటు నియోజకవర్గం, చారిత్రక స్థలం. కాబట్టి, ఇది కూడా పరిశీలన చేయాలని కోరుతున్నాను.

8.50 ఉ. శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- చాలామంది చాలా జిల్లాలు కావాలని కోరుతున్నారు. ఇప్పటికే ఒక్కొక్క జిల్లాను మూడు జిల్లాలుగా డివైడ్ చేయాలని రిప్రజెంటేషన్స్ వచ్చాయి. ఒక విషయం ఆలోచించాలి. జిల్లాలు పెంచినంత మాత్రాన ఎడ్మినిస్ట్రేషన్ మెరుగు అవుతుందనేది కరెక్టు కాదు. జిల్లాలు కాకుండా డివిజన్లుగా కానీ, లేక ఎడ్మినిస్ట్రేషన్ యూనిఫాంగా తేవాలని మనసులో పెట్టుకొన్నాము. మండల్ ఎస్టాబ్లిష్‌మెంట్ వచ్చింది. డివిజన్ స్థాయిలో ఆలోచిస్తే డి.ఎస్.పి. డివిజన్, ఆర్.డి.వో. డివిజన్, ఇంజనీరింగ్ డివిజన్ వేరేగా వున్నాయి. అవసరం అయితే ఇంకా రెవిన్యూ డివిజన్లు పెంచడానికి ఆలోచిస్తామని తెలియజేస్తున్నాను. కొత్త జిల్లాల ఏర్పాటుపై ప్రభుత్వానికి ఇంకా ఎలాంటి ఆలోచన లేదు. ఎలాంటి ప్రతిపాదన లేదని స్పష్టంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా ఈ సందర్భంగా గవర్నమెంటు ఆఫీసులన్నిటినీ ఒకే కాంప్లెక్సులోకి తేవడానికి ఆలోచిస్తున్నాము. డిస్ట్రిక్ట్ లెవెల్‌లో డిస్ట్రిక్ట్ కలెక్టరేట్‌లోకి అన్ని ఆఫీసులు తీసుకురావడమనేది ఆలోచన. అవసరమైతే కొన్ని పాత బిల్డింగులను అమ్మేసి, ఆ డబ్బులతో డిస్ట్రిక్ట్ లెవెల్‌లో, రెవెన్యూ డివిజన్ లెవెల్‌లో, మండల స్థాయిలో, అన్ని ఆఫీసులనూ ఒకే కాంప్లెక్సులోకి తెచ్చే విధంగా ఆలోచిస్తున్నాము. అది కూడా ఈ సంవత్సరమే స్టార్ట్ అవుతుందని మనవి చేస్తున్నాను.

(గౌరవ ఇండిపెండెంట్ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

**Mr. Speaker:-** What more you want? There is no such proposal. Please resume your seats. It has been replied sufficiently.

శ్రీ పి. పురుషోత్తమరావు:- ఒకసారి ఇస్తామని, ఒకసారి ఇవ్వమని చెబితే ఎట్లా? ఇది చాలా అన్యాయం. ప్రజల కోర్కెలను వినవలసిన అవసరం వుంది. అధ్యక్షా, మాకు మైకు ఇవ్వండి సర్.

**Mr. Speaker:-** I don't give mike. Please hear me first.

**శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి (తుంగతుర్తి):-** అధ్యక్షా, మాకు హక్కు లేదా?

(Interruption by Sri. P. Purushotham Rao)

**Mr. Speaker:-** Please resume your seat. Hear me first. I have permitted you to ask one supplementary. You have asked the supplementary and the reply has also come. Why three of you are standing simultaneously? It is very bad.

**శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి:-** నిరసన తెలిపే హక్కు మాకు లేదా?

(అంతరాయం)

(శ్రీ పి. పురుషోత్తమరావు స్పీకరు పోడియం వద్దకు వెళ్లారు)

**Mr. Speaker:-** I am warning you. I will stick to the Rules. If anybody is obstructing the proceedings, I will take action. I am warning you. Please don't waste the time of the House.

(శ్రీ పి. పురుషోత్తమరావు స్పీకరు పోడియం వద్దనుండి తమ స్థానానికి తిరిగి వెళ్లారు)

**శ్రీ పి. పురుషోత్తమరావు:-** అధ్యక్షా, మంచిర్యాల జిల్లా ఏర్పాటు కోసం గత 15 సంవత్సరాల నుంచి మా ప్రజలు ఎన్నో ఆశలతో ఉన్నారు. వారి ఆశలను వమ్ము చేశారు. ముఖ్యమంత్రిగారు కనీసం చూస్తామని, పరిశీలిస్తామని కూడా చెప్పలేదు. వారు ఏ విధంగా స్పందించలేదు. మా ఆశలు నిరాశ చేశారు. మంచిర్యాల జిల్లా ఏర్పాటుకు హామీ ఇవ్వనందుకు మా తీవ్రమైన నిరసనను తెలియజేస్తూ మేము వాకౌట్ చేస్తున్నాము.

(Sri P. Purushotham Rao staged a walk out)

## ఆర్.టి.సి. బస్ డిపోలు

13-

*1933 - *శ్రీ డి. చిన మల్లయ్య (ఇందుర్తి):-* ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1994-95 సంవత్సరంలో, రాష్ట్రంలో మంజూరైన రోడ్డు రవాణా సంస్థ డిపోలెన్ని? ఇప్పటివరకు శంకుస్థాపనలు జరిగిన డిపోలెన్ని;

(ఆ) డిపోల నిర్మాణపు పనులను కాంట్రాక్టర్లకు ఇవ్వడం జరిగినదా? లేక శాఖాపరంగా నిర్వహించడం జరిగినదా;

(ఇ) అన్నిచోట్ల పనులను ప్రారంభించారా? లేనిచో అందుకుగల కారణములెవ్వి;

(ఈ) బెజ్జంకి, కోహెడ, చిగురుమామిడి, ఇందుర్తిలలో బస్ షెల్టర్ల నిర్మాణం ప్రస్తుతం ఏ దశలో నున్నది;

ముఖ్యమంత్రి తరపున హోమ్, జైళ్ళు, ఫైర్ సర్వీసులు మరియు సినిమాటోగ్రఫీ శాఖామంత్రి (శ్రీ ఎ. మాధవరెడ్డి):- (అ) 1994-95 సంవత్సరంలో రాష్ట్రంలో నాలుగు ఆర్.టి.సి. డిపోలు మంజూరు అయ్యాయి.

1) ఉట్నూరు - అదిలాబాదు
2) వికారాబాదు - రంగారెడ్డి జిల్లా
3) భాస్కరరావు పేట - విజయవాడ, కృష్ణా జిల్లా
4) పిడుగురాళ్ల - గుంటూరు జిల్లా.

1994-95 సంవత్సరంలో ఈ బస్సు డిపోలలో దేనికీ శంకుస్థాపన చేయటం జరగలేదు.

(ఆ) పై నాలుగు డిపోల నిర్మాణం పనులకోసం టెండర్లను పిలిచి కాంట్రాక్టర్లకు అప్పగించడమయింది.

(ఇ) అవునండి అన్ని డిపోలలో పన్నులను ప్రారంభించడం జరిగింది అవి కొనసాగుతున్నాయి.

(ఈ) బస్సు షెల్టర్ల నిర్మాణం పనులు ఈ క్రింది విధంగా వున్నాయి:

1) బజ్జంకి - భూమిని గుర్తించడం జరిగింది. రెవెన్యూ అధికారులు కేటాయింపు ప్రతిపాదనలు ఖరారు చేస్తున్నారు.
2) కోహెడ - భూమిని గుర్తించడమయింది. రెవెన్యూ అధికారులు కేటాయింపు ప్రతిపాదనలను ఖరారు చేస్తున్నారు.
3) చిగురు మామిడి - భూమిని గుర్తించే పని కొనసాగుతున్నది.
4) ఇందుర్తి - భూమిని గుర్తించే పని కొనసాగుతున్నది.

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో నాలుగింటి గురించి చెప్పారు. కరీంనగర్ జిల్లాలో హుస్నాబాదులో శంకుస్థాపన జరిగి 1994-95 లోనే పని ప్రారంభించబడింది. అది గుర్తింపులో లేదా? తర్వాత, బెజ్జంకి, కోహెడ, చిగురుమామిడి, ఇందుర్తిలలో భూములు ప్రభుత్వానికి అప్పగించడానికి సిద్ధంగా ఉన్నా, ఆర్.టి.సి. వారు ఇందుర్తి, చిగురుమామిడిలలో స్వీకరించడానికి సిద్ధంగా లేదు. స్వీకరించిన వాటిలో పని ప్రారంభించలేదు. వాటిని గుర్తించి పని ప్రారంభిస్తారా? ఇకముందు ప్రతి మండలంలో, మేజర్ పంచాయతీలలో బస్ షెల్టర్ల నిర్మాణానికి కార్పోరేషను వారికి ఏమైనా ఆదేశాలు జారీచేస్తారా? అదే విధంగా 15,16 కిలో మీటర్లకు ఒక డిపో ఇస్తున్నారు. అలా కాకుండా ప్రతి నియోజకవర్గానికి ఒక బస్‌డిపో ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వం చేస్తుందా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- గౌరవ సభ్యులు బస్ షెల్టర్ల గురించి, వారి నియోజక వర్గంలో నాలుగింటి గురించి అడిగారు. నేను ఇప్పుడే చెప్పాను. 4 బస్సు షెల్టర్లు మీకు ఎక్కడ కావాలో మీరు ల్యాండ్ ఇప్పించినట్లయితే, వీలయినట్లయితే 50

శాతం కంట్రిబ్యూషన్‌ను ఇచ్చినట్లయితే – లేకపోతే కూడా – 4 బస్సు షెల్టర్లు నిర్మాణం పనులు ప్రారంభించడం జరుగుతుంది. మీరు ల్యాండ్ ఐడెంటిఫై చేసి ఇప్పించండి. ఇంక కాన్‌స్టిట్యూయెన్సికి ఒక డిపో అంటున్నారు. ఈ రోజు రాష్ట్రవ్యాప్తముగా 1,956 డిపోలున్నాయి. 452 బస్ స్టేషన్లున్నాయి. బస్ షెల్టర్లు 1,382 ఉన్నాయి. 1994–95లో, 1995–96లో శాంక్షన్ చేసిన బస్ షెల్టర్లు, స్టేషన్లు, డిపోలు ఉన్నాయి. ఇంకా కొన్ని ప్రపోజల్స్ ప్రభుత్వం దగ్గర ఈ రోజు పెండింగులో ఉన్నాయి.

శ్రీ ఆర్. చంద్రశేఖర రెడ్డి (వనపర్తి):- అధ్యక్షా, ఈ బస్ డిపోలు, స్టేషన్ల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని సేకరించినప్పుడు ల్యాండ్ అక్విజిషన్‌లో డిలే అయితే, వుయ్ కెన్ అండర్‌స్టాండ్. కాని ఈ ఏలీనేషన్ విషయంలో – ప్రభుత్వ ల్యాండ్‌ను ఆర్.టి.సి.కు ట్రాన్స్‌ఫర్ చేయడానికి చాలా లెంగ్తీ ప్రొసీజర్ వుండడంవల్ల కాస్ట్ ఎస్కలేషన్ వస్తోంది. మనం చేసుకున్న అంచనాలు తారుమారు అయిపోయి, పనులు నిర్మాణంలో నిలిచి పోతున్నాయి. ఏలినేషన్ ప్రొసెస్ సింప్లిఫై చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఎలినేషన్ ప్రొసీజర్ సింపిఫై చేస్తాము. వారు చెప్పిన సలహాలు కూడా పరిగణనలోకి తీసుకుని ఆ విధంగా చేస్తాము. వాస్తవానికి ఈ రోజు ఉన్న పరిస్థితిని బట్టి గవర్నమెంటు ల్యాండ్‌కు ఫస్ట్ ప్రయారిటీ ఇస్తాము. డొనేషన్స్ ఇచ్చినా తీసుకుంటాము. అలా కాని పరిస్థితులలోనే ల్యాండ్ అక్విజిషన్ చేయడం జరుగుతుంది.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):- అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని నేను ఒకటి అడగదలచుకున్నాను. 1993–94లో వరంగల్లు జిల్లాలో క్రూషియల్ బ్యాలెన్సెస్ నుంచి ఒక్కొక్క బస్సు షెల్టర్టుకు రూ.20,000/– చొప్పున దాదాపు రూ. 10.00 లక్షలు ఆర్.టి.సి., వరంగల్లు వారికి జిల్లా కలెక్టరు ఇవ్వడం జరిగింది. అట్టి బస్సు షెల్టరు నిర్మాణం ఈనాటి వరకు చేపట్టలేదు. వాటిని చేపట్టడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా? దయచేసి తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- నేను ముందరే చెప్పాను. ఎందుకంటే, రాష్ట్రవ్యాప్తంగా 1,382 బస్సు షెల్టర్లు ఇప్పటికే ఉన్నాయి. వారు క్రూషియల్ బ్యాలెన్సెస్ నుంచి ఇచ్చామని అన్నారు. 1992–93లో క్రూషియల్ బ్యాలన్సెస్ లేవు. అవి 1989 కంటే ముందు ఉండేవి. గౌరవ సభ్యులు మరచిపోయారేమో తెలియదు. ఆ రోజులలో అదిలాబాదు జిల్లా కాని, మిగతా జిల్లాలలో కాని క్రూషియల్ బ్యాలన్సుల క్రింద ఇచ్చిన అమౌంట్ ఆర్.టి.సి. బాగా ఉపయోగించుకుంది. అవన్నీ పూర్తి చేయడం జరిగ్గింది. క్రాంతి పథకంలో అప్పుడు కొన్ని చేశాము. అదిలాబాదు జిల్లాలో చూసినట్లయితే క్రూషియల్ బ్యాలన్సుల క్రింద ఇచ్చిన వాటిని టేకప్ చేశాము. ఏమైనా ఇన్‌కంప్లీట్ ఉన్నట్లయితే, అవి ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే, వాటిని తప్పకుండా ఆర్.టి.సి. అదనంగా ఫండ్స్ ఇచ్చి పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నాము.

9.00 ఉ. శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- రూ.10 లక్షలు కలెక్టర్ దీనికోసం ఇచ్చారు. కావాలంటే పరిశీలించమనండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఇందులో అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పాను. వారు వేరే ప్రశ్న వేశారు. నేను నోట్ చేసుకుని తప్పకుండా చర్య తీసుకుంటాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రెకల్:-) మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో బెజ్జంకికి సంబంధించి అధికారులు భూమి గుర్తిస్తున్నారని అన్నారు. కోహెడకి సంబంధించి అధికారులు భూమిని గుర్తిస్తున్నారని అన్నారు. చిగురుమామిడికి సంబంధించి భూమి గుర్తించే పని సాగుతోందని అన్నారు. అసలు ఏ తేదీన మంజూరు అయ్యింది, ఏ తేదీన గుర్తింపు చేశారు? అసలు ఏ తేది నుండి అమలు జరుగుతోంది? అసలు గుర్తింపు అంటే ఏమిటి? మేము ఇస్తామంటున్నా తీసుకోవడం లేదు. ఏ తేదీన శాంక్షన్ చేశారు? గుర్తించి ఎంత కాలం అయ్యింది? జాప్యం కావడం జరుగుతోంది. చీఫ్‌విప్‌గారు ఈ విషయాన్ని ప్రస్తావించారు. దీనివల్ల ధర పెరుగుతోంది. జాప్యం జరగడానికి కారణం ఏమిటి? జాప్యానికి కారకులయిన వారి మీద చర్య తీసుకుంటారా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- బస్సు షెల్టర్స్ కన్‌స్ట్రక్షన్ కోసం రూ.30,000/- అవుతుంది. కోహెడ విషయంలో 22 గుంటల స్థలం ఐడెంటిఫై చేయడం జరిగింది. సర్వే నం. 1229, అలినేషన్ ప్రపోజల్ 30.11.96న అయ్యింది. నియమనిబంధనల దృష్ట్యా బస్సు షెల్టర్స్‌కి ల్యాండ్ కావాలి. వాస్తవానికి 50 శాతం అవుతుంది. కాంట్రిబ్యూషన్ ఇవ్వాలి. అలా అయితే వెంటనే టేకప్ చేయడానికి అవుతుది. ఈ 4 వివిధ స్థాయిలలో ఉన్నాయి. గౌరవసభ్యులు మల్లయ్యగారు చెప్పారు. ల్యాండ్ ఇప్పిస్తామన్నారు. ల్యాండ్ ఇప్పిస్తే మొదలు పెట్టడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఈ 4 ఏ తేదీన మంజూరు అయినాయని అడిగాను. ఎప్పుడు భూమి గుర్తించారని అడిగాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఈనాడు బస్సు షెల్టర్స్ కావాలని ప్రపోజల్స్ ఇస్తే, ల్యాండ్ అవైలబుల్ ఉంటే 50 శాతం అమౌంట్ కాంట్రిబ్యూషన్ చేస్తే వెంటనే కన్‌స్ట్రక్షన్ టేకప్ చేస్తామని అంటున్నాము. మంజూరు అవసరం లేదు. 50 శాతం కాంట్రిబ్యూషన్ ల్యాండ్ ఇస్తే చాలు.

శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి):- అధ్యక్షా, విజయనగరం జిల్లా చీపురుపల్లిలో 19.5.95న ఆర్.టి.సి. బస్సు షెల్టర్‌ని శంఖుస్థాపన చేయడం జరిగింది. వీకర్ సెక్షన్స్ వారికి తిరిగి ఇళ్లు ఇస్తారా? అక్కడ 6 లక్షలు ఖర్చు పెట్టడం జరిగింది. రెండు సార్లు ముఖ్యమంత్రికి లేఖలు వ్రాయడం జరిగింది. ఆనాడు ఎన్.టి. రామారావుగారు శంఖుస్థాపన చేసినా ఇప్పటి వరకు పని ప్రారంభించలేదు. దీనికి దయచేసి సమాధానం చెప్పమనండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- గౌరవసభ్యులు అడిగినది కావాలంటే వివరంగా చెబుతాను. ఇప్పటివరకూ సుమారు బస్సు స్టేషన్స్ 24 మంజూరు చేయడం జరిగింది. పని ప్రారంభించడం జరిగింది. ఎక్కడెక్కడ ఏ ఏ స్థలాల్లో అనేది వివరాలు కావాలంటే

ఇస్తాను. 29 బస్సు స్టేషన్స్ శాంక్షన్ చేసి పని ప్రారంభించబోతున్నాము. ఇంకా ప్రపోజల్స్ లిస్ట్ చదవమంటే చదువుతాను.

**మిస్టర్ స్పీకర్:-** యు ప్లేస్ ఇట్ ఆన్‌ది టేబుల్.

**శ్రీ ఎ. మాధవరెడ్డి:-** 42 ప్రపోజల్స్ ఉన్నాయి. చీపురుపల్లి విషయానికివస్తే, ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారు అపుడు శంఖుస్థాపన చేశారు. బోర్డ్ పర్మిషన్ కోసం పెండింగ్‌లో ఉంది. పర్మిషన్ తీసుకుని వెంటనే పని మొదలు పెట్టడం జరుగుతుంది.

(అంతరాయం)

**శ్రీ పి. నాగేశ్వరరావు:-** ఈ ప్రశ్నలో రెండవ భాగం వదిలేయండి. 1994-95లో మొదటి భాగంలో బస్సు డిపోలు 4 శాంక్షన్ అయినాయని అన్నారు. 1995-96 అయ్యింది. 1996-97 నడుస్తోంది. అప్పటి నుండి అంటే రెండు సంవత్సరాలయితే ఎలా? టెండర్స్ పిలిచాము. ఫైనలైజ్ చేశామని అన్నారు. టెండర్స్ ఎప్పుడు పిలిచారు, ఫైనలైజ్ ఎప్పుడు చేశారు? బస్సు షెల్టర్స్ గురించి చెప్పదలచాను. ఏజెన్సీ ప్రాంతం పోలవరం కేంద్రంలో బస్సు షెల్టర్స్ ప్రారంభించడానికి ప్రయత్నం జరుగుతుందా?

**శ్రీ ఎ. మాధవరెడ్డి:-** 4 బస్సు డిపోలకి టెండర్స్ పిలవడం జరిగింది. పని ప్రారంభించడం జరిగింది. కొన్ని పూర్తి అయినాయి. కొన్ని చోట్ల 50 శాతం పని పూర్తి అయింది. బస్సు షెల్టర్స్ గురించి చెప్పాను. ఎక్కడ బస్సు షెల్టర్స్ కావాలంటే అక్కడ ల్యాండ్ హ్యాండోవర్ చేస్తే 50 శాతం కాంట్రిబ్యూషన్ ఇస్తే అక్కడ కట్టించడం జరుగుతుంది.

**శ్రీ పి. నాగేశ్వరరావు:-** పనులు ఏ ఏ దశలలో ఉన్నాయో చెప్పాలి. కాంట్రాక్టర్స్‌కి అప్పజెప్పామని చెప్పారు.

**శ్రీ ఎ. మాధవరెడ్డి:-** 50 శాతం అమౌంట్ మరియు ల్యాండ్ ఆర్.టి.సి.కి ఇస్తే ఎన్ని బస్సు షెల్టర్స్ కావాలంటే అన్ని కట్టించడానికి సిద్ధంగా ఉన్నాము.

**శ్రీ ఎమ్. నారాయణరెడ్డి (రాయచోటి):-** అధ్యక్షా, రాయచోటిలో స్థలం కేటాయించి 4 సంవత్సరాలు అయ్యింది. ఇంతవరకూ బస్సు షెల్టరకీ టెండర్స్ పిలవలేదు. కాని డిపో ప్రారంభమయి 4 సంవత్సరాలు అయ్యింది. రాయచోటి మధ్యలో బస్సు స్టేషన్‌కి సైట్ ఇవ్వడం జరిగింది. ఆర్.టి.సి. వారు తిరిగి డిపో మార్చాలని ప్రయత్నం చేస్తున్నారు. ఇన్ని సంవత్సరాలయినా ప్రారంభించలేదు. సైట్ ఇవ్వడం జరిగింది. త్వరలో ప్రారంభిస్తారా? లేదా డిపో మార్చడానికి ప్రయత్నం చేస్తారా?

**శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్:-)** అధ్యక్షా, ముఖ్యమంత్రి నర్సాపూర్ వచ్చిన సందర్భంలో బస్సు డిపోకి ప్రామిస్ చేయడం జరిగింది. రూ.5 లక్షలు, 10 ఎకరాల భూమి ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ఆ వాగ్దానాన్ని అమలు చేయడానికి ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని తమద్వారా కోరుతున్నాను.

9.10 ఉ.

శ్రీ ఎస్. నర్సింహారెడ్డి (నల్గొండ):- నల్గొండ జిల్లాలో దాదాపు 8 లక్షల రూపాయలు వెచ్చించి నాలుగు సంవత్సరాల క్రితం బస్‌స్టేషన్‌ని అసంపూర్తిగా నిర్మించారు. అది వినియోగించుకోడానికిగాను అసంపూర్తి పనులను పూర్తి చేస్తారా? తిప్పర్తి మండలంలో బస్‌స్టేషన్ నిర్మాణ నిమిత్తమై రెండు ఎకరాల స్థలం ప్రజలు ఇచ్చారు. దీంట్లో బస్‌స్టేషన్ నిర్మిస్తారా, లేదా? తెలియజేయండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- రాయచోటి శాసనసభ్యులు బస్‌స్టేషన్ గురించి అడిగారు. రాయచోటిలో పూర్తి స్థలం అందలేదు. అందిన తరువాత తగు చర్యలు తీసుకొంటాము. గౌరవ సభ్యులు శ్రీ విఠల్‌రెడ్డిగారు బస్ డిపోల విషయం గురించి చెప్పారు. రాష్ట్ర వ్యాప్తముగా 16,731 బస్సులు 195 బస్ డిపోలు, 452 బస్ స్టేషన్లు, 1,382 బస్ షెల్టర్లు ఉన్నాయి. రేషియోని బట్టి బస్ డిపోలు తీసుకోవలసి ఉంటుంది. నర్సాపూర్ విషయంలో ముఖ్యమంత్రి గారు చెప్పారని సభ్యులు చెప్పారు. అక్కడ ఉన్న పరిస్థితులను బట్టి, ఫిజిబిలిటీని బట్టి ఎక్కడైతే బస్ డిపోల అవసరం ఉందో అక్కడ నిర్మించడం జరుగుతోంది. బస్ షెల్టర్ నిర్మించాలంటే 30 వేల రూపాయలు, బస్ స్టేషన్ నిర్మించాలంటే 12 లక్షల రూపాయలు, 13 లక్షల రూపాయలు, 6 లక్షల రూపాయలు ఔతాయి. అందుకని పరిస్థితులను బట్టి, జనాభాన్ని బట్టి, బస్ షెల్టర్స్, బస్ట్ స్టాండ్స్ నిర్మించడం జరుగుతోంది. గౌరవ సభ్యులు శ్రీ నాగేశ్వరరావు గారు నాలుగు బస్ డిపోల నిర్మాణం గురించి అడిగారు. అందులో రెండు బస్ డిపోలు పూర్తి అయినాయి. మిగతా రెండు డిపోలను వచ్చే ఏప్రియల్ కల్లా పూర్తి చేయడం జరుగుతుంది. నర్సింహారెడ్డి గారు మాట్లాడుతూ 8 లక్షల రూపాయలు వెచ్చించి కట్టిన బస్‌డిపోనీ ఇన్‌కంప్లీట్‌గా ఉందని తెలిపారు. మరో రెండు లక్షల రూపాయలు కూడా మంజూరు చేసి ఆ బస్‌డిపో ఉపయోగానికి వచ్చేట్లు చేస్తాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, 1991-92వ సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఏసియాలోని పెద్ద కాలనీ అయిన కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో బస్‌డిపో నిర్మించడానికి ఆర్.టి.సి. మరియు హౌసింగ్ బోర్డు వారితో చర్చించడం జరిగింది. అప్పుడు 5 ఎకరాల స్థలం డిపోకి ఇవ్వాలని నిర్ణయించారు. దీనికి గాను రేటు కూడా నిర్ణయించడం జరిగింది. కాని, ఇప్పుడు హౌసింగ్ బోర్డు వారు ఎందుకో ఆ స్థలం ఇవ్వకుండా వెనుకకు పోతున్నారు. ఈ ప్రాంతంలో గతంలో తలపెట్టినట్లు బస్‌డిపో నిర్మిస్తారా? లేదా? అక్కడ ల్యాండ్ పర్చేజ్ చేయడానికి ఆర్.టి.సి. వారు సిద్ధంగా ఉన్నారు. దీని విషయమై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకొంటుంది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, వారు ఏదో 5 ఎకరాలు అప్పజెప్పుతామని చెప్పారు. ఆ 5 ఎకరాలు ఆర్.టి.సి.కి హ్యాండోవర్ చేసినట్లయితే బస్‌డిపో, నిర్మించడానికి తప్పకుండా చర్యలు తీసుకొంటాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- హౌసింగ్ మంత్రిగారు స్థలం ఇవ్వటానికి అంటున్నారు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- స్థలం హౌసింగ్ బోర్డుది అంటున్నారు. అది ఆర్.టి.సి.కి హ్యాండోవర్ చేయవలసిన అవసరం ఉంటుంది. మీరు స్థానిక శాసనసభ్యులు కాబట్టి మీరు చొరవ తీసుకొని ఇప్పించండి.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- నేను హౌసింగ్ బోర్డు మంత్రిగా ఉన్నప్పుడు హౌసింగ్ బోర్డువారితోనూ, ఆర్.టి.సి.వారితోనూ మాట్లాడి ఒప్పించడం జరిగింది. మీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆర్.టి.సి. వారు తీసుకొంటామని అంటున్నారు. హౌసింగ్ బోర్డు మంత్రిగారు ఇవ్వమని చెప్పుతున్నారు. దీని సంగతేమని అడుగుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- గౌరవ సభ్యులు మంత్రిగా ఉన్నప్పుడు నిర్ణయం తీసుకొన్నామని అన్నారు. ఒకవేళ హౌసింగ్ బోర్డు వారు ఒప్పుకుంటే తప్పకుండా తీసుకొంటాము.

**Mr. Speaker:-** He will have a meeting with them.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- నేనూ ట్రాన్స్‌పోర్ట్ శాఖకి సంబంధించి సమాధానము చెప్పుతున్నాను. నన్నే హౌసింగ్ బోర్డుకి సంబంధించిన సమాధానము చెప్పమంటే ఎట్లా? డిస్కస్ చేస్తామండి. కూకట్‌పల్లిలో బస్‌డిపో విషయమై రెండు స్థలాలు చూశాము. ఒక స్థలం డిస్‌ప్యూట్‌లో ఉంది. అది అనువైనది కూడా. రెండవ స్థలం డిస్‌ప్యూట్‌లో లేదు కాని అది హౌసింగ్ బోర్డుది. దీని విషయంలో సాల్వ్ చేస్తాము. మొదటి స్థలం విషయంలో మీరు డిస్‌ప్యూట్ క్లియర్ చేస్తే మరి మంచిది.

(Interruptions)

**Mr. Speaker:-** He said that he would consider it. Only ten minutes are left for the rest of the questions... After 9.30 a.m. I don't take up any question. Please keep it in mind.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి:- నియోజకవర్గానికి ఒక బస్ స్టేషన్‌ని తీసుకొనే ప్రతిపాదన ఉందని చెప్పుతున్నారు. కొన్ని నియోజకవర్గాలలో బస్‌స్టేషన్ కాదు కదా, బస్ షెల్టర్ కూడా లేని పరిస్థితులు ఉన్నాయి. మండల హెడ్‌క్వార్టర్స్‌లో బస్ షెల్టర్స్, నియోజకవర్గంలో బస్ స్టేషన్స్ పెట్టే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గరా ఉందా? లేకపోతే తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్రంలో ఉన్న బస్ డిపోలు, బస్ షెల్టర్స్, బస్ స్టేషన్ యొక్క వివరాలు టేబుల్‌పైన పెడతారా? తెలంగాణా ప్రాంతములో ఎన్ని ఉన్నాయి? రాయలసీమ ప్రాంతములో ఎన్ని ఉన్నాయి? వివరంగా తెలియజేయండి.

శ్రీ కె. జానకీరాం (నర్సాపురం):- పశ్చిమ గోదావరి జిల్లా, నర్సాపురం బస్ కాంప్లెక్స్ మంజూరైనప్పటికి ఇంతవరకు పనులు ప్రారంభం కాలేదు. దీనికి కారణాలు ఏమిటో దయచేసి చెప్పాలని మంత్రిగార్ని కోరుతున్నాను.

శ్రీ రెడ్డి సత్యనారాయణ (మాడుగుల):- అధ్యక్షా, విశాఖజిల్లా మాడుగులలో బస్‌డిపో గురించి ఏడు ఎకరాల భూమి తీసుకొన్నారు. 5 లక్షల రూపాయలు

డిపాజిట్ చేశారు. గత ప్రభుత్వం వాగ్దానం చేసినప్పటికి ఇంతవరకు నిర్మాణపు పనులు చేపట్టలేదు. వెంటనే పనులు ప్రారంభించాలని మంత్రిగార్ని కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, ఈ రోజు వరకు 294 నియోజకవర్గాలకు గాను, 452 బస్ స్టేషన్స్ ఉన్నాయి. అవసరాన్ని బట్టి ఒక్కొక్క నియోజకవర్గంలో రెండు రావచ్చు. మూడు రావచ్చు. తప్పకుండా అక్కడ పరిశీలించి తీసుకొంటాము. బస్ షెల్టర్స్ విషయానికి వచ్చినప్పుడు 1104 మండలాలలో 1,382 బస్ షెల్టర్స్ ఉన్నాయి. ఇందాక సభ్యులు మండల హెడ్ క్వార్టర్స్‌కి సాంక్షన్ చేయాలని అంటున్నారు. తప్పకుండా గౌరవ శాసనసభ్యులు సహకరిస్తే అన్ని మండల కేంద్రాలలో బస్ షెల్టర్స్ నిర్మిస్తాము. ఇంకా అదనంగా కావాలంటే 50 శాతం కాంట్రిబ్యూషన్ ఇస్తే. ఎన్ని బస్ షెల్టర్స్ కావాలంటే అన్ని నిర్మాణం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. నర్సాపూర్ ఎం.ఎల్.ఏ. గారు శ్రీ రెడ్డి సత్యనారాయణ గారు స్పెసిఫిక్‌గా ప్రశ్నించారు. విషయాలన్నిటికి సంబంధించిన వివరాలు వారి దగ్గర నుంచే తీసుకొని సంబంధిత అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## యువజన విధానం

14-

*3599 - (జె) - సర్వశ్రీ ఎస్. వెంకట వీరయ్య (పాలేరు), ఎం.ఎ. గపూర్ (కర్నూలు), డి. రాజగోపాల్ (అచంట), సి.హెచ్. రాజిరెడ్డి (జనగాం), బి. వెంకటేశ్వరరావు (మధిర), పి. రామయ్య, ఎస్. నరసింహారెడ్డి, జె. రంగారెడ్డి (మిర్యాలగూడ):- హోం, క్రీడలు, యువజన సేవల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) యువజన విధానమునేదైనా ప్రకటించాలని ప్రభుత్వం యోచిస్తున్న విషయం వాస్తవమేనా? అయినచో చివరిగా, దానిని ఎప్పుడు ప్రకటించే అవకాశం గలదు;

(ఆ) ప్రకటించబోయే విధానాన్ని రూపొందించేటప్పుడు వివిధ యువజన సంస్థలను, సామాజిక సంస్థలను సంప్రదించడం జరిగినదా; అయినచో, అందుకు సంబంధించిన వివరములెవ్వి;

(ఇ) ఆ విధానానికి తగినంత ఆర్థికపరమైన మద్దతును కల్పిస్తారా; అయినచో, అందుకు సంబంధించిన వివరములెవ్వి?

శ్రీ ఎ. మాధవరెడ్డి:-

(అ) అవునండి. యువజన విధానాన్ని 1996, ఫిబ్రవరి 22వ తేదీన ప్రభుత్వం ప్రకటించింది.

(ఆ) అవునండి. యువజన సేవల విధానాన్ని రూపొందించేటపుడు సంబంధించిన వారినినందరిని సంప్రదించడమైనది.

(ఇ) అవునండి. ప్రభుత్వం రూ.150.00 కోట్ల మొత్తాన్ని కేటాయించింది. అందులో రూ.75.00 కోట్ల మొత్తాన్ని యువజన సేవల కమీషనరేటు ద్వారా అమల్లు

చేయవలసిన పథకాల కోసం ప్రత్యేకించడమయింది. జిల్లా గ్రామీణాభివృద్ధి ఏజెన్సీ, షెడ్యూలు కులాలు/షెడ్యూలు తెగలు/వెనుకబడిన తరగతులు/అల్పసంఖ్యాక వర్గాలు/మహిళా ఆర్థిక సంస్థలు/ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ, ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల సంస్థ మొదలయినటువంటి వివిధ ప్రభుత్వ ఏజెన్సీలు, యువజన సేవా విధానం క్రింద ఉద్దేశించిన కార్యక్రమాలను అమలుపరచడంలో తమ నిధులను కూడా చేర్చడం ద్వారా మిగిలిన రూ.75.00 కోట్ల మొత్తాన్ని భరించడమవుతుంది.

9.20 ఉ.

**శ్రీ ఎస్.వెంకట వీరయ్య:-** అధ్యక్షా, మొదటి ప్రశ్నకు యువజన విధానం ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. రెండవ ప్రశ్నకు సమాధానంగా ఈ విధానం ప్రకటించే ముందుగా సంబంధితులందరితో సంప్రదించామన్నారు. కానీ నిజానికి కేవలం ప్రభుత్వాధికారులను సంప్రదించారు తప్ప యువజన సంఘాలను, సొసైటీలను సంప్రదించలేదు. వాటి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోలేదు. యువజన సేవల విధానం అన్నది కొత్తదయినా, పథకం మాత్రం గతంలో కూడా అమలు జరుగుతున్నదే. ఈ విషయమై చర్చించేందుకు రాష్ట్రంలో గుర్తింపు పొందిన యువజన సంఘాలను పిలిపించే ఆలోచన మీకు వుందా? యువజన విధానం మూలంగా మీరు గ్రామాలను ఎంపిక చేయవలసి వస్తుంది. మండల కేంద్రం ఆధ్వర్యంలో అనేక గ్రామాలుంటాయి. మరి మీరు గ్రామాల ఎంపిక విషయంలో ఏ విధానాన్ని అమలు జరుపబోతున్నారు? ఇందులో ఎటువంటి రాజకీయ జోక్యాలను రానీయకండి. గ్రామాలను ఎంపిక చేయాలంటే 3,500 జనాభా ప్రాతిపదికను అమలు చేస్తామంటూన్నారు. మరి మీరు యువజన విధానం ప్రకారం ఇంటర్వ్యూలకు అటెండు అయ్యే నిరుద్యోగ యువకులకు ట్రాన్స్‌పోర్ట్ ఫ్రీగా యిస్తాం అంటున్నారు. అది ఎప్పటి నుంచి అమలు చేయబోతున్నారు? ఒక్క ఆర్థికపరమైన అంశాలకే కాకుండా యువతలో సాంస్కృతిక, క్రీడారంగాలకు సంబంధించి ఏ విధంగా ప్రోత్సహించదలచుకున్నారో తెలుపండి. అందుకొరకు స్టేడియంలు వంటి వాటిని నిర్మించడం, ఉపాధి శిక్షణా కార్యాక్రమాలను నిర్వహించడం వంటివి కూడా చేస్తారా? చేస్తే, ఎప్పటి నుంచి అమలు చేస్తారు? డి.ఆర్.డి.ఏ, ఎస్.సి. కార్పొరేషన్, బి.సి. వెల్ఫేర్ కార్పొరేషన్ సంస్థల ద్వారా అమలు జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేసి ఆ ఫండ్స్‌ను యువజన విధానానికి తరలించాలని ప్రతిపాదిస్తున్నారా? లేక కొత్త పథకాలను ప్రవేశ పెట్టి నిధులను కేటాయిస్తారో తమ ద్వారా మంత్రిగారిని తెలుపవలసిందిగా కోరుతున్నాను.

**శ్రీ ఎ.మాధవ రెడ్డి:-** అధ్యక్షా, నేను మొదలే చెప్పాను. ఫిబ్రవరి 22 వ తేదీ 1996న ముఖ్యమంత్రిగారు ఈ యువజన విధానాన్ని ప్రకటించారని. ఆ సందర్భంగా యువజన సంఘాల సలహాలను, అభిప్రాయాలను తీసుకోవడం జరిగింది. ఆమేరకే ఈ విధానం రూపొందించబడింది. వాస్తావానికి మండలానికి రెండు గ్రామాలను ఈ విధానం కోసం ఎంపిక చేయడం జరుగుతుంది. అన్ని విధాలుగా, అన్ని పార్టీలద్వారా, 20,25 వేల గ్రూపులకు ఆర్థిక సహాయం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.

ఈ విషయంలో రాజకీయాలకతీతంగా వ్యవహరించడం జరుగుతుంది. ఈ విషయమై ముఖ్యమంత్రి గారు పట్టుదలతో వున్నారు. అలాగే నిరుద్యోగ యువకులకు ఉపాధికల్పన విషయంలోను, కళా, సాంస్కృతిక రంగాలలోను, క్రీడారంగంలోనూ వారిని తీర్చిదిద్దేందుకుగాను ప్రత్యేకంగా కొంత డబ్బును కేటాయించడం జరిగింది. స్పోర్ట్స్ స్టేడియం, ఆడిటోరియంలను నిర్మించడం జరుగుతుంది. 2 కోట్ల రూపాయలు క్రీడలకుగాను కేటాయించడం జరిగింది. 20 అసోసియేషన్స్ వాళ్ళకు వేయి రూపాయల చొప్పున ఖర్చు పెడతాము.

నిరుద్యోగ యువకులకు ఇంటర్వ్యూలకు వెళ్ళేందుకుగాను ఫ్రీ ట్రాన్స్‌పోర్ట్ బస్సులలో యివ్వడం జరుగుతున్నది. పరీక్షలు పాస్ అయి రిజిస్ట్రేషను చేయించుకున్న నిరుద్యోగ యువకులకోసం ఈ ఫ్రీ బస్ సర్వీసులు యివ్వడం జరుగుతుంది. రేపు యువ సేవావిధానం గూర్చి డిస్కషన్ వుంది. ప్రభుత్వం తప్పకుండా మీ అందరి సలహాలను తీసుకుంటుంది.

శ్రీ డి. రాజగోపాల్:- అధ్యక్షా, మీరు ఇందులో స్పష్టంగా 150కోట్ల రూపాయలను ఈ యూత్ పాలసీకోసం కేటాయించినట్లుగా యిచ్చారు. అయితే ఈ పాలసీ క్రింద ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం గ్రాంట్స్ కూడా వున్నాయా? రెండో విషయం డి.ఆర్.డి.ఎ., బి.సి., ఎస్.సి., ఎస్.టి. కార్పొరేషన్స్ సి.ఎం. రోజ్ గార్ క్రిందకు తీసుకురాబడి నిర్వీర్యం కావించబడ్డాయి. ఈ యూత్ పాలసీని మన రాష్ట్రంలోని యువజన సంఘాలలో సంప్రదించకుండా నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. మరి మీరు వారినందరినీ సమావేశపరచి సలహాలు తీసుకుని వాటిని పాలసీలో పొందుపరచే విధానం గూర్చి చర్యలు తీసుకుంటారా? మీరు కేటాయించిన 150 కోట్ల రూపాయల మొత్తాన్ని 3 నెలలలోపా? లేక సంవత్సరంలోపా ఎంతకాలంలో ఖర్చు చేస్తారు? తెలుపవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- గౌరవ సభ్యులకు ముందుగానే తెలిపాను. ఈ సి.ఎం. యూత్ పాలసీక్రింద 75 కోట్ల రూపాయలు ఈ రోజు కమీషన్‌రేట్ ద్వారా అమలు చేసే పథకాల కోసం కేటాయించడం జరిగింది. బుక్స్‌కూడా యిచ్చాము. ఈ 75కోట్ల రూపాయులే కాకుండా డి.ఆర్.డి.ఎ., ఎస్.సి., ఎస్.టి., మైనారటీ కార్పొరేషన్స్ ద్వారాను, మార్జిను మనీ సబ్సిడీలంటూ 150 కోట్ల రూపాయలతో యువతకొరకు కార్యక్రమాలను ఇంప్లిమెంట్ చేయడం జరుగుతుంది. ఆయా కార్పొరేషన్స్ మనీ డైవర్ట్ చేసి కార్యక్రమాలను నిర్వీర్యం చేసే సమస్యలేదు. యూత్ సంఘాలతోకూడా సంప్రదించడం జరిగింది. రేపు ఈ విషయమై డిస్కషను వుంది. మీరంతా సలహాలు యిస్తే తప్పకుండా అమలు పరచడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా వుంది. మన ముఖ్యమంత్రిగారే దేశం మొత్తంలో మొట్టమొదటిసారిగా ఈ యూత్ పాలసీని మన రాష్ట్రంలో ప్రారంభించారన్న విషయం తాము గమనించాలి.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- అధ్యక్షా, ఈ యూత్ పాలసీని గురించి రేపు చర్చించవచ్చు. అయితే ఇందులో సి.ఎం.గారు అర్బన్ ఏరియాను మినహాయించారు. కేవలం గ్రామీణ యువకులకు అవకాశం కల్పించారు. మరి అర్బన్ ఏరియాల యువకులకు ఏవిధంగా సేవలను అందిస్తారో తెలిపితే బాగుంటుంది. మండలంలో రెండు గ్రామాలను ఎంపిక చేస్తామంటున్నారు. అందులోనూ రెండో గ్రామాన్ని మంత్రి సెలక్టు చేస్తారన్నారు. ఎం.ఎల్.ఏలు, మండల ప్రెసిడెంట్స్‌కు తెలియకుండా మంత్రిగారు రెండవ గ్రామాన్ని ఎలా సెలక్టు చేస్తారు? అలాగే సి.ఎం. గారి యూత్ పాలసీ కొరకు డి.ఆర్.డి.ఏ., ఎస్.సి, ఇతర కార్పొరేషన్స్ నిర్వహించే స్కీమ్స్ అమౌంటు డైవర్టు చేస్తున్నారు. మా జిల్లాలో అలా జరిగింది. పేదలకు, బలహీనవర్గాల వారికోసం కేటాయించబడిన పథకాల నిధులు యిలా వేరే దానికి ఖర్చు చేయడం సమంజసమేనా? వారికి అన్యాయం జరుగుతోందని తమద్వారా తెలియజేస్తున్నాను.

9.30 ఉ. | మైనారిటీ ఫండ్స్ తీసుకొంటున్నారు, మైనారిటీ యువకులకు సంబంధించి గ్రూపులకు ఏమైనా కోటా ఇస్తారా?

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం యూత్ పాలసీని 22-2-96 నాడు ఎనౌన్సు చేసినట్టు మంత్రిగారు సెలవు ఇచ్చారు, ఈ మధ్యనే ముఖ్యమంత్రిగారి యూత్ ఎంపవర్‌మెంటు ప్రోగ్రాము గురించి చాలా ఆర్భాటంగా ప్రకటనలు వచ్చాయి. గతంలో రాష్ట్రప్రభుత్వం ఎనౌన్సు చేసినటువంటి యువజన విధానం మరీ ఇప్పుడు ముఖ్యమంత్రిగారి పేరిట ఎనౌన్సు కాబడ్డ యువజన విధానం ఒకటేనా లేక రెండూ వేర్వేరా? ఇందులో పాల్గొనే యువకులు కూడా ఒకరేనా లేక దానికి కూడా ఏమైన ఆ కేటగిరీస్ చేస్తున్నారా? 22-2-96 నాడు రాష్ట్రప్రభుత్వం ఎనౌన్సు చేసినటువంటి యువజన విధానానికి సంబంధించి పత్రికల్లో ఆర్భాటంగా ప్రకటనలు రాలేదు. కాని ముఖ్యమంత్రిగారి ఎంపవర్‌మెంటు ప్రోగ్రాము గురించి బ్రహ్మాండమైనటువంటి అడ్వర్‌టైజ్‌మెంట్సు ఇవ్వడం వల్ల లక్షలాది రూపాయలు ఖర్చుచేయబడ్డాయి. దీనికి కారణం ఏమిటి? ఇందులో ఉన్నటువంటి బేధం ఏమిటి అనేది మంత్రిగారు వివరించాలి. అడ్వర్‌టైజ్‌మెంటు గురించి ఎన్ని లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వ ఎక్స్‌చెకర్ మీద పడ్డాయోకూడా వివరించాలి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, మండలానికి రెండు గ్రామాలు తీసుకొంటు న్నాము. సెలక్షన్ అప్పుడు మంత్రులు కాని, ఎంఎల్ఎలు కాని ఇంటర్‌ఫియర్ కావద్దు అని ముఖ్యమంత్రిగారు మాకు క్లియర్‌గా చెప్పారు. ఈ యూత్‌పాలసీని సక్రమంగా నడపాలని, రాజకీయాలకు అతీతంగా చేయాలని చెప్పారు. అక్కడ ఉన్న పరిస్థితులను బట్టి అధికారులే చేస్తున్నారు. ఈ సంవత్సరం 150 కోట్ల రూపాయలు కేటాయించాము. వచ్చే సంవత్సరం 300, 400 కోట్ల రూపాయలతోటి ఈ ప్రోగ్రాము తీసుకోవాలనే ఆలోచనతో ఉన్నాము. రాజకీయాలకు అతీతంగా చేయడం మంచిదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. శ్రీ విద్యాసాగరరావుగారు

మాట్లాడుతూ. ఈ రెండు పాలసీలు ఒకటేనా అని అడిగారు. ఈ పాలసీలు ఒకటే. ఆ రోజు ముఖ్యమంత్రిగారు ప్రెస్ కాన్ఫరెన్సు పెట్టి యూత్ పాలసీ విధానాల గురించి ఎనౌన్సు చేసిన సంగతి మీ అందరికి తెలుసు. ఈ రోజు మీడియా ఎంతో అవసరం ఉన్నది. అడ్వర్‌టైజ్‌మెంటు ఇవ్వవలసిన అవసరం ఉంటుంది. ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, యువజన సంఘాలకు తెలియవలసిన అవసరం ఉన్నది. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం దేశంలోనే ఈ రాష్ట్రం ముందు చేసింది కాబట్టి ప్రస్తుత ప్రచారం చేసి ముందుకు వెళుతున్నాము.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఈ పాలసీ మీద ఎక్కువ చర్చ చేస్తే బాగుంటుందని ప్రభుత్వం రిక్వెస్టు చేసింది. క్లష్టర్ ఏరియాలో కూడా ఇది మేము ఇచ్చాము. విద్యాసాగరరావు గారు చెప్పినట్టు వ్యామోహం లేదు. బ్యానర్లు కట్టడం, ఆర్చిలు వేయడం, పెద్దపెద్ద కటౌటులు కాని నేను ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి బ్యాన్ చేశాను. ఆ విషయాలు మీరు నేరుగా చూస్తున్నారు. ప్రతిరోజు అందరి రాజకీయ నాయకుల ఫోటోలు పేపర్లలో వస్తున్నాయి దాని గురించి వేరే పబ్లిసిటీ మనకు అవసరం లేదు అది గుర్తు పెట్టుకోండి. వార్షికోత్సవాలు జరిపించుకోవడం ఇటీవల మీరు పేపర్లలో చూశారు. హైదరాబాదులో ఆర్చిలు కట్టడం బ్యాన్ చేశాము. ఈ హౌస్‌లో ఉన్న అందరి ఎం.ఎల్.ఎ.లను సహకరించవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే ఒక ప్రక్క రోడ్ల నిర్మాణం చేసుకొంటూ మరొక ప్రక్క ఆర్చ్‌లకోసం రోడ్లు త్రవ్వు కొంటున్నాము, దాని వల్ల యాక్సిడెంట్సు జరుగుతున్నాయి.

(అంతరాయం)

హైదరాబాదులో ఎక్కడైనా ఆర్చ్‌లు ఉన్నా ఏ నాయకుడైనా, ఏ పార్టీ వారిది అయినా సరే వెంటనే తీసివేయాలని అధికారులను ఇప్పుడే కోరుతున్నాను. అవసరం అయితే కొన్ని పర్మినెంటు ఆర్చ్‌స్ కట్టుకొందాము, పెంచుకొందాము దానిని డెకరేట్ చేసుకొంటే బాగుంటుందని నేను మీకు తెలియచేసుకొంటున్నాను. దానికి మేము సిద్ధంగా ఉన్నామని మీకు తెలియచేసుకొంటున్నాను.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, హైదరాబాదు ఒక్కటేనా, రాష్ట్రంలో కూడానా?

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, రాష్ట్రంలోని మొత్తం కార్పొరేషన్సులోను, మొత్తం మున్సిపాలిటీలలోను ఆర్. అండ్ బి. రోడ్సు త్రవ్వకుండా బ్యాన్ చేద్దామని మీకు తెలియచేసుకొంటున్నాను. రాజకీయనాయకులు ప్రజలకు సేవ చేయాలి కాని వారికి సమస్యలు కలుగ చేయడం మంచిది కాదు. మీరందరూ ఒప్పుకొంటే ఎక్కడైనా ఆర్. అండ్ బి. రోడ్డు త్రవ్వితే చాలా సీవియర్‌గా పనిష్‌మెంటు పెట్టుకొందామని, దాని పైన యాక్షన్ తీసుకొంటానని నేను మీకు తెలియచేసుకొంటున్నాను. ఈ ప్రోగ్రాము చాలా ముఖ్యమైనది. ఈ ప్రోగ్రామును భారీ ఎత్తున టేకప్ చేశాము కాబట్టి పైలెట్ ప్రాజెక్టు క్రింద మండలానికి రెండు గ్రామాలు తీసుకొన్నాము. ట్రైనింగ్ ఇచ్చి గ్రౌండు చేసి ప్రోగ్రాముకు లోన్సు కూడా

ఇప్పిస్తున్నాము. పీరియాడికల్ అప్రైజ్ కూడా చేయిస్తున్నాము. ఒక విధంగా చెప్పాలంటే ప్రభుత్వమే కాకుండా ప్రయివేటు ఆర్గనైజేషన్‌కు ఇచ్చి వాళ్ళు ఏవిధంగా ఫంక్షన్ చేస్తున్నారో ఎప్రయిజ్ చేయించి రిపోర్టు కూడా హౌస్‌లో పెడతాము. ఈ యూత్ ప్రోగ్రాము భారీ ఎత్తున చేపట్టాలనే ఉద్దేశ్యంతోనే ముందుకు పోతున్నాము. ఈ సంవత్సరం 75 కోట్ల రూపాయలు పెట్టాము. మొత్తం కార్పొరేషన్సు కలిపి 75 కోట్ల రూపాయలు మ్యాచ్ చేస్తున్నాము. ఈ సంవత్సరం 170 కోట్ల రూపాయలుకు తక్కువ కాకుండా పెట్టాలని ఆలోచిస్తున్నాము. వచ్చే సంవత్సరం ఈ ప్రోగ్రాము సక్సెస్ చేస్తూ మనం ముందుకు పోదాము. ఏది ఏమైనా సరే రాష్ట్రంలో నిరుద్యోగులైన యువకులు ఎందరో ఉన్నారు వారిని ఆదుకోవలసిన అవసరం ఉన్నది. ఆ ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమం పెట్టాము అని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. మీరు అందరూ అవసరం అనుకుంటే మనం డిస్కస్ చేద్దాము. ఇంకా సజెషన్సు ఇస్తే దానిని తీసుకోవడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని నేను మీకు తెలియచేసుకొంటున్నాను.

9.40 ఉ. శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, యువజన విధానం గురించి చర్చ చేద్దాము దానికి అభ్యంతరం లేదు. ముఖ్యమంత్రిగారి ఫోటో పేపర్లో రావద్దు అనేది నా ఉద్దేశ్యం కాదు. ముఖ్యమంత్రిగారి ఫోటో స్మార్టుగా వస్తే సంతోష పడేవాళ్ళలో నేను ఒకడిని. నాకు ఏమీ అభ్యంతరం లేదు. ఆర్ట్స్ అన్ని తీసివేయించమనేది నా ప్రశ్నకాదు. తీసివేస్తే రాష్ట్రంలో ఉన్నటువంటి అశ్లీల ఫోటోలను తీసివేయండి. ముఖ్యమంత్రిగారి ఫోటో తీసివేయమనడం లేదు. ఈ రెండు యువజన విధానాలు ఒకటే అయినప్పుడు 10 మాసాల క్రితం ప్రకటించిన విధానం ఇంకా ప్రారంభం కాలేదని ఇప్పుడు స్పష్టంగా తెలిసిపోతుంది. ఈనాడు ముఖ్యమంత్రిగారి పేరిట, వారి ఫోటో పేరిట ఒక విధానం మాదిరి ప్రజలను మధ్యపెట్టే విధంగా ఈ నాడు వచ్చింది. దానికి కారణం ఏమిటి? 10 మాసాల క్రితం ప్రకటించిన కార్యక్రమం ప్రారంభం కాకపోవడానికి కారణం ఏమిటి? మళ్ళీ కార్యక్రమం పునప్రారంభం అవుతుందని చెప్పడానికి దానిలో కలిగినటువంటి జ్యాప్యానికి కారణం వివరించాలి. గతంలో యువజన విధానం ప్రకటించినప్పుడు శ్రీ మాధవ రెడ్డిగారి ఫోటో అయినా, రమణాచారిగారి ఫోటో అయినా శ్రీమతి జానకి కొండపిగారి ఫోటో అయినా ప్రకటింపబడలేదు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారి ఫోటో ఎందుకు వచ్చింది అనేది ఉన్నది. *9.40 ఉ.* అసలే ఇప్పుడు మనం ఆర్థిక సంక్షోభంలో ఉన్నాం. అలాంటప్పుడు అడ్వర్‌టైజ్‌మెంట్‌కు ఎంత ఖర్చయింది? ఇది అనవసరపు ఎక్స్‌పెండించర్ కాదా అని మీద్వారా ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, విద్యాసాగరరావుగారు చాలా తెలివిగా రాజకీయం మాట్లాడుతున్నారు. నేను ఆయనను అభినందిస్తున్నాను. మేము యూత్ పాలసీని ఎనౌన్స్ చేశాం. నేను చాలా సందర్భాలలో మాట్లాడినప్పుడు చెప్పాను, యూత్ పాలసీలో యువత కోసం చాలా అంశాలను పొందుపరచడం

జరిగింది. అందులో ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ గురించి నేను చాలా సందర్భాలలో మాట్లాడిన యువకులు ప్రభుత్వోద్యోగాల కోసం ఇంటర్వ్యూకు వెళ్ళేటప్పుడు ఆర్.టి.సి. బస్సులలో ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించడమే కాక 25 రూపాయల డి.ఏ. కూడా ఇచ్చాం. అదే విధంగా, ఎంప్లాయ్‌మెంట్‌ను క్రియేట్ చేయాలన్న ఉద్దేశంతో సి.ఎం.ఇ.వై. ప్రోగ్రామ్ కూడా ప్రవేశపెట్టాం. అందుకు బడ్జెట్‌లో 170, 180 కోట్లు పెట్టాం. అది చాలా చురుగ్గా ఇంప్లిమెంట్ అవుతోంది. విద్యాసాగరరావుగారు ఈ ప్రోగ్రాం అమలును వారి నియోజకవర్గంలో చూసి ఏమైనా లోటుపాట్లను గురించి చెపితే సరిదిద్దుకొనేందుకు చర్యలు తీసుకొంటాం. మీరు ఫోటోల గురించి మాట్లాడుతున్నారు. నాకు ఫోటోలు వేసుకోవాలని ఎప్పుడు కూడా లేదని స్పష్టం చేస్తున్నాను. డిపార్ట్‌మెంటుకు చెబుతున్నాను, రేపటినుంచి అమలు జరిగేది కాదు. అది గుర్తుపెట్టుకోవాలని 'కోరుతున్నాను.

(కాంగ్రెస్ పక్షం నుంచి అంతరాయము)

(అధికార పక్షం వైపు నుంచి అభ్యంతరము)

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు):- అధ్యక్షా ...

శ్రీ టి. భద్రయ్య (పాలకొండ):- యూత్ పాలసీ వద్దంటారా చెప్పండి...

మిస్టర్ స్పీకర్:- కూర్చోండి, గాదె వెంకటరెడ్డిగారూ, మాట్లాడండి...

శ్రీ గాదె వెంకటరెడ్డి:- స్పీకర్ సర్, ఎవరూ ఫాలో కాకపోతే ఎలా మాట్లాడేది? యూత్ పాలసీని పార్లమెంట్ ఎలక్షన్ల ముందు ఫిబ్రవరి మాసంలో ఎనౌన్స్ చేశారు. యూత్ ఎంపవర్‌మెంట్ పాలసీ పేరిట యూత్ పాలసీని ఎనౌన్స్ చేశారు అయితే పాలసీని ఎనౌన్స్ చేసి 10 మాసాలైతే ఇప్పటి వరకు ఏమైనా ఖర్చుపెట్టారా, లేదా అనేది ప్రశ్న. ఇక రెండవది విద్యాసాగర్‌రావుగారు టి.వి. లో గానీ, పత్రికలలోగానీ అడ్వర్‌టైజ్‌మెంట్స్ కొరకు ఎంత ఖర్చుపెట్టారని స్పెసిఫిక్‌గా అడిగితే సమాధానం చెప్పలేదు. స్పెసిఫిక్‌గా ఆన్సర్ చెప్పకుండా అది మిస్‌లీడింగ్‌గా వుంటుందనే అభిప్రాయంతో ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, సి.ఎం. గారు ఫిబ్రవరి 22వ తారీఖున యూత్ పాలసీని ఎనౌన్స్‌చేసి దానికి సంబంధించి సలహాలు అడిగిన సంగతి కూడా చెప్పాను. కొన్ని యువజన సంఘాలు సలహాలు, సూచనలు ఇచ్చిన తరువాత సి.ఎం.ఇ.వై. ని ఇవ్వడం, ఇలాంటివి అమలుచేయడం జరుగుతుంది. ఇక ప్రచారం విషయానికి వస్తే 150 కోట్ల రూపాయలతో ఒక పథకాన్ని చేపట్టినప్పుడు దాని గురించి గ్రామీణ ప్రాంతాలలోని యువకులకు, ప్రజానీకానికి తెలియజేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. ఈ ప్రభుత్వంపైనే కాదు, ఏ ప్రభుత్వం ఉన్నా ఈ బాధ్యత ఉంటుంది. కాబట్టి, ఈ రోజున పబ్లిసిటీ కోసం 4లక్షల రూపాయలు ఖర్చుపెట్టడం జరిగింది. 150 కోట్ల రూపాయలు ఖర్చయ్యే పథకం గురించిన ప్రచారానికై 4 లక్షలు ఖర్చుపెడితే వారు ఈవిధంగా ఎందుకు మాట్లాడుతున్నారో

అర్థం కావడంలేదు. సి.ఎం.ఇ.పై. అనేది ఏ ముఖ్యమంత్రి ఉన్నా ఉంటుంది, ఏ ముఖ్యమంత్రి వస్తే వారి ఫోటో ఉంటుంది. అలాంటప్పుడు దానిగురించి అభ్యంతరకరంగా మాట్లాడడం చాలా విచిత్రకరమైన విషయం. ఇది నాకు విచిత్రంగా కనపడుతోందని మనవిచేస్తున్నాను. ఈ కార్యక్రమంపై రేపు డిస్కషన్ ఉంది కాబట్టి మీ అమూల్యమైన సలహాలు చెపితే స్వీకరించి ఈ కార్యక్రమాన్ని అమలుచేయడానికి సిద్ధంగా వున్నామని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ఇప్పటివరకు ఎంత డబ్బు ఖర్చుపెట్టారో చెప్పాలని గాదె వెంకటరెడ్డిగారు అడిగారు, దానికి సమాధానం చెప్పలేదు.

(Interruptions)

మిస్టర్ స్పీకర్:- చెప్పారు. We cannot run the House like this. We have got number of questions.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ముఖ్యమంత్రిగారు అందరు అధికారులతో సమావేశాలు ఏర్పాటుచేసి జిల్లాకు కోటి రూపాయల చొప్పున వెంటనే విడుదల చేయడం జరిగింది. ఇంప్లిమెంటేషన్‌కు ఇప్పుడు వస్తున్నాం. ఎందుకంటే మొట్టమొదటిసారిగా దేశంలోనే యూత్ పాలసీని ప్రవేశపెట్టాం, కాబట్టి దానిలో ఎన్నో సాధకబాధకాలు ఉంటాయి. అందువల్ల అందరి సలహాలు తీసుకొని ముందుకు పోతున్నాం. ఇంకేమైనా అమూల్యమైన సలహాలు ఇస్తే స్వీకరిస్తాం. దేశంలోనే మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని అమలుచేస్తున్నాం. కాబట్టి దానిని అప్రీషియేట్ చేయండి, అంతే తప్ప ఎక్కడ ఖర్చు పెట్టారు, ఎంత ఖర్చు పెట్టారు అని మొదలే విమర్శలతో మొదలుపెట్టకండి, దీనిలో రాజకీయాలు తీసుకురాకండి అని కూడా విజ్ఞప్తి చేస్తున్నాను.

(అంతరాయము)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా ...

శ్రీ కె. విద్యాధర రావు:- ప్రవేశపెట్టిందే ఇప్పుడైతే ఎంత ఖర్చుపెట్టారని అడగితే ఎట్లా? ఫార్ములేషన్ స్టేజ్‌లోనే ఎక్స్‌పెండిచర్ ఉండదని తెలియకుండా మాట్లాడితే ఎట్లా? ...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఒక్క పైసా ఖర్చుపెట్టలేదు కాని అడ్వర్‌టైజ్‌మెంట్‌కు మాత్రం 4 లక్షలు ఖర్చుపెట్టారు. ముఖ్యమంత్రిగారేమో అడ్జెస్ట్ గురించి మాట్లాడుతున్నారు...

**Mr. Speaker:- Question No.3600(15) is postponed at the request of the Member.**

శ్రీ టి. భద్రయ్య:- ఏమిటి? యూత్ పాలసీ వద్దా చెప్పండి...

శ్రీ ఎ. మాధవరెడ్డి:- జనార్ధన్‌రెడ్డిగారికి ఆరోపణలు చేయడం ఒక్కటే అలవాటు...

(Interruptions)

**Mr. Speaker:-** Please take your seats. I will put it for discussion. you can discuss it.

## రంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ స్టేడియం

16-

*3506- ప్రశ్న.నెం.3506 శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్ పేట):- హోం, క్రీడల శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:-

(అ) ఎల్.బి. నగర్ ప్రాంతంలో రంగారెడ్డిజిల్లా స్పోర్ట్స్ స్టేడియంను నిర్మించడంలో అసాధారణ జాప్యం జరుగుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకుగల కారణము లేమి?

శ్రీ మాధవరెడ్డి:- అవునండి. ఈ ప్రాజెక్టు పనిని రెండు దశలలో చేపట్టడమయింది. 1980-81 సంవత్సరంలో రూ.17.30 లక్షల అంచనా వ్యయంతో ఒక ఇండోర్ స్టేడియం నిర్మాణం కోసం ప్లానులు. అంచనాలతో ప్రతిపాదనను రూపొందించడమయింది. కేంద్ర ఆర్థిక సహాయాన్ని పొందడానికి వీలుగా, రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. 1984, జనవరిలో, ఈ భూమి అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించేందుకు వీలుగా, ఈ భూమి చుట్టూ 4 అడుగుల ఎత్తు ప్రహరీ గోడను నిర్మించాలని నిర్ణయించడమయింది. ఇండోర్ స్టేడియంను నిర్మించడానికి బదులుగా, లభ్యంగా ఉన్న నిధులతో క్రీడారంగ కార్యకలాపాలను ప్రారంభించేందుకు ఒకటి లేదా రెండు ఆటస్థలాలను నిర్మించాలని నిర్ణయించడమయింది. తదనుసారంగా, ప్రహరీగోడ, వాలీబాల్, హ్యాండ్‌బాల్, కో కోల కోసం ఆటస్థలాల నిర్మాణం పూర్తి అయింది. 1985 నుండి ఇవి పని చేయడం ప్రారంభించాయి.

1993 సంవత్సరంలో, ఎల్.బి.నగర్ మున్సిపాలిటీలో రంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణంకోసం ప్లాను, అంచనాలను అందజేయమని జిల్లా కలెక్టరును కోరడం జరిగింది. 1994 సంవత్సరంలో, జిల్లా కలెక్టరు రూ.8.32 లక్షలను డిపాజిటుచేసి, ఈ స్టేడియం పనిని రంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (సాంఘిక సంక్షేమం) కు అప్పగించారు. తదనుసారంగా, పెవిలియన్ నిర్మాణం పనులను చేపట్టడం జరిగింది. లభ్యంగా ఉన్న నిధులతో పైకప్పుస్థాయివరకు నిర్మాణపుపని పూర్తిఅయింది. రూ.50.72 లక్షల అంచనా వ్యయంతో సవరించిన ప్రాజెక్టు నివేదికను రూపొందించి, ఆర్థిక సహాయం కోసం 4-10-95న దానిని కేంద్ర ప్రభుత్వానికి పంపడమయింది. కేంద్ర ప్రభుత్వంనుండి ఆమోదం అందవలసి ఉంది. అందుచేత, ఈ స్టేడియం నిర్మాణంలో జాప్యం జరిగింది.

శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి:- అధ్యక్షా! 1989 లో అక్కడ ఫౌండేషన్ వేయడం, జరిగింది కాని ఇప్పటివరకూ అక్కడ ఎలాంటి కార్యక్రమాలు చేపట్టలేదు. బడ్జెట్ ఎంత ఇచ్చారన్నది కూడా క్లియర్‌గా చూపించలేదు. హోంమినిస్టరుగారు ఇప్పుడు చెప్పిన విధంగా అక్కడ వర్క్ జరగడంలేదు కాబట్టి తక్షణం చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

9.50 ఉ. శ్రీ ఎ. మాధవరెడ్డి:- గౌరవసభ్యులు చెప్పినట్లుగా, జరిగిన మాట వాస్తవం. 16 సంవత్సరాలు అయినా పూర్తి చేసుకోలేకపోయాము. కేంద్ర ప్రభుత్వ నిధులకొరకు పంపించాము. కేంద్రప్రభుత్వం 50 పర్సెంటు ఇస్తున్నది. రాష్ట్రప్రభుత్వం 50 పర్సెంటు ఖర్చుచేస్తుంది. వాస్తవానికి వారు నిధులగురించి అడిగారు. కలక్టరుద్వారా 50 పర్సెంటు, మునిసిపాలిటి నుంచి 50 పర్సెంటు మొబిలైజ్ చేయడానికి సిద్ధంగా వున్నారు. గవర్నమెంటు ఆఫ్ ఇండియా క్లియర్ చేస్తే 50 లక్షలతో పూర్తిచేయడం జరుగుతుంది. అందువలన యిది పెండింగులో వున్నది. ఆ ప్రపోసల్ కేంద్రప్రభుత్వం క్లియర్ చేస్తే తప్పకుండా మిగతా డబ్బులు అన్ని మునిసిపాలిటీల నుంచి మరియు స్పోర్ట్స్ అథారిటీ నుంచి డబ్బులు కేటాయించి, పూర్తి చేయడం జరుగుతుంది. గౌరవసభ్యులు చెప్పినట్లు, ఎవరు అయినా స్పాన్సర్స్ ముందుకు వస్తే కొంత డబ్బు పెట్ట గలిగితే, కనీసం ఒక 30 లక్షలు డొనేషన్ యిచ్చిచేపట్టడానికి అవకాశాలున్నాయి. ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను. ఇది క్లియర్ అయితే ప్రభుత్వపరంగా పూర్తి చేయడం జరుగుతుంది.

## పరుచూరు మండలంలో బలహీనవర్గాలవారికి ఇళ్ళ స్థలాలు

17-

*3336- శ్రీ గాదె వెంకటరెడ్డి:- సాంఘిక సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:-

(అ) పరుచూరు మండలంలోని చినవరపాడు, అడుసుమల్లి, పరుచూరు గ్రామాలకు చెందిన భూముల యజమానులు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ పిటీషన్లు దాఖలు చేసి, సమాజంలోని బలహీనవర్గాలవారికి ఇళ్ళ స్థలాలను సమకూర్చుటకు ప్రకాశం జిల్లా కలెక్టరుగారి భూసేకరణ కార్యకలాపాలపై స్టే ఉత్తర్వులను పొందిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, స్టే ఉత్తర్వులను రద్దు చేయించుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలెవ్వి?

*సాంఘిక సంక్షేమశాఖ మంత్రి (శ్రీ కడియం శ్రీహరి):-* ప్రకాశం జిల్లాలోని పరుచూరు మండలంలో చినవపాడు, అడుసుమల్లి, పరుచూరు గ్రామాల్లో బలహీన వర్గాల వారికి ఇళ్లస్థలాల కేటాయింపు, భూసేకరణ చేపట్టడం జరిగింది. అయితే యిది అవార్డు స్టేజిలో వున్నప్పటికీ కోర్టుకు వెళ్లి స్టేలు పొందారు. ఆ స్టేను వెకేట్ చేయడానికి ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకున్నామని తెలియచేస్తున్నాను.

శ్రీ గాదె. వెంకటరెడ్డి:- స్పీకర్, యీ బలహీనవర్గాల వారికి ముఖ్యంగా దళితులకు ఇళ్లస్థలాలు చినవరపాడు, అదుసుమల్లి, పరుచూరు గ్రామాలలో 20 సంవత్సరాల నుంచి సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. దీనికి ఫైనల్ స్టేజి వచ్చినప్పటికి హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకోవడం జరిగింది. పేమ్‌పేస్ ఆఫ్ లాండు గురించి రెండు మూడుసార్లు డిస్‌మిస్ చేయడం జరిగింది. ఆ రైతులు హైకోర్టుకు పోయి నాలుగవసారి స్టే తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా దానికోసం 50 పర్సెంటు కాంపెన్‌సేషన్ 1993లో పే చేయడం జరిగింది. స్టే తీసుకొచ్చారు. అదుసుమల్లి, పరుచూరు విషయంలో 80 పర్సెంటు పే చేశారు. కేవలం 20 పర్సెంటు పే చేయబడలేదు. తరువాత సర్వేయర్ సర్వే స్టోన్స్ ఫిక్సు చేసి ఇండివిడ్యుయల్‌కు యివ్వలేదనే నెపంతో, డిఎన్‌డి పబ్లికేషన్ సక్రమంగా జరగలేదని స్టే తీసుకురావడం జరిగింది. 1993-94లో హైకోర్టు స్టే గురించి ముఖ్యమంత్రిగారికి 26-11-95న లెటర్ వ్రాశాను. గవర్నమెంటు ప్లీడరుకు లెటర్ వ్రాశాను. మీకు కూడా లెటర్ వ్రాశాను. యీ విధంగా చర్య తీసుకోకుండా హరిజనుల ద్వారా పేద వారి దగ్గర డబ్బులు వసూలు చేసుకొని పోయి పార్టీలు చేసుకోవడం జరిగింది. ప్లీడర్లు ఎవరు అయితే వున్నారో, దాని విషయంలో తగిన శ్రద్ధ తీసుకోవడంలేదు. యిటువంటివి రాష్ట్రంలో చాలా ఉన్నాయి. దీని విషయంలో ఏమి చర్య తీసుకున్నారు? ఎప్పుడు స్టేను వెకేట్ చేయడానికి ప్రయత్నం చేస్తారు? ఒక మీటింగు ఏర్పాటు చేసి అడ్వకేటు జనరల్‌కు సమాచారం అందించి, ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవాలని కోరుచున్నాను. మీకు లెటర్ వ్రాశాను, ముఖ్యమంత్రిగారికి వ్రాశాను, మీరు తీలుకున్న చర్యలు ఏమిటో తెలియచేయాలని కోరుచున్నాను.

శ్రీ కడియం శ్రీహరి:- సార్, యిది చినవరపాడు, అదునుమల్లి, పరుచూరుకు సంబంధించి యిప్పటికే రెండు సార్లు వారు కోర్టు నుంచి స్టే తెచ్చుకున్నారు. ప్రభుత్వ పరంగా ఆ స్టేను వెకేట్ చేయడం జరిగింది. మూడవసారి తిరిగివెళ్లారు. మళ్ళీ పే తెచ్చారు. వెకేట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. మూడు డిసెంబరున హియరింగుకు వచ్చింది. అడ్జరన్ అయింది. అదేకాక, పర్చూరు గ్రామానికి సంబంధించి కోర్టులో వున్నది. స్టే వెకేట్ చేయడానికి కౌంటర్ అఫడవిట్ ఫైల్‌చేయడం జరిగింది. ఎక్స్‌పిడైట్ చేయడానికి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటున్నాం. అడ్వకేట్ జనరల్‌గారికి యీ విషయంలో వివరణ యిచ్చి ప్రభుత్వపరంగా దీనికి కోర్టులో అనుకూలంగా వచ్చే విధంగా చర్య తీసుకోవడం జరుగుతుందని .మనవి చేస్తున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా! గవర్నమెంటు ఆల్‌రెడి దీనికి 80 పర్సెంటు కాంపెన్‌సేషన్ పే చేయడం జరిగింది; పట్టాలు కూడా యిచ్చారు. యీ విషయం కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చాను. జి.పి.కి, సెక్రటరీగారికి చెప్పినప్పటికి కూడా వారు వెకేట్ చేయడానికి చర్యలు తీసుకోలేదు. లెటర్స్ వ్రాశాను. సెక్రటరీగారికి, మినిష్టరుగారికి, మీకు కూడా వ్రాశాను. మీరు ఏమి చర్యలు తీసుకున్నారు?

శ్రీ కడియం శ్రీహరి:- గౌరవసభ్యులు చెప్పిన సమాచారంతో నేను ఏకీభవిస్తున్నాను. అయితే, కేసు కోర్టులో పెండింగులో ఉండడం వల్ల ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకున్నాము. పట్టాలు యిచ్చాము. అయినా కూడా కోర్టు కేసు పెండింగులో వున్నది. కాబట్టి, దాన్ని తొందరగా చేయలేకపోతున్నాము. కోర్టు హేజ్ టేకెన్ డెసిషన్. ప్రభుత్వపరంగా అన్ని కార్యక్రమాలు చేస్తున్నాము. స్టే వెకేట్ చేయడానికి కావలసిన సమాచారం గవర్నమెంటు ప్లీడరుగారికి యివ్వడం జరుగుతున్నది. 10 డిసెంబరు, 1996న అడుసుమల్లి, పరుచూరు విషయంలో స్టే వెకేషన్ కొరకు రిట్ పిటిషన్ వేశాము. తప్పనిసరిగా బలహీనవర్గాలవారికి తొందరగా ఇళ్లస్థలాలు అప్పగించే కార్యక్రమం చేపడతామని తెలియచేస్తున్నాను.

## ఎం.సి.హెచ్.లో పారిశుద్ధ్య సిబ్బంది

18-

*3597-(ఎక్స్)- శ్రీ మహ్మద్ అమానుల్లా ఖాన్ (చాంద్రాయణ గుట్ట):- పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఎం.సి.హెచ్.కి సరిపడినంతమంది పారిశుధ్య సిబ్బందిలేరను విషయం వాస్తవమేనా;

(ఆ) ఈ విషయమై ఎం.సి.హెచ్. కమీషనరు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఈ విషయంలో ప్రభుత్వం యిప్పటివరకు తీసుకున్న చర్యఏమి?

మునిసిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ (శ్రీ టి. సీతారామ్)

(అ) అవునండి.

(ఆ) అవునండి.

(ఇ) 684 కన్సర్వెన్సీ పదవులను హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను ఫిలప్ చేసుకోవలసిన అవసరం ఉన్నది.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:- ఎం.సి.హెచ్.లో తగినంత క్లీనింగు స్టాఫ్ లేదు అని అంటే, 'యస్ సార్' అన్నారు. ఎం.సి.హెచ్. కమీషనరుగారు ప్రభుత్వానికి రిప్రజెంట్ చేశారా అంటే 'యస్ సార్' అన్నారు. ఏక్షన్ ఏమిటంటే, 684 కన్సర్వెన్సి పోస్టులను ఫిలప్ చేయవలసిన అవసరం వుందంటున్నారు. ఈ కార్పొరేషన్‌లో లాస్టు 20 సంవత్సరాల నుంచి అపాయింటుమెంట్సు చేయడంలేదు. రిటైర్ అయిన తరువాత వచ్చేపోస్టులను కూడా భర్తీచేయడం లేదు. చనిపోయినప్పుడు కూడా చేయడంలేదు. కార్పొరేషన్‌లో మొత్తం 4,500 స్టాఫ్ కాని ప్రస్తుతం నాలుగు వేలుమంది స్టాఫ్‌కూడా లేదు. 20 సంవత్సరాలక్రితం 20 లక్షల జనాభా వున్నప్పుడు అంత స్టాఫ్ ఉన్నది. మరి యిప్పుడు మోర్ దేన్ 40 లాక్స్ పాపులేషన్ వున్నది. యిప్పుడు నాలుగువేలు స్టాఫ్‌కూడా లేదు. గార్బేజ్ వల్ల వాతావరణం

చెడిపోయియున్నది. దీనికి 684 అంటే యిది నవ్వులాటగా వున్నది యీ జవాబు. జీవో 100 ను తీసివేయండి? క్యాన్సిల్ చేయండి? చేసి అప్పాయింటు చేయండి? చుట్టుప్రక్కలా ఎన్నో కాలనీలు వస్తున్నాయి. 20కి.మీ. ఎంసిహెచ్ పరిధి అయింది. 40 లక్షల కంటె ఎక్కువ జనాభా అయింది. క్లీనింగు స్టాఫ్ పెంచాలి. ఐఎస్ ఆఫీసర్స్‌ను అడిషనల్ కమీషనర్స్‌ను వేస్తున్నారు. కాని స్టాఫ్ పెంచడం లేదు. జవాబు చెప్పండి?

10.00 ఉ. శ్రీ టి. సీతారాం:- అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినట్లుగా ఎం.సి. హెచ్.కమీషనర్ నుంచి ప్రభుత్వానికి పోస్టులు ఫిలప్ చేసుకునేందుకు అనుమతి కోరుతూ వచ్చిన దానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మూడు నెలల కాలంలో దశలవారిగా క్లాసిఫికేషన్‌వైజ్‌గా పోస్టుల ఫిలప్ చెయ్యడానికి ఎం.సి.హెచ్. అన్ని చర్యలను తీసుకోవడం జరుగుతుంది. ప్రతి వెయ్యిమందికి ముగ్గురు శానిటరీ వర్కర్స్ అవసరం ఉంది, జనాభా ప్రకారం 10,800 మంది శానిటరీ స్టాఫ్ మనకు అవసరం. ప్రస్తుతం 5,297 మంది మాత్రమే ఉన్నారు. మిగతా వేకెన్సీలను త్వరలో ఫిలప్ చేస్తాము. మిగతావి కూడా ఫిలప్ చెయ్యడానికి 58 ప్రయివేటు ఏరియాస్‌ని ఫిక్స్ చేసి, చాలని వాటికి ప్రయివేటైజ్ చేశాము. గౌరవ సభ్యుల సూచన మేరకు మిగతా పోస్టులు కూడా ఫిలప్ చెయ్యడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

## భైరవకోనను పర్యాటక స్థలంగా అభివృద్ధిపరచుట

19-

*3,600 - (క్వ్యా) - సర్వశ్రీ ఎం. కాశిరెడ్డి (కనిగిరి), జె. వెంకటరెడ్డి (మార్కాపూర్), కె. విజయరామిరెడ్డి (ఉదయగిరి), సి. రామభూపాల్ రెడ్డి (గిద్దలూరు), ఎన్. శ్రీరాములు (దర్శి), వి. ఎల్లమందరావు (వినుకొండ), ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రకాశంజిల్లా, సి.ఎస్. పురం మండలంలోని భైరవకోనను పర్యాటక స్థలంగా అభివృద్ధిచేసే ప్రతిపాదన ఏదైనా వున్నదా;

(ఆ) అయినచో, ఇప్పటివరకు తీసుకున్న చర్య ఏమి?

శ్రీ కడియం శ్రీహరి:- (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎం. కాశిరెడ్డి:- అధ్యక్షా, భైరవకోన పల్లవుల కాలంనాడు 6వ శతాబ్దంలో ఏకశిలతో 8 గుహలలో శివలింగాలు ప్రతిష్ఠించబడిన అతి అరుదయిన టెంపుల్. పురావస్తుశాఖ అక్కడ ఏ విధమైన అభివృద్ధి చర్యలు తీసుకోలేదు. అత్యంత రమణీయమైన దృశ్యాలతో, ప్రకృతి సిద్ధమైన సౌందర్యం కానీ, వాటర్ ఫాల్స్ కానీ ఎంతో సుందరంగా ఉంటుంది. సమ్మర్‌లో కూడా వాటర్‌ఫాల్స్ ఉంటాయి.

ఆ దృశ్యాన్ని చూడడానికి మన రాష్ట్రంనుంచే కాక, ఇతర రాష్ట్రాలనుంచి కూడా యాత్రికులు వస్తున్నారు. ఇన్ని ప్రభుత్వాలు వచ్చాయి కాని భైరవకోన గురించి పట్టించుకోలేదు. ఇప్పటికయినా ప్రభుత్వం దానిని టూరిజం స్పాట్‌గా గుర్తిస్తుందా?

శ్రీ కడియం శ్రీహరి:- చంద్రశేఖరపురం మండలంలోని మండల కేంద్రానికి పది కిలోమీటర్ల దూరంలో ఇది ఉంది. దట్టమైన అడవులలో, పర్వతశ్రేణులలో 365 రోజులు నీరు ఉండే జలపాతాలతో ఉండే ప్రదేశం. శివలింగం ఉంది. ప్రత్యేకంగా దీనిని అభివృద్ధిచేసే అవసరం ఉంది. గౌరవ సభ్యుల సూచనమేరకు భైరవకోన అభివృద్ధికి ప్రణాళిక సిద్ధంచేస్తాము. అందుకు ప్రయివేట్ పర్సన్స్ ముందుకువస్తే, చర్యలు తీసుకుంటాము.

## అరకభద్ర రిజర్వాయరు నిర్మాణము

20-

*3597-(వి)- సర్వశ్రీ డి. అచ్యుతరామయ్య (ఇచ్ఛాపురం), టి. భద్రయ్య, శ్రీమతి కె. ప్రతిభాభారతి (ఎచ్చెర్ల), శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):- పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని అరకభద్ర రిజర్వాయర్ుపై ఆంధ్ర, ఒరిస్సా రాష్ట్రాల మధ్యగల వివాదం పరిష్కారమైనదా;

(ఆ) అరకభద్ర రిజర్వాయరు నిర్మాణమునకు కేంద్ర జలసంఘము అనుమతి నిచ్చిందా?

*భారీ, మధ్యతరహా సాగునీటి శాఖమంత్రి డా. కోడెల శివప్రసాదరావు:-* అ) ఈ వివాద పరిష్కార విషయమై 10-6-1992 తేదీన ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా ముఖ్యమంత్రులమధ్య ఒక సమావేశం జరిగింది. ఆ సమావేశంలో, 1978 ఒప్పందంలో నిర్దేశించినట్లుగా ఈ ప్రాజెక్టు ప్రధాన పనులు ఒరిస్సాలో ఉండాలనే అంశాన్ని మార్పుచేస్తూ, ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్‌లా ఏర్పాటుచేయాలని అంగీకరించడమయింది. కాలువలో కొంతభాగం ఒరిస్సా రాష్ట్రంగుండా ప్రవహిస్తుంది కాబట్టి, ఒరిస్సా ప్రాంతంలో సాగునీటిని సమకూర్చడానికై కాలువ వ్యవస్థనుండి తగినంత నీటిని కేటాయించడమవుతుంది. ఒరిస్సా నుండి లాంఛనప్రాయమైన ఆమోదం అందవలసి వుంది.

ఆ) ఇ) అరకభద్రా గ్రామ సమీపంలో బహుద బ్యారేజి నివేదికను కేంద్ర జలసంఘం ఆమోదంకోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 5-6-1991 తేదీన జలసంఘానికి పంపింది. భువనేశ్వర్‌లో 10-6-1992 తేదీన ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల మధ్య జరిగిన చర్చల అనంతరం, ఆ సమావేశంలో నిర్ణయించినట్లుగా సవరించిన ఒప్పందం ఖరారుచేయడానికి ఒరిస్సా రాష్ట్ర ఆమోదంకోసం 6-6-1995 తేదీన రు.8,990/- లక్షలకు మార్పుచేసిన ప్రాజెక్టును ఒరిస్సాకు పంపడమయింది. అందువల్ల,

ఆమోదాన్ని తెలుపడానికై దానిని కేంద్రప్రభుత్వ జలసంఘానికి పంపడానికి వీలవుతుంది. ఒరిస్సా ప్రభుత్వంనుండి సమాధానం అందవలసి వుంది. కేంద్రప్రభుత్వ ఆమోదం పొందిన పిదప పనిని ప్రారంభించడమవుతుంది.

శ్రీ డి. అచ్యుతరామయ్య:- 1964వ సంవత్సరంలో దీనిని నిర్మించడానికి పూనుకోవడం జరిగింది. 1978లో ఒప్పందం జరిగింది. దీని ప్రకారం 1.5 టి.ఎం.సి. వాటర్ ఆంధ్ర భూములకు ఇచ్చే ఒప్పందం ఉంది. హెడ్‌వర్క్స్ ఒరిస్సాలో పెట్టడానికి అనుకున్న మాట వాస్తవం. కానీ 1992లో హెడ్‌వర్క్స్ ఆంధ్రలోనే పెట్టాలని ఒప్పందం జరిగింది. 18 సంవత్సరాలు అయింది ఒప్పందం కుదిరి. ఇంకా ఈ ప్రాజెక్టు నిర్మాణం ఒక కొలిక్కి రాలేదు. 18 సంవత్సరాల కాలయాపన జరిగింది. పేపర్ మీదనే తప్ప కార్యరూపం దాల్చలేదు. ఒరిస్సా గవర్నమెంట్ అంతకుముందే ఒక డ్యామ్‌ని నిర్మించుకుంది. పిటిషన్స్ కమిటీ ఛైర్మన్‌గారు, 18 మంది మెంబర్స్ వచ్చి దీనిని పరిశీలించారు. ఒరిస్సా గవర్నమెంట్‌కు కూడా చెందింది కనుక క్లియరెన్స్ అయింది కనుక ఫస్ట్ ఫేజ్‌లో నిర్మాణం ఈ సంవత్సరం అయినా నిర్మించడానికి మంత్రిగారు హామీ ఇవ్వాలి. ఒరిస్సాలో అంతకుముందే ఒక డ్యామ్ కట్టారు కనుక హెడ్‌వర్క్స్ అవసరం లేదు. కనుక ఆంధ్రప్రదేశ్‌లోని ఏర్పాటు చేసుకోడానికి ప్రపోజ్ చేశాము. సిద్ధు రిజర్వాయర్ ఛానల్ తాలూకా ఫస్ట్ ప్రపోజల్ దీని క్రింద తీసుకోవాలి. ఇప్పుడు రు.8,990/- లక్షలు అవసరం లేదు. రు.6 కోట్లు - రు.7 కోట్లతో సరిపోతుంది. దీనిని నిర్మిస్తే 4,600 ఎకరాలు సాగులోకి వస్తాయి కనుక మొదటి దశ నిర్మాణానికి పూనుకుని 4,600 ఎకరాలకు నీరు ఇస్తామని హామీ ఇవ్వాలి.

డా. కోడెల శివప్రసాదరావు:- అధ్యక్షా, బహుదానది అంతఃరాష్ట్ర నది. అరకభద్రా ప్రాజెక్ట్ ఒరిజినల్ ప్రపోజల్ ప్రకారం ఒరిస్సాలో ప్రాజెక్టు కట్టాలని, ఆయకట్టు మొత్తం దాదాపు 99 శాతం ఆంధ్రప్రదేశ్‌లో ఉంటుందని నిర్ణయం అయింది. 1992లో ఒరిస్సా-ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల అవగాహన మేరకు హెడ్‌వర్క్స్, ప్రాజెక్టు మొత్తం ఆంధ్రలోనే ఉంటే మెయిన్‌టెనెన్స్, ఆపరేషన్ ఈజీగా ఉంటుందని స్థూలంగా అంగీకరించడమయింది. ఒరిజినల్ ప్రపోజల్ ప్రకారం ఒరిస్సా హెడ్‌వర్క్స్ ప్రపోజల్స్‌కు 1991లో సి.డబ్ల్యు. సిలో అనుమతి పొందాము. 1992లో ప్రపోజల్స్ మారాయి కనుక మారిన ప్రపోజల్స్ మేరకు ఒరిస్సా ప్రభుత్వం స్థూలంగా అంగీకరించింది. వ్రాతపూర్వక ఒప్పందం పొందాలి. జూన్, 1996లో ఆమోదం కోసం పంపాము. రెండురోజుల క్రితం శ్రీకాకుళం జిల్లా శాసనసభ్యుల సమావేశంలో వ్రాతపూర్వకంగానే కాకుండా వ్యక్తిగతంగా వెళ్లి చర్చించమని చెప్పాము. ఇది ఆల్‌రెడీ అంగీకరించిన విషయమే కనుక ఆ రకంగా చెయ్యమని చెప్పడం జరిగింది. పర్మిషన్ రాగానే ప్రాజెక్టు చేపడతాము. సత్వర చర్యలు తీసుకుంటాము.

10.10 ఉ. శ్రీ డి. అచ్యుతరామయ్య:- 1992లో యాక్చ్యువల్‌గా జరిగింది. దీనికి అంతర్ రాష్ట్ర ఒప్పందం ప్రకారంగా క్లియరెన్స్ అక్కరలేదు.

అంతకుముందు ఉన్న ముఖ్యమంత్రులు క్లియరెన్స్ ఇచ్చారు. సిద్ది ట్యాంక్ రిజర్వాయర్ క్రింద సపరేట్‌గా ఈ ప్రాజెక్టులోనే ఒక పార్ట్. ఆ పార్ట్‌ను ఫస్ట్ స్టార్ట్ చేయాలి. సిద్ది ట్యాంక్ రిజర్వాయర్ తీసుకుంటే 4,600 ఆయకట్ వస్తుంది. ఆల్‌రెడీ దీని పార్ట్‌లోనే ఒక పార్ట్‌గా ఉంది కాబట్టి ఫస్ట్ ప్రిఫరెన్స్ ఇచ్చి చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

*డాక్టర్ కోడెల శివప్రసాదరావు*:- అధ్యక్షా, సిద్ది ట్యాంక్ రిజర్వాయర్ ఒరిస్సా రాష్ట్రంలో ఈ ప్రాజెక్టులో ఒరిస్సాలో ఉన్న కొంతభాగం మేరకు కెనాల్స్ రన్ అవుతాయి. 3,980 ఎకరాలకు ఒరిస్సా రాష్ట్రంలో నీరు ఇవ్వవలసిన అవసరం ఉంది. రు.1.72 కోట్లు ఒరిస్సా ప్రభుత్వం కంట్రిబ్యూట్ చేస్తాము అన్నారు. దీనిపైన వారినుంచి లిఖితపూర్వకంగా తీసుకోవాలి. ఈ రిజర్వాయర్ కూడా అంతఃరాష్ట్రంలో భాగంగానే ఉంది కనుక సాధ్యమైనంత త్వరలో దీనిని టేకప్ చేస్తామని మనవి చేస్తున్నాను.

## జీరో అవర్

*శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల)*:- అధ్యక్షా, ఈ విషయం వైద్య, ఆరోగ్య శాఖామాత్యులకు సంబంధించినది. రాష్ట్రంలోనే గుర్తింపు పొందిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిమ్స్ గురించి మీకు తెలియనిదికాదు. మన రాష్ట్రంలో సామాన్యునికి అందుబాటులో ఉన్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిమ్స్ అని చెప్పక తప్పదు. అటువంటి హాస్పిటల్ ఈనాడు మూసివేసే పరిస్థితి ఏర్పడడం చాలా విచారకరం. 1986లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా గుర్తింపు పొందిన తరువాత 1992 నుంచి అందులో పనిచేస్తున్న డాక్టర్లకు కేంద్ర ప్రభుత్వానికి అనుగుణంగా ఉన్న ఆల్ ఇండియా మెడికల్ సైన్సెస్ హాస్పిటల్‌కు ఏ విధంగా పే స్కేల్స్ ఇవ్వడం జరుగుతున్నదో అదేవిధంగా దీనిలోని డాక్టర్లకు పేస్కేల్స్ 1992 నుంచి అమలుచేయడం జరిగింది. కాని అందులో పనిచేస్తున్న పారా మెడికల్ స్టాఫ్ నర్సెస్ కాని, క్లరికల్ స్టాఫ్‌కు కాని ఇతర సిబ్బందికి కాని గత 5 సంవత్సరాలనుంచి శాంతియుతంగా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసినా, ఆ విజ్ఞప్తిని పట్టించుకోకపోవడంవల్ల యాజిటేషన్ మూడ్‌తో హాస్పిటల్ మూసివేశారు. ఈ రోజు ఉదయం నా నియోజకవర్గంనుంచి గుండెజబ్బుతో వచ్చిన పేషెంట్‌ని తీసుకువెలితే తాళం వేసి ఉంది. అందులో పనిచేస్తున్న పారా మెడికల్ స్టాఫ్‌కి కూడా ఆల్ ఇండియా మెడికల్ సైన్సెస్‌తో బాటుగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా గుర్తించిన తరువాత అందులో పనిచేస్తున్న డాక్టర్లకు వేతనాలు ఇవ్వడం జరుగుతోంది. అందులో పారా మెడికల్ స్టాఫ్ కూడా తమ విధులు నిర్వహిస్తున్నారు. ఒక టైం అంటూ లేకుండా డాక్టర్లతో బాటు పారా మెడికల్ స్టాఫ్ పనిచేస్తున్నారు. అటువంటిది డాక్టర్లకు ఒక రకంగా, పారా మెడికల్ స్టాఫ్‌కు ఒకరకంగా వేతనాలు ఇవ్వడం సమంజసం కాదు. నిధుల కొరత అడ్డువస్తుంది అనుకోవడానికి లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఈనాడు రాజధానిలోనే ఉన్న ఒకే ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు నిధుల కొరత

పేరుతో సామాన్య మానవులకు ఇబ్బంది కలిగించే విధంగా సౌకర్యాలు లేకపోవడం విచారకరం. హాస్పిటల్ మూసివేసి ఉంది. కనుక హాస్పిటల్‌ను తెరిపించడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోకపోతే ఎంతోమంది గుండెజబ్బుతో ఇతర జబ్బులతో వచ్చేవారు ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంది కాబట్టి హాస్పిటల్‌ను వెంటనే తెరిపించే ప్రయత్నం చేయాలి. ఆ విధంగా ఏర్పాటు చేయకపోతే జబ్బుతో వచ్చిన వారు ప్రాణాలు కోల్పోతే దానికి ప్రభుత్వం బాధ్యత వహించవలసి ఉంటుంది. ఈ విషయం తమరిద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. కనుక వెంటనే వారికి కావలసిన స్కేల్స్ ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు:- అధ్యక్షా, తమరిద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వేతన సమస్య ఏదయితే నిమ్స్‌లో ఉన్నదో దానిని పరిశీలించమని చెప్పి డైరెక్టర్, మెడికల్ ఎడ్యుకేషన్, డైరెక్టర్ నిమ్స్, సెక్రటరీగారికి కూడా తెలియజేయడం జరిగింది. దానిమీద చర్యలు తీసుకుంటున్నాము.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- గత 5 సంవత్సరాలుగా శాంతియుతంగా ఎన్నో పర్యాయాలు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదు. ఈ రోజు హాస్పిటల్ మూసివేసే పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం శ్రద్ధతీసుకుని హాస్పిటల్ తెరిచే ప్రయత్నం చేయండి.

శ్రీ జి. మల్లేష్ (ఆసిఫాబాద్):- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఉంటే బాగుండేది. కనీసం హోంమంత్రిగారు కూడా సభలో లేకపోవడం బాగోలేదు. అదిలాబాదు జిల్లాలో శ్రీరాంపురంలో ఉండే సింగరేణీ బొగ్గుగని కార్మికులను ఇళ్ళల్లోనుంచి తీసుకుపోయి బూటకపు ఎన్‌కౌంటర్‌లో దాడి శ్రీనివాస్, కొప్పుల రావు అనే బొగ్గుగని కార్మికులను దారుణంగా కాల్చి చంపడం జరిగింది. ఈ సమస్యపైన అక్కడ ఉండే కార్మికుల సంఘాలు, శ్రీ విఠల్‌రెడ్డిగారు, రాజేశ్వరరావుగారితో సహా ముఖ్యమంత్రి గారిని కలిసాము. వారు అవన్నీ విచారణచేసి న్యాయం చేస్తామన్నారు. కాని ఇంతవరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. 30 వేలమంది బొగ్గుగని కార్మికులు సమ్మె చేయడం జరిగింది. సమ్మె కాలాఫ్ అయింది. అయినా అవాంఛనీయమైన సంఘటనలు జరుగుతున్నాయి. బొగ్గుగని కార్మికుల కుటుంబాల పరిస్థితి చాలా ఘోరంగా ఉంది. వారి భార్యలకు సింగరేణి కాలరీస్‌లో ఉద్యోగాలు ఇవ్వడానికి, జుడిషియరీ ఎంక్వయిరీ చేయడానికి, నష్టపరిహారం చెల్లించడానికి, బాధ్యులైన పోలీసు వారిమీద చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ముఖ్యమంత్రిగారు ఈ సమస్యమీద స్పందించి తగుచర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రిగారు ఈ విషయమై అసెంబ్లీలో ప్రకటన చేస్తారని ఆశించాము. వారు లేరు. మీ ద్వారా నేను కోరుతున్నాను ముఖ్యమంత్రి గారిని పిలిపించి దీనికి సరయిన న్యాయం కలిగించేలాగ చేయాలి. లేకుంటే ఆ 4 జిల్లాల్లో పెద్ద ఉద్యమంగా మారిపోయే పరిస్థితి ఉంది. పౌరహక్కులు, మానవహక్కులు ఈ రాష్ట్రంలో హరించుకుపోతున్నాయి. పౌరహక్కులకు భంగం కలిగే విధంగా బూటకపు ఎన్‌కౌంటర్‌లో మనుషులు చచ్చిపోయే ప్రబలమైన పరిస్థితి ఏర్పడింది. శాసనసభ్యులు రానున్న రోజులలో అక్కడ తిరిగే పరిస్థితిలేదు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం సరయిన పద్ధతిలో

స్పందించవలసిన అవసరం ఉందని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు కాని, హోంమంత్రిగారు కాని వెంటనే దీని విషయంలో స్పందించి సమాధానం చెప్పాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను. లేకుంటే రేపు అడ్జర్న్‌మెంట్ మోషన్ కాని 304 క్రింద కాని దానిని అడ్మిట్ చేయాలని కోరుతున్నాను.

**మిస్టర్ స్పీకర్:-** మిస్టర్ రాజిరెడ్డి.....

**శ్రీ పి. నాగేశ్వర రావు:-** అధ్యక్షా.

**మిస్టర్ స్పీకర్:-** దిసీజ్ జీరో అవర్.

**శ్రీ పి. నాగేశ్వరరావు:-** అధ్యక్షా, వారు అయ్యా, శాసనసభ్యుల ప్రాణాలకు రక్షణలేని పరిస్థితి ఏర్పడుతోందని ఈ హౌస్‌లో మీ ద్వారా చెప్పారు.

**Mr. Speaker:-** He raised in Zero Hour.

**శ్రీ పి. నాగేశ్వరరావు:-** ఈవెన్ దెన్. ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

**Mr. Speaker:-** If the Government wants to say anything, I have no objection. Anything from the Government?

**శ్రీ పి. నాగేశ్వరరావు:-** దె సెడ్. దె విల్ ఆన్సర్ ఇట్. వారి భార్యలకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు.

**శ్రీ ఎ. మాధవరెడ్డి:-** సింగరేణి కాలరీస్ విషయంలో ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారని చెప్పారు. ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చినట్లుగా దానిని తప్పక అమలుచేస్తాము.

**శ్రీ సి.హెచ్. రాజరెడ్డి:-** అధ్యక్షా, రాష్ట్రంలో ప్రజలంతా తీవ్రమైన తుఫానులో ఇరుక్కుంటే, మన రాష్ట్రంలోనే శ్రీకాకుళం జిల్లాలో పెద్ద ఎత్తున కరువు విలయతాండవం చేస్తూ వేలాదిమంది వలసపోతున్నారు. మా పార్టీ తరపున నేను, రామ్‌మోహన్‌రావుగారు రెండు బృందాలుగా ఆ జిల్లాలో 6 మండలాల్లో పర్యటించి 45 గ్రామాలను ప్రజలను కలిశాము. వారంతా రోదిస్తూ వారి వేదనను చెప్పడం జరిగింది. ఈ రోజు శ్రీకాకుళం జిల్లాలో 16 మండలాల్లో 400 గ్రామాల్లో లక్ష కుటుంబాలవారు కరువు బారిన పడినారు. దీనికి సంబంధించి ప్రజలంతా ఇక్కడ ఏదో చేస్తున్నారు తప్ప 400 గ్రామాలలో సుమారు 50 వేల ఎకరాల్లో పొలాలలో నాట్లు వేసిన తరువాత ఎండిపోయి తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవడం జరుగుతోంది. ఎం.ఆర్.ఒ. ను, ఆర్.డి.ఒ. ను, కలెక్టర్‌ను కలిశాము. వారు ప్రభుత్వానికి నివేదికలు పంపామని అన్నారు. 9వ తేదీనుంచి అసెంబ్లీ సమావేశాలు మొదలయ్యాయి. ఇప్పటివరకు ఎలాంటి చర్య తీసుకోలేదు. వందలమంది, వేలమంది ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

10.20 ఉ.

ప్రధానంగా జిల్లాలో మండలాలుగా ఎఫెక్ట్ అయిన రాజాం, బొమిని, వజ్రకొత్తూరు, నందిగాం, పాతపట్నం, సంతకమిటీ, జీసిగడం, రేగడ,

ఆముదాలవలస, పురియకుట్టి ఇక్కడ మే నెలలో వున్న సీను ఈ రోజు వున్నది. ఎక్కడ చూసినా ఎడారిగా మారిన పరిస్థితి వున్నది తప్ప నాట్లు వేసిన పరిస్థితి కనపడలేదు. అక్కడ మంచినీటి సమస్య కూడా చాలా తీవ్రంగా వున్నది. బోర్లు పనిచేయడం లేదు. అన్నిటికంటే మించి పశువులకు నీరు లేక నాలుగు కిలోమీటర్ల దూరం వంశధార నదికి ప్రతిరోజు వెళ్ళి నీరు త్రాగించుకోవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. ప్రజలు చాలా తీవ్రమైన ఆందోళనలో వున్నారు. నేను అనేక చెరువులు చూశాను. చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉన్నది.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో డిస్‌కషన్‌కు పెడితే ఎలా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- చిన్న చిన్న వాటికి టైమ్ వేస్ట్ చేస్తున్నారు. ఒక తీవ్రమైన సమస్యను సభ దృష్టికి తీసుకవస్తూ వుంటే సమయం యివ్వకపోవడం అన్యాయం.

మిస్టర్ స్పీకర్:- సీనియర్ మెంబర్ అయి వుండి తమరు కూడా సపోర్ట్ చేస్తే ఎలా?

శ్రీ సి.హెచ్. రాజిరెడ్డి:- తీవ్రమైన సమస్య వున్నదని చెబుతున్నాను. గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. నీరులేని చెరువులన్నిటికి నీటి తీరువా కట్టాలని రెవెన్యూ అధికారులు మాత్రం బలవంతంగా రైతాంగాన్ని పీడిస్తున్నారు. ఈ వాస్తవాలను కలెక్టర్‌గారికి చెప్పాను. వారుకూడా అంగీకరించారు. కాబట్టి నేను ప్రధానంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేది ఏమిటంటే అక్కడ చెక్ డ్యాములు, ఊట చెరువులు కడితే ఈ సమస్య పరిష్కారం అవుతుంది. వంశధార నదికి లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుచేస్తే పరిస్థితి మెరుగవుతుంది. వంశధార నది పరిసర ప్రాంతాలలో తీవ్రమైన కరువు వచ్చింది కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ విధంగా ప్రజానీకాన్ని ఆదుకోవలసిన అవసరం వున్నది. కరువు పనులు చేపట్టవలసిన అవసరం వున్నది. మంచినీటి వసతి కల్పించవలసిన అవసరం వున్నది. వరద తాకిడి ప్రాంతాలమీద ప్రభుత్వం ఏ రకంగా దృష్టి సారించిందో ఆ విధంగానే ఈ కరువు పీడిత ప్రాంతంనుంచి, కరువు విలయ తాండవంనుంచి ఆదుకోవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అధ్యక్షా, ఇక్కడ ఇంకో మాట చెబుతున్నాను. నేను అసెంబ్లీలో మాట్లాడడానికి తమరు అనుమతించడం లేదు. కానీ అన్నదాత ఆక్రందన అసెంబ్లీలో అయినా పట్టించుకొన్నారా అని పత్రికలు బయటకు తీసుకువచ్చాయి (వారి స్థానం దగ్గరే నిలబడి పేపరు చూపించడం జరిగింది).

మిస్టర్ స్పీకర్:- మీరు అలా చూపించకూడదు. నాకు పంపించండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- గౌరవ శాసనసభ్యులు రాజిరెడ్డిగారు చెప్పిన విషయం మా మంత్రివర్యులు సీతారాంగారు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకవచ్చారు. కలెక్టర్‌గారి పరిశీలనలో వున్నది. అవసరం అనుకొంటే దానిని డ్రాట్ క్రింద తీసుకొని తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అవసరం అనుకొంటే అనేది ఏమిటి? కరువు అనేది ప్రభుత్వ దృష్టికి రాలేదా? అక్కడ ఎంతోమంది బాధ పడుతున్నారు.

శ్రీ పి. రామయ్య:- అక్కడ చాలా తీవ్రమైన దుర్భిక్షం వున్నది.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- గౌరవ శాసనసభ్యులు, అనుభవజ్ఞులు అయిన రాఘవరెడ్డిగారికి నేను విజ్ఞప్తి చేసేది ఏమిటంటే రిపోర్టు వచ్చింది. డ్రాట్ డిక్లరేషన్‌కు కొన్ని గైడ్‌లైన్స్ వుంటాయి. అది ఆ గైడ్‌లైన్స్‌లో ఒకవేళ వున్నట్లయితే తప్పనిసరిగా ఇమీడియట్‌గా చేస్తాము. అది గవర్నమెంట్ కన్సిడరేషన్‌లో వున్నదని తెలియజేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, హోమ్‌మంత్రి మాధవరెడ్డిగారు ఇప్పుడు హౌస్‌లో లేరు. కృష్ణాజిల్లా నందిగామలో కె. దామోదర్ అనే సబ్ ఇన్‌స్పెక్టర్ లంచం తీసుకొంటూ వుండగా ఎ.సి.బి. వారు దాడిచేసి, ట్రాప్‌చేసి పట్టుకొనే ప్రయత్నం చేశారు. గత మాసం 24వ తేదీనాడు యుగేందర్ అనే అతను చిన్న చికెన్ సెంటర్ నడుపుకొంటూ వుంటే అతని దగ్గర రు.3 వేల లంచం కోరాడని ఎ.సి.బి. వారు రిపోర్టు ఇచ్చారు. చికెన్ సెంటర్ నడుపుతున్న యుగేందర్ దగ్గర రు.3 వేలు లంచంగా కోరితే, అతను నేను 12 సంవత్సరములనుంచి ఈ చికెన్ సెంటర్‌ను నడుపుతున్నాను, రు.3 వేలు ఇచ్చుకోలేనని అంటే కనీసం రు.2 వేలు అయినా యివ్వమని డిమాండ్ చేయడం జరిగింది. సబ్‌ఇన్‌స్పెక్టర్‌కు అతని ఇంటిలో బుధవారంనాడు ఉదయం యుగేందర్ డబ్బులు ఇస్తే ఆ రు.2 వేలను లెక్కించుకొంటున్నప్పుడు ఎ.సి.బి. వాళ్లు అతని ఇంటిమీద దాడిచేసి అతనిని పట్టుకొనే ప్రయత్నం చేస్తే ఆ సబ్‌ఇన్‌స్పెక్టర్ చాకచక్యంగా ఇంటినుంచి పారిపోవడం జరిగింది. దాని తరువాత సబ్‌ఇన్‌స్పెక్టర్ తనకు తానే పోలీసుల ముందు సరెండర్ కావడం కూడా జరిగింది. ఎ.సి.బి. వాళ్లు అరెస్ట్ చేయడం జరిగింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు ఆ సబ్‌ఇన్‌స్పెక్టర్‌ను సస్పెండ్ చేయలేదు. డబ్బు లెక్కించుకొంటున్న సమయంలో ఎ.సి.బి. వాళ్లు ట్రాప్‌చేసి పట్టుకొనే ప్రయత్నంలో వారి రాకను గమనించి తప్పించుకొన్న సబ్‌ఇన్‌స్పెక్టర్ శిక్షార్హుడు. అలాంటి వ్యక్తిని వెంటనే అరెస్ట్‌చేసి, సస్పెండ్ చేయవలసింది పోయి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకోవడం లేదు. అన్ని రాజకీయ పార్టీలు, కాంగ్రెస్ పార్టీ కానీ, కమ్యూనిస్ట్ పార్టీ కానీ, సి.పి.ఐ. కానీ, సి.పి.ఎం. కానీ అక్కడ యాజిటేట్ చేసినట్లుగా, పేపర్లలో ఫోటోలు వచ్చాయి. ఒక్క తెలుగుదేశంపార్టీ తప్ప అన్ని రాజకీయ పార్టీలు సబ్‌ఇన్‌స్పెక్టరును వెంటనే సస్పెండ్ చేయాలని అక్కడ ఉద్యమిస్తున్నారు. నేను ప్రభుత్వానికి మనవిచేసేది ఏమిటంటే సబ్‌ఇన్‌స్పెక్టర్‌ను అరెస్ట్ చేయండి. ఒకవేళ ఎ.సి.బి. అధికారులు పొరపాటున నీతివంతుడైన మీ సబ్‌ఇన్‌స్పెక్టర్ మీద అన్యాయంగా దాడిచేస్తే ఆ ఎ.సి.బి. అధికారులను అయినా సస్పెండ్ చేయండి. అరెస్ట్ చేయండి. లేదంటే అక్కడ ప్రజా ఉద్యమం అవసరం అయింది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం సబ్‌ఇన్‌స్పెక్టర్‌ను అరెస్ట్ చేయాలి. సబ్‌ఇన్‌స్పెక్టర్‌ను అరెస్ట్ చేయాలనేదే మా

డిమాండ్. లేకపోతే ఎ.సి.బి. వారిమీద కేసు అయినా పెట్టండి. ఇవి రెండు కాకపోతే మీ మంత్రిగారిని అయినా తీసివేయ్యండి. ఏదో ఒకటి చేయాలి. ఇవన్నీ సక్రమంగా కావు. ఇవన్నీ చూస్తూ వుంటే అవినీతి పరులైన అధికారులను రాష్ట్రప్రభుత్వం రక్షిస్తుందని ఈ సంఘటన రుజావు చేస్తుంది కాబట్టి తమరు స్పందించి ప్రభుత్వానికి ఒక డైరక్షన్ ఇవ్వండి. సబ్ ఇన్‌స్పెక్టర్‌ను సస్పెండ్ చేయవలసిందిగా, అరెస్ట్ చేయవలసిందిగా డైరక్షన్ ఇవ్వండి.

శ్రీ పి. రామయ్య:- ఎ.సి.బి. అధికారులు పట్టుకొన్నా కూడా ప్రభుత్వం అరెస్ట్ చేయకపోతే అక్కడ లా అండ్ ఆర్డర్ ఏమి వుంటుంది?

(అంతరాయం)

**Mr. Speaker:-** Anything from the Government?

**Sri P. Ashok Gajapathi Raju:-** I have heard the Hon'ble Member, Sir. This Government is not going to shield anybody who is corrupt. It is basically an administrative matter. I have nothing to say morethan this.

శ్రీ పి. రామస్వామి (మహారాజ్‌గంజ్):- రూలింగ్ పార్టీయే సపోర్టు చేస్తూ వున్నది.

**Sri P. Ashok Gajapathi Raju:-** Sir, I have already made my representation to the House through you. I repeat once again that this Government has no intention to shield any dishonest officer. This is an administrative matter. We will look into it. Law of the Land will take its own course.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- సబ్ ఇన్‌స్పెక్టర్‌ను సస్పెండ్ చేయాలి.

**Mr. Speeaker :** If you want to discuss, you come in another form

శ్రీ సి.హెచ్. విద్యాసాగర రావు:- ఇదేమి ప్రొసీజర్ సర్?

**Mr. Speaker:-** This is Zero hour. I don't allow.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- చట్ట ప్రకారం ప్రభుత్వం వెళ్లడం లేదు.

మిస్టర్ స్పీకర్ :- ఇది జీరో అవర్, దయచేసి కూర్చోండి.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- ఇది ముఖ్యమైన ఇష్యూ సర్. ఈ ప్రభుత్వం చట్ట ప్రకారం వెళ్లడం లేదని తమ దృష్టికి తీసుకవస్తున్నాము. అవినీతి అధికారులకే ప్రభుత్వం మద్దతు ఇస్తున్నది.

మిస్టర్ స్పీకర్ :- ప్రతిదీ ముఖ్యమైనదే.

శ్రీ కె. బాపిరాజు :- హోమ్ మినిస్టర్ గారిని పిలిపించండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్) : సబ్‌ఇన్‌స్పెక్టర్‌ను సస్పెండ్ చేయుమని చెప్పండి.

శ్రీ పి. రామయ్య:- ఎ.సి.బి. వాళ్లు పట్టుకున్న తరువాత కూడా ఎందుకు అరెస్టు చేయలేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- సబ్ ఇన్‌స్పెక్టర్ మంచి వాడని సర్టిఫికెట్ ఇస్తే సరిపోతుంది.

మిస్టర్ స్పీకర్ :- సీనియర్ మెంబర్ అయి కూడా మాట్లాడుతున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు: సబ్‌ఇన్‌స్పెక్టర్‌ను డ్రాప్ చేయలేదని చెప్పమనండి.

(అంతరాయం)

10.30

ఉ. **Mr. Speaker:** I want you to follow the procedure.

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి : అధ్యక్షా, ఇది చాలా యింపార్టెంట్ యిస్యూ.

**Sri P. Ashoka Gajapathi Raju :-** Speaker sir, I have already submitted through you to this august house.

(Interruptions)

**Mr. Speaker :-** Please take your seat. Let the Minister complete his reply.

**Sri P. Ashoka Gajapathi Raju :-** Speaker Sir, I submit that the Government has no intention to shield anybody at whatever level they may be. We are very very clear about that. We are committed for efficient and transparent administration and we are working in that direction.

(Interruptions)

**Mr. Speaker :** Please take your seat. I request the members to follow the parlamentary practice. Let us not deviate from it.

**Sri Ch. Vidyasagar Rao :-** This is very very important issue as the people of that area are agitating over it. Let the Government reply as to what action they are going to take against the Sub-inspector.

**Mr. Speaker :-** Please take your seat. The minister has already replied.

(Interruptions)

**Sri P. Ashoka Gajapathi Raju :-** Speaker Sir, I have already submitted to this august house.

(Interruptions)

శ్రీ పి. రామస్వామి :- ప్రభుత్వం తీసుకున్న యాక్షన్ సున్న.

శ్రీ సి.హెచ్.విద్యాసాగరరావు :- ఇది పద్ధతా సర్?

**Sri P. Ashoka Gajapathi Raju :-** Is this parliamentary behaviour?

శ్రీ సి.హెచ్.విద్యాసాగరరావు :- అధ్యక్షా, సభ దృష్టికి ఒక విషయం వచ్చింది. జవాబు, చెప్పవలసిందిగా తమరైనా డైరక్షన్ యివ్వండి.

**Mr. Speaker :-** I don't give any direction.

శ్రీ సి.హెచ్.విద్యాసాగరరావు:- అధ్యక్షా, It is about the functioning of the Government. నందిగామ సబ్ ఇన్‌స్పెక్టర్ మంచివాడేనని హోమ్ మినిస్టర్ గారు చెబితే కూర్చుంటాము. అలాంటప్పుడు ఎసిబి మీద చర్య తీసుకోండి. ఎవరి మీదా చర్య తీసుకోకపోతే ఎలా? People are agitating. శాసన సభ నడుస్తూ వున్నప్పుడు, అన్ని పార్టీలు ఉద్యమం చేస్తూ వున్నప్పుడు పట్టించుకోకపోతే ఎలా?

**Sri P. Ashoka Gajapathi Raju :-** Speaker Sir, I have already submitted through you to this august house about the Governement's intention. The Government will never shield any dishonest officer at whatever level he may be.

(Interruptions)

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- ఇది ఏమి గవర్నమెంట్?

(Interruptions)

**Sri P. Ashoka Gajapathi Raju :-** The question is raised during the Zero hour. I don't think there is any relevance for it. Basically, it is an administrative matter. The Government will never violate the law of the land. The Government is strictly committed for providing clean and efficient administration.

(Interruptions)

**Sri Ch. Vidyasagar Rao :-** What is this sir?

**Sri P. Ashoka Gajapathi Raju :-** Speaker Sir, When the Home minister was not in the House, I have replied to it. This is an administrative matter which he has raised. The Government will look into it. The law will take its own course and this Government will not shield any dishonest and corrupt officer as was done by the Governments elsewhere in the country.

**శ్రీ పి. రామస్వామి :-** గవర్నమెంట్ పారిపోతోంది. తప్పు చేసిన వారిని రక్షిస్తోంది.

**Sri Ch.Vidyasagar Rao :-** What is the Government and what is the administration?

**శ్రీ పి. జనార్థన్‌రెడ్డి :-** అధ్యక్షా, హోం మంత్రి గారు యిప్పుడే సభలోకి వచ్చారు. వారిని చెప్పమనండి.

**Mr. Speaker :-** Please hear me. If you go on disturbing the proceedings of the House, I will abolish the Zero Hour. If you want to discuss, you come in other form and if at all the Governemt wants to reply, it can reply.

(Interruptions)

**Sri Ch. Vidyasagar Rao:-** Let him verify and inform the House. You please direct the Government Sir.

**Mr. Speaker :-** I don't ask the Government. You don't deviate from the parliamentary practice. If you want to discuss this issue, you give a notice. This is Zero Hour. If you give notice, then I will see what best I can do.

**శ్రీ బద్దం బాల్‌రెడ్డి :-** అధ్యక్షా, అన్ని పార్టీలవారు అడుగుతున్నారు. జవాబు చెప్పమనండి.

**Mr. Speaker :-** Don't create a new practice. I request you to take your seats.

**శ్రీ పి. రామస్వామి :** చిత్తశుద్ధి వుంటే యిమీడియట్ గా యాక్షన్ తీసుకోమనండి. అన్ని ప్రజాసంఘాలు, పార్టీలు అడుగుతన్నాయి.

**Mr. Speaker :-** Mr. Ramaswamy, please take your seat. Even the senior members of the House are violating the parliamentary practice. This is very very bad. I have told that if you want to discuss, you please give a notice.

శ్రీమతి యన్. లక్ష్మీపార్వతి (పాతపట్నం) :- హోమ్ మంత్రిగారు సమాధానం చెప్పవలసిన అవసరం వుంది.

**Mr. Speaker :-** You discuss it in another way.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- హోం మంత్రిగారిని జవాబు చెప్పమనండి.

**Mr. Speaker :-** Even the seniormost Members are not following the procedure. It is not good.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, ఇదేమి ప్రభుత్వం?

శ్రీ ఎ.మాధవరెడ్డి :- అధ్యక్షా, గౌరవసభ్యులు విద్యాసాగరరావుగారు చాలా సీనియర్ మెంబర్. వారు సభా మర్యాదలు పాటించకపోతే ఎలా?

**Mr. Speaker :-** I don't allow.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్‌రావు:- హోం మినిస్టర్ సమర్థులో, సబ్‌ఇన్‌స్పెక్టర్ సమర్థులో నిర్ణయం కావాలి.

**Mr. Speaker :-** We will discuss it in another form. You are unnecessarily wasting the valuable time of the House. Let us go by parlamentary practice. If at all, Government wants to reply, it can do.

శ్రీ పి. రామస్వామి :- గవర్నమెంట్ చిత్తశుద్ధితో యాక్షన్ తీసుకుంటే మేము రెయిజ్ చేయవలసిన అవసరమే వుండదు. అక్కడ యాజిటేషన్ జరిగినా ఏమి చర్యలు తీసుకోనందున పదే పదే చెబుతున్నాము.

**Mr. Speaker :-** That is why, you are given a chance to raise the issue. Please don't waste the time. Please take your seat.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :- రేపు చెప్పవలసిందిగా తమరు డైరక్షన్ యివ్వండి సర్.

శ్రీ టి.సీతారాం (మున్సిపల్ శాఖా మంత్రి):- అధ్యక్షా, జీవో ప్రకారం అనాథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్స్ ఏవయితే వున్నాయో, అలా కట్టిన వారికి ఒక అవకాశం యిచ్చాము. దానివల్ల యం.సి.హెచ్.కి వనరులు సమకూర్చుకోవడానికి వీలవుతుంది. అందువల్ల అనాథరైజ్డ్‌గా కట్టుకునే వారికి అవకాశం యిచ్చి రెగ్యులరైజ్ చేయవలసిందిగా చెప్పాము. శాసనసభ్యులు చాలామంది కాలవ్యవధి తక్కువగా వున్నందున పొడిగించవలసిందిగా కోరారు. అందువల్ల మార్చి వరకు పొడిగించడం జరిగింది. వారు అడిగేది, యం.ఆర్.వో. ఇతర రెవిన్యూ అధికారుల సర్టిఫికేట్లు కూడా కావాలని అడుగుతున్నారు. జనరల్‌గా అర్బన్ ల్యాండ్ సీలింగ్ కు సంబంధించి రెవిన్యూ వారి నిబంధనలు కొన్ని వుంటాయి. అవి ఫాలో అవుతున్నారు. **If there is any problem, shortly I will arrange to conduct a meeting with the city M.L.As and I will certainly make- out their acutal problems connected with this affair.**

10.40 ఉ. శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ :- సార్, ఈ హౌస్‌లోనే గౌరవనీయులైన మినిస్టర్ గారు వాగ్దానం ఇచ్చారు. సిటీ ఎం.ఎల్.ఏ.లతో ఒక మీటింగ్ పెడతామని చెప్పారండి. ఇంతవరకు మీటింగ్ పెట్టలేదు. ఏవో క్వెరీలు వేస్తున్నారు. ఒకసారి చెబుతారు, సీలింగ్‌లో ఉందని, ఒకసారి చెబుతారు, మండల ఆఫీసర్ దగ్గర ఉందని. అందుకని కనీసం మీరైనా డైరక్షన్ ఇవ్వండి మీటింగ్ పెట్టడానికి. ఓల్డ్ సిటీ పీపుల్ అంతా రెస్ట్‌లెస్ గా ఉన్నారు. మార్చి కాకపోతే వచ్చే డిసెంబర్ లోపల అయినా చేయండి.

శ్రీ టి.సీతారాం:- అధ్యక్షా, ఈ నెల 15 వ తేదీ సాయంత్రం 5 గంటలకు నా ఛాంబర్‌లోనే మొత్తం సిటీ ఎం.ఎల్.ఏ.లతో మీటింగ్ పెట్టడానికి ఫిక్స్ చేయడం జరిగింది. వారికి కూడా సర్క్యులర్ పంపిస్తున్నాం. బహుశా, వారందరికి ఇవ్వాళో, రేపో అది అందవచ్చు. మీటింగ్‌లో వారి యొక్క విలువైన అభిప్రాయాల్ని చెప్పవచ్చు. ఇఫ్ దేర్ ఈజ్ ఎనీ పాజిబిలిటీ, తప్పనిసరిగా కన్సిడర్ చేస్తాం. రెగ్యులరైజేషన్ ఎందుకు చేసుకుందాం అనుకున్నామంటే, ప్రజలెవరనీ ఇబ్బంది పెట్టకూడదని, అందుకని రెగ్యులరైజేషన్ అనేది ప్రభుత్వం ఇచ్చే ఒక అవకాశం. ఎవరికీ ఇబ్బంది లేకుండా చేయడం జరుగుతుంది.

శ్రీమతి యన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, గౌరవనీయులైన రాజారెడ్డి గారు శ్రీకాకుళం జిల్లాలో నెలకొని ఉన్న వర్షాభావం గురించి చెప్పారు. అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా నుండి వేలాది కుటుంబాలు, కుటుంబాలే హైదరాబాద్‌కు తరలి వస్తున్నాయి. దాదాపు 40 వేల మంది జీవనోపాధి కోల్పోయి, రైతులు తమ పంటల్ని కోల్పోయి, కూలీలుగా మారి హైదరాబాద్‌కు వచ్చి పనిని వెతుక్కోవలసిన పరిస్థితి వచ్చింది. పార్వతీపురం, టెక్కలి నియోజకవర్గాల్లోని కొన్ని మండలాల్లో పైర్లు పూర్తిగా దెబ్బతిని పంటలు ఎండిపోయాయి. రైతులు కూలీలుగా మారిపోయే పరిస్థితి సంభవించింది. దీని మీద ప్రభుత్వం శ్రద్ధ తీసుకొన్నట్లుగా ఇంతవరకు ఏమీ లేదు. ఎందుకంటే, ప్రస్తుతం ఈ ఆంధ్రప్రదేశ్‌లో పట్టి కుదిపేస్తున్నాయి రెండే

రెండు, అవి ఒకటి అతివృష్టి, రెండవది అనావృష్టి. కోస్తా జిల్లాల్లో అనావృష్టి పరిస్థితులుంటే, రాయలసీమ జిల్లాల్లో అనావృష్టి పరిస్థితులున్నాయి. అయితే ఉత్తరాంధ్ర జిల్లాల్లో కూడా అనావృష్టి పరిస్థితులు ఉన్నాయి. అక్కడ ఒక్క చుక్క నీరు లేదు. దీని మీద ప్రభుత్వం వెంటనే స్పందించి, యుద్ధ ప్రాతిపదికపై సహాయం అందించవలసిన విషయంగా గుర్తించి, తక్షణమే సహాయం అందిస్తే బాగుంటుందని మేము అభిప్రాయపడుతున్నాం. నేను మంత్రిగారి సమాధానం కూడా వినడం జరిగింది. దాంట్లో వారి బాధ్యతారాహిత్యం ఎక్కువగా కనిపిస్తున్నది. అవసరమైతే చేస్తాం అనే సమాధానం ఏ మాత్రం సమంజసంగా లేదు. ఒక ప్రక్క ప్రజలు ప్రాణాలు కోల్పోతుంటే, మరొక ప్రక్క అవసరమైతే చేస్తాం అనేది సరైన సమాధానం కాదు. ఒక మీటింగ్ పెట్టారు. పెట్టినా కూడా సరైన సహాయ చర్యలు అందలేదు. ముఖ్యంగా హీర మండలంలో జరిగిన నష్టాన్ని చూస్తే, అంతకు ముందే ఆ మండలం వరదల్లో మునిగిపోయినప్పుడు పూర్తిగా కాంపన్సేషన్ ఇస్తామని చెప్పి ప్రభుత్వం ప్రకటించింది. ఇంతవరకు ఒక్క రూపాయి కూడా వారికి ఇవ్వలేదు. వారందరూ ఇళ్లు కోల్పోయి రోడ్ల మీద నివసిస్తున్నారు. అయితే ఇప్పుడు ఆ ఏరియా పూర్తిగా డ్రాట్ ఏరియాగా మారిపోయింది. కాబట్టి అతివృష్టికి, అనావృష్టికి గురైన మండలాల్లోని గ్రామాలన్నింటికి రైతలకు అందించవలసిన సహాయం అదే విధంగా గతంలో ప్రభుత్వం ప్రకటించిన వరద సహాయం అందించవలసిన అవసరం ఉంది. దీని మీద మంత్రిగారు వెంటనే చర్యలు తీసుకొని, సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

**శ్రీ టి. దేవేందర్ గౌడ్:-** ఇంతకు ముందే గౌరవ శాసనసభ్యులు రాజారెడ్డిగారు ఈ ప్రస్తావన తెచ్చారు. మా శాసనసభ్యులు, మంత్రివర్యులు కూడా ఈ విషయమై ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావడం జరిగింది. మీ ద్వారా ఇందాకే రాజారెడ్డిగారికి సమాధానం చెప్పాను. శాసనసభ్యురాలు మళ్లీ అదే విషయాన్ని ప్రస్తావించారు.

డ్రాట్ ఏరియాగా డిక్లేర్ చేయడానికి కొన్ని పద్ధతులుంటాయి. ఏ జిల్లాలో అయినా డ్రాట్ ఏర్పడి, దానిని వెంటనే జిల్లా కలెక్టరు ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తే, ఒక రిపోర్టు పంపించమని అడుగుతాం. ఇందుకు కొన్ని గైడ్‌లైన్స్ ఉంటాయి. ఆ గైడ్‌లైన్స్ ప్రకారం కలెక్టరు రిపోర్టు సూట్ అవుతుందో, లేదో పరిశీలించి, సూట్ అయితే తప్పనిసరిగా డ్రాట్‌గా డిక్లేర్ చేయడం జరుగుతుంది. వెంటనే తదుపరి చర్యలు చేపట్టడం జరుగుతుందని మీ ద్వారా శాసనసభ్యురాలికి తెలియజేస్తున్నాను. మిగతా విషయాలు కూడా వారు ప్రస్తావించారు. వాటిని వెంటనే పరిశీలించి, తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**శ్రీ ఎన్. లక్ష్మీపార్వతి :-** నేను కలెక్టర్‌ను కలిసాను. కలెక్టర్ నివేదిక పంపించామన్నారు...

**మిస్టర్ స్పీకర్ :-** లెట్ హిమ్ కంప్లీట్.

**శ్రీ టి. దేవేందర్ గౌడ్:-** అధ్యక్షా, గవర్నమెంట్‌లో కొన్ని ప్రొసీజర్స్

ఉంటాయి. అధ్యక్షా, రాజారెడ్డి ప్రశ్న అడిగిన వెంటనే నేను రిలీఫ్ కమీషనర్‌ను పిలిపించి మాట్లాడటం జరిగింది. వెంటనే నోట్ ప్రిపేర్ చేసి ఈ రోజు సాయంత్రం కల్లా కలెక్టరు నుండి రిపోర్టు తెప్పించుకొని, నా ముందు ప్లేసు చేయమని ఆదేశించడం జరిగింది. రిపోర్టు రాగానే, డ్రాట్ క్రింద వచ్చే పరిస్థితులుంటే తప్పకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. స్థానిక శాసనసభ్యురాలుగా, ప్రజా ప్రతినిధులుగా మనకు కొన్ని రిప్రజెంటేషన్స్ వస్తూ వుంటాయి. వాటినన్నింటినీ ఎంతవరకు చేయగల్గుతామో కూడా చూడాలి. ఈ ప్రభుత్వం గతంలో డ్రాట్ ఏర్పడినప్పుడు చాలా చక్కాగా పనిచేసి చూపించాం. ప్రజలకు ఎలాంటి సౌకర్యం అయినా అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

**మిస్టర్ స్పీకర్ :-** ఆర్. రవీంద్రనాధ్....

**శ్రీ పి.రామస్వామి :-** సార్...నాకు ఒక్క నిమిషం మైక్ ఇవ్వండి.

**మిస్టర్ స్పీకర్ :-** మీరు జీరో అవర్ అవెయిల్ చేసుకున్నారండీ. ఆర్. రవీంద్రనాధ్ మాట్లాడండి.

**శ్రీ. ఆర్.రవీంద్రనాథ్ :-** అధ్యక్షా, నేను చెప్పబోయే విషయం తెనాలి పట్టణంలోని ఎస్.సి.బాలికల హాస్టల్‌కు సంబంధించినది. ఇది ప్రయివేట్ హాస్టల్ శ్రద్ధానంద్ అనే పేరుతో హాస్టల్‌ను నిర్వహిస్తున్నారు. ఈ హాస్టల్ నిర్వాహకురాలు ఓల్డ్ లేడి. 80 సంవత్సరాలకు పైగా ఉంటుంది. చూడటానికి చూపు లేదు, వినపడదు. అయితే ఆమె కుమారుడు ధర్మకుమార్ అనే వ్యక్తి గవర్నమెంట్ ఉద్యోగం చేస్తూ కూడ, హాస్టల్ సెక్రటరీ హోదా నిర్వహిస్తూ, హాస్టల్‌లో పని చేసే టీచర్స్‌ను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. హాస్టల్ కమిటీ యొక్క నిర్ణయాలు, తీర్మానాలు ఏవీ లేకుండానే అనేక అక్రమాలకు పాల్పడుతున్నాడు. వర్ధన అనే టీచర్‌కు 1995 నుండి జీతాలు చెల్లించకపోవడంవల్ల ఈ నెల 2 వ తేదీ నుండి నిరాహార దీక్షలో ఉన్నారు. ఈ టీచర్ పైన లేనిపోని అభియోగాలు మోపి జీతం చెల్లించడం లేదు. ఈ టీచర్ ప్రభుత్వానికి అపీల్ చేసుకుంటే, వెంటనే ఆమెను ఉద్యోగంలో చేర్చుకోమని ఆర్డరు కూడా ఇవ్వడం జరిగింది. అయినప్పటికీ కూడా ప్రభుత్వ ఉత్తర్వులను సహితం ఖాతరు చేయకుండా సదరు ధర్మకుమార్ వ్యవహరిస్తున్నాడు. గతంలో కూడా అతనిపై కేసులున్నాయి. ఒక లేడీ టీచర్‌ను మానభంగం చేయడానికి ప్రయత్నం చేస్తే, పోలీసు రిపోర్టు ఇవ్వగా, అతన్ని అరెస్టు చేయడం జరిగింది. కాబట్టి ఈ హాస్టల్ నిర్వహణపై ఒక కమీషన్ వేసి, వెంటనే ప్రభుత్వం దానిపైన విచారణ జరిపి, ఈ ధర్మకుమార్‌పైన, పాలకవర్గంపైన చర్యలు తీసుకోవలసిందిగా సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను.

**శ్రీ కె. శ్రీహరి :-** సార్, ఇది ప్రయివేట్ హాస్టల్. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యొక్క ఫైనాన్షియల్ అసిస్టెన్స్‌తో నడుస్తున్నది. ఇంతకుముందు ఈ సమస్య ప్రభుత్వం దృష్టికి వచ్చింది. సదరు టీచర్‌కు ఉద్యోగ భద్రత కల్పిస్తూ, ఉద్యోగంలో తీసుకోవాలని చెప్పి ఆదేశాలివ్వడం జరిగింది. అయితే ఆ ఆదేశాలు

పాటించలేదని గౌరవ సభ్యులు చెప్పుతున్నారు. వెంటనే ఆ ఆదేశాల్ని హాస్టల్ యాజమాన్యం పాటించే విధంగా చర్యలు తీసుకొంటామని తమరి ద్వారా తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- నౌ....పిటీషన్స్:...

శ్రీ పి. రామస్వామి :- సార్....ఒక్క నిమిషం...జీరో అవర్‌లో ఒక్క నిమిషం టైమ్ ఇవ్వకపోతే ఎట్లా....

మిస్టర్ స్పీకర్ :- చెప్పండి.

శ్రీ పి.రామస్వామి:- సార్ ట్విన్ సిటీస్‌లో 1 వ తేదీకే రేషన్ షాపుల్లో రేషన్ సప్లయ్ కావాలని ఉండగా, ఈరోజు 11 వ తేదీవరకు సప్లయ్ కాలేదు. బియ్యం, షుగర్, కిరోసిన్ సప్లయ్ కాలేదు. ప్రజలకు ఏదో చేస్తాం, ప్రజల కొరకే మేము ఉన్నాం, ప్రజల సేవ చేయడానికే మేము ఉన్నాం అని చెప్పుకొనే ఈ ప్రభుత్వం పేదవాళ్లకు అందవలసిన రేషన్‌ను రేషన్ షాపుకు ఇంతవరకు సప్లయ్ చేయకపోవడం విచారకరం. దీనికి సివిల్ సప్లయిస్ మినిష్టర్ సరైన సమాధానం చెప్పాలి. అధ్యక్షా సమాధానం కావాలి. ఫస్టు తారీఖు నుంచి ఈ రోజు వరకు రేషన్ షాపుల్లో ఒక బియ్యం గింజ కూడా రాలేదు. కిరోసిన్ రాలేదు. దీనికి సమాధానం చెప్పాలి. దీనికి రీజన్స్ ఏమిటి? ఎందువల్ల సప్లయి చేయలేదు.

**Sri P.Ashoka Gajapathi Raju :-** Mr. Speaker Sir, he has raised one thing which is of general nature and one thing in specific nature. Both of which are against the Government policy and we have taken note of all the points Sir.

## అర్జీల సమర్పణ

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్ :- ఇది చాలా ఇంపార్టెంట్ పిటిషన్ సార్. ఎక్స్ సర్వీస్‌మెన్ దేశానికి సేవ చేశారు. వాళ్లని యిళ్లు ఖాళీ చేయాలని నోటీస్ యిస్తున్నారు. సిటీలో అటువంటివారు 4వేల మంది వున్నారు. మీ ద్వారా ఈ పిటిషన్ పంపుతున్నాను.

(పిటిషన్ గౌ. సభాపతికి పంపించారు.)

శ్రీ కె. సుబ్బరాజు *(విజయవాడ - పడమర)*:- అధ్యక్షా, రాష్ట్రంలో 34,000 కమ్యూనిటీ హెల్తు గైడ్స్‌కి సంబంధించినది. 1977 లో ప్రారంభించిన ఈ పథకం 1993 లో రద్దు చేయబడింది. సెంట్రల్ గవర్నమెంట్ నిధులతో నడిచిన దీనిని పునరుద్ధరించాలని, అందుకు కావలసిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(పిటిషన్ పంపించారు.)

శ్రీ వై. కృష్ణారెడ్డి *(కల్వకుర్తి)*:- ఒక కుటుంబానికి రక్షణ కల్పించాలి. సంవత్సరంన్నర కిందట దుండగులు కొందరు కొన్ని వస్తువులు దోపిడీ చేశారు.

బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలనీ కోరుతూ ఈ పిటిషను పంపుతున్నాను.

(పిటిషను పంపించారు.)

**శ్రీ జి.వీరశివా రెడ్డి (కమలాపురం)** :- అధ్యక్షా, రాయలసీమ థర్మల్ ప్రాజెక్టులో అనేక అక్రమాలు జరుగుతున్నాయి. బొంబాయి నుంచి వచ్చిన కాస్టిక్ సోడాను బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటున్నారు. అక్కడి అవకతవకలను గురించి విచారణ జరిపించాలి.

(పిటిషన్ పంపించారు.)

**శ్రీ గద్దె బాబూరావు** : రాష్ట్రంలో ముఖ్యంగా విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో పెట్రోలు బంకులలో డీజిలలో కిరోసిన్ కలుపుతున్నారు. పట్టుబడినారు కూడా. ఇలా కలపడం వల్ల వాహనాలు దెబ్బతింటున్నాయి. పొల్యూషను కూడా జరుగుతోంది. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(పిటిషన్ పంపించారు.)

**శ్రీ ఎ.జె.వి.బి. మహేశ్వరరావు**:- అధ్యక్షా, మొన్న సంభవించిన తుఫాను బీభత్సంలో ప్రభుత్వం ప్రజలను ఆదుకున్నప్పటికీ, సినిమా ఎగ్జిబిటర్లు నష్టపోయారు. సినిమా హాల్సు కూలిపోయాయి. వారి ఆర్థిక సహాయం కావాలని రిప్రజెంటేషను ఇచ్చారు. ప్రభుత్వానికి తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

(పిటిషన్ పంపించారు.)

# సంతాప ప్రతిపాదనలు

**మిస్టర్ స్పీకర్** :- ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ్యురాలు శ్రీమతి మాగంటి వరలక్ష్మి గారి మరణం పట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు.

1. శ్రీమతి మాగంటి వరలక్ష్మి గారు 1991 వ సం. జులైలో జరిగిన ఉప ఎన్నికలో దెందులూరు నియోజకవర్గం నుండి శాసనసభ్యురాలిగా ఎన్నికైనారు. వీరు కొంతకాలం మంత్రి పదవిని కూడా నిర్వహించారు. తమ నియోజకవర్గం అభివృద్ధి కొరకు చాలా పాటుపడ్డారు.

శ్రీమతి మాగంటి వరలక్ష్మి గారు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ 1996, అక్టోబర్ 30వ తేదీన మరణించారు. వీరి వయస్సు 53 సం.లు.

2. ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ మొక్కపాటి వెంకటేశ్వరరావు గారి మరణం పట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు.

శ్రీ మొక్కపాటి వెంకటేశ్వరరావు గారు 1978–83 మరియు 1989–94 సం.లలో నందిగామ నియోజకవర్గం శాసనసభ్యునిగా వున్నారు. వీరు డాక్టర్

ఎం. చెన్నారెడ్డి గారి మంత్రివర్గంలో 1989 వ సం.లో మార్కెటింగ్ మంత్రిగా, 1978వ సం.లో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా, సర్పంచిగా మరియు సమితి అధ్యక్షునిగా పలు పదవులు నిర్వహించారు.

శ్రీ మొక్కపాటి వెంకటేశ్వరరావు గారు గత కొద్ది కాలంగా గుండె జబ్బుతో బాధపడుతూ 1996, అక్టోబర్ 28వ తేదీన మరణించారు. వీరి వయస్సు 65 సం.లు.

3. ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ నీలం ఛార్లెస్ గారి మరణం పట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు.

శ్రీ నీలం ఛార్లెస్ గారు 1978 నుండి 1983 వ సం. వరకూ పశ్చిమ గోదావరి జిల్లా దెందులూరు నియోజకవర్గం నుండి శాసనసభకు ప్రాతినిధ్యం వహించారు. వీరు డా. చెన్నారెడ్డి గారి మంత్రివర్గంలో పార్లమెంటరీ సెక్రటరీగా పని చేశారు. తమ నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడ్డారు.

వీరు 1996, అక్టోబర్ 20 వ తేదీన మరణించారు. వీరు వయస్సు 54 సం.లు.

4. ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ జి.ఈశ్వర్ గారి మరణం పట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు.

శ్రీ జి. ఈశ్వర్ గారు 1972–78 మరియు 1978–83 వ సంవత్సరాలలో మేడారం నియోజకవర్గం శాసనసభ్యునిగా వున్నారు. వీరు రాష్ట్రంలో అనేక కార్మిక సంఘాలకు అధ్యక్షునిగా పని చేశారు. తమ నియోజకవర్గం అభివృద్ధి కొరకై పాటుపడ్డారు. వీరు 1996, డిసెంబర్ 2 వ తేదీన మరణించారు. వీరి వయస్సు 58 సం.లు.

5. ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ.జి. కోటయ్య గారి మరణం పట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు.

శ్రీ జి. కోటయ్య గారు 1972వ సం.లో చీరాల నియోజకవర్గం నుండి శాసనసభ్యునిగా ఎన్నికైనారు. వీరు స్వాతంత్ర్య సమరయోధులు. తమ నియోజకవర్గం ప్రజలకు పెక్కు సేవలందించారు. వారి యొక్క అభివృద్ధికై కృషి చేశారు. వీరు 1996 నవంబరు నెలలో మరణించారు. వీరి వయస్సు 82 సం.లు.

6. ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ జి. గోపాలరెడ్డి మరణం పట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు.

శ్రీ జి. గోపాలరెడ్డి గారు 1967 వ సం.లో జరిగిన ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి శాసనసభ్యునిగా ఎన్నికైనారు. వీరు జిల్లా పరిషత్ మరియు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్‌గా రెండుసార్లు సమితి అధ్యక్షునిగా పలు పదవులు నిర్వహించారు. జిల్లా రాజకీయాలలో ప్రముఖ వ్యక్తిగా వెలుగొందారు. వీరు 1996 నవంబరు 28వ తేదీన గుండెపోటుతో మరణించారు. వీరి వయస్సు 72 సం.లు.

7. ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి కనకరత్నమ్మ గారి మరణం పట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు.

శ్రీమతి కనకరత్నమ్మ గారు 1957వ సం.లో నర్సంపేట నియోజకవర్గం నుండి శాసనసభ్యురాలిగా ఎన్నికైనారు. 1968 మరియు 1974 సం.లలో ఎం.ఎల్.సి.గా పనిచేశారు. వీరు స్వాతంత్ర్య సమరయోధురాలు, గాంధేయవాది, సంఘ సేవకురాలిగా ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. తెలంగాణా సాయుధపోరాటంలో కూడా పాల్గొన్నారు. మహిళా సమస్యల పరిష్కారానికి సమాజంలో నెలకొన్ని దురాచారాలను రూపుమాపేందుకు ఎంతో కృషి చేశారు.

వీరు గుండెపోటుతో 1996 నవంబరు 27 వ తేదీన మరణించారు. వీరి వయస్సు 80 సం.లు.

8. హైదరాబాద్ రాష్ట్ర మాజీ శాసనసభ్యులు శ్రీ జగన్నాధరావు చంద్రికి గారి మరణం పట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు.

శ్రీ జగన్నాధరావు చంద్రికి గారు 1952వ సం.లో హైదరాబాద్ రాష్ట్ర శాసన సభ్యునిగా ఎన్నికై మంత్రి పదవిని నిర్వహించారు. వీరు 1967 వ సం.లో కర్ణాటక లోని రాయచూరు నుంచి లోక్‌సభకు ఎన్నికైనారు. మరియు 1962–63 సం.లో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేశారు. శాసనసభలో మరియు లోక్‌సభ చర్చలలో చురుకుగా పాల్గొనేవారు.

వీరు 1996 అక్టోబర్ 24 వ తేదీన మరణించారు. వీరి వయస్సు 80 సం.లు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని రెండు నిముషాల పాటు మౌనం పాటించుదాం.

(సభ్యులందరూ లేచి రెండు నిముషాల పాటు మౌనం పాటించారు.)

**Mr. Speaker:-** Paper to be laid on the Table is deemed to have been laid.

## సభా సమక్షములో ఉంచిన పత్రము

**Ref-** A.P. Technology Services Limited - Annual Report for the year of 1994-95.

* * *

Copy of the Annual Report of A.P. Technology Services Limited for the year 1994-95 as required under Section 619(A) (36) of the Companies Act, 1956.

## రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: "(1) 16-12-96 న హైదరాబాద్ పాతనగరంలో జరిగిన పోలీసు కాల్పుల గురించి"

11.00 ఉ. **Sri Mohd. Amanullah Khan:-** Sir, the Chief Minister is not in the House. The Home Minister is also not in the House.

**Mr. Speaker:-** They are coming. Please you start the discussion. They will come. You start your speech. The Home Minister has come. (At this stage Sri A. Madhava Reddy entered the House).

**Sri Mohd. Amanullah Khan:-** Sir, The Chief Minister has given the written reply. The reply was given by the Chief Minister only, Sir.

**Mr. Speaker:-** You please start your discussion. The subject is allotted to the Home Minister.

**Sri Mohd. Amanullah Khan:-** Sir, in the reply sent, only one name was mentioned. The other names were not mentioned. సార్ 6వ తేదీ డిసెంబరు నాడు జరిగిన పోలీసు ఫైరింగు విషయంమీద 26 మంది సభ్యులు నోటీసు ఇచ్చారు. కేవలం ఒక్క పేరు మెన్షన్ చేసిన తరువాత 'అండ్ అదర్స్' అని రావాలి. అసలు ఈ ఇష్యూ ముందు మేమే మూవ్ చేశాము. ఇది ఇట్లాగే ప్రెస్‌కు వెళితే ఎట్లా?

**Mr Speaker:-** In our list all the names are there. I have seen it. I will ask the Government to add. The notice has been given by others also. I will see that it is corrected as "other members including several members and almost all from other parties". I will ask the Government to correct it.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:- అధ్యక్షా! డిసెంబరు 6వ తేదీ మేము బ్లాక్‌డేగా పాటిస్తున్నాము. ఎందుకంటే ఆ రోజు బాబ్రీమసీదు డిమాలిషన్ జరిగింది. కాబట్టి, గత నాలుగు సంవత్సరాలుగా కూడా ఆ రోజును బ్లాక్‌డేగా భావించి నిరసన ప్రదర్శన చేస్తున్నాము. డిసెంబరు 6వ తేదీ బాబ్రీమసీదు డిమాలిషన్ డే అని గవర్నమెంట్ రిప్లయి కూడా "for the last four years, Babri Maszid Demolition day - M.B.T. and other muslim organisations observed bundh" అన్నది నూరుశాతం కరక్టే. మేము బంద్‌గురించి పిలుపు ఇచ్చాము. కేవలం పాతనగరంలోనే కాక రాష్ట్రం మొత్తం పిలుపు ఇవ్వడం జరిగింది. బంద్ కూడా మూడువంతులు జయప్రదం అయింది. పోయిన మూడు సంవత్సరాల నుండీ బంద్ పాటిస్తున్నా ఎటువంటి గొడవలు జరగలేదు. ఇది ఒక కులానికి సంబంధించింది కాదు, మతానికి సంబంధించింది కాదు. Bundh was observed not only in Old City but throughout the State - without caste or creed, openly Hindu brothers also observed bundh in old and new city. They have observed it. కానీ దానికీ దీనికీ సంబంధం పెట్టి ర్యాలీ కంట్రోల్ కాలేదని చెబుతున్నారు. కంట్రోల్ కాకుంటే మక్కామసీదు దగ్గరే మీరు ర్యాలీని డిస్పర్స్ చేస్తే బాగుండేది. అక్కడ బందోబస్తు కూడా చాలా ఎక్కువే ఉంది. గత ఒక నెలనుండీ మేము అది మా హక్కు కాబట్టి బాబ్రీ మసీదు అదే స్థలంలో కట్టాలని పబ్లిక్ మీటింగ్స్‌లో చెబుతూనే వున్నాము. ర్యాలీలో కూడా 15 వేల మందికంటే ఎక్కువే వచ్చారు. ముందుగా ఎటువంటి లాఠీచార్జి, గ్యాస్ షెల్ చేయకుండా డైరెక్టుగా ఫైరింగ్ చేయవలసిన అవసరం ఏమిటి? దీనిని ఒకేసారి సీరియస్‌గా ఎందుకు తీసుకొన్నారు? ప్రొసెషన్ వెళ్లేప్పుడు పర్మిషన్ లేకుండా వెళ్లారు; అక్కడ సరైన కంట్రోలు కూడా లేదని చెబుతున్నారు. కంట్రోల్ లేకపోతే ఎందుకు డిస్పర్స్ చేయలేదు? మీ రిప్లయి చూచినప్పుడు కొన్ని సత్యదూరమయిన మాటలు వున్నాయి. ప్రొసెషన్ ఎవరినీ డిస్టర్బ్ చేయలేదు. మదీనా బిల్డింగ్ దగ్గరకు వచ్చేప్పటికి రాళ్లు విసిరారు అని పోలీసు ఫైరింగ్ స్టార్ట్ చేశారు. ఒక్కసారి మీరు మదీనా బిల్డింగ్ వద్దకు వెళ్లి చూడండి అది చాలా పోష్ బజారు. అక్కడకు రాళ్లు ఏ విధంగా వస్తాయి? ఎక్కడ నుండి తెచ్చారు? జేబులలో తెచ్చారా? వెంట తెచ్చారా అనేది ఎందుకు చూడలేదు? ఈ విషయాలన్నీ తెలుసుకొనేందుకు తమరు ఆ ప్రొసెషన్‌కు సంబంధించిన వీడియోగ్రాఫ్‌ను తెప్పించుకొని చూడవలసిందిగా కోరుతున్నాను. ఎటువంటి వార్నింగ్ ఇవ్వకుండా ఫైరింగ్ స్టార్ట్ చేశారు. హతుడు అహమ్మద్ అసదుల్లా షాపు బంద్‌చేసి స్కూటర్‌మీద వెళుతుంటే అతనిపై ఫైరింగ్ చేయడం జరిగింది.

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు).

11.10 ఉ. లాఠీచార్జి చేయలేదు. గ్యాస్‌షెల్ వేయలేదు. ఫైరింగ్ ఆర్డర్ ఎవరు ఇచ్చారు? సార్, ఎవరూ నోట్ చేసుకోకపోతే ఎట్లా? వినకపోతే జవాబు ఎట్లా వస్తుంది? ఫైరింగ్ ఆర్డర్ పోలీసు కమీషనర్ ఇచ్చారా? లేక డి.సి.పి. గానీ, మెజిస్ట్రేట్‌గానీ, జిల్లా కలెక్టరుగానీ ఈ ఆర్డరు ఇచ్చారా? దౌర్జన్యం జరుగుతుంటే ఫైరింగ్ చేయవలసి వస్తే శరీరం క్రింది భాగంలో చేస్తారుగానీ ఆయనకు బుల్లెట్ గుండెమీద తగిలింది. ఫైరింగులో పడిపోయిన వారిని వచ్చి కొట్టారు కూడా. లేకపోతే బ్రతికివుండే వాడేమో. కొట్టి ఫైరింగ్ చేశారు. ఇక్కడ మీ సమాధానంలో 'హర్ట్' అని చెప్పారు. అసలు మీరు అక్కడే ఎందుకు డిస్పర్స్ చేయలేదు? ఒక మాబ్ పోయింది. ఆ మాబ్ ఎవరు? ఎట్లా పోయింది? దివాన్ దేవిడిలోకి పోయి డేమేజ్ చేశారు. 85 శాతం ముస్లిం కేస్ట్ ఉంది. ముస్లింల షాపులున్నాయి. సి.ఎం. గారిని వచ్చి చూడమనండి, హోం మినిష్టర్‌గారిని వచ్చి చూడమనండి, స్పీకరుగారూ, మీరు కూడా వచ్చి చూడండి. ముస్లిం ప్రాపర్టీ డేమేజ్ అయ్యాయి.

ఇక్కడ జవాబులో ఎట్లా వస్తుందంటే, హిందూ, ముస్లిం మత విద్వేషాలని చెప్పారు. అది హిందూ ముస్లిం మత విద్వేషాలు కానేకాదు. సెంట్రల్ గవర్నమెంటు మేము ఆజిటేట్ చేస్తే సపోర్టు చేసింది. ఈ గవర్నమెంటు కూడా సపోర్ట్ చేసింది. ఈ గవర్నమెంటు మైనారిటీ సెల్ కూడా బంద్ అబ్‌జర్వ్ చేసింది. బషీరుద్దీన్ బాబూఖాన్, వక్ఫ్ బోర్డు ఛైర్మన్ కూడా బహిరంగ సభకు వెళ్లారు. తెలుగుదేశం గవర్నమెంటు బంద్ కావాలని చెప్పారు. ముఖ్యమంత్రి పేరు వచ్చింది. నేషనల్ ఫ్రంట్ క్రింద ఉన్న పార్టీలన్నీ కూడా చెప్పాయి. ఒకసారి గవర్నమెంటు సపోర్టు చేస్తుంది. బాబ్రీమసీదు అక్కడే ఉండాలని తెలుగుదేశం పార్టీ పాలసీ కూడా ఉంది. మైనారిటీల వెనుక ఉంటామని అన్నారు. గవర్నమెంటు నుంచి పోటీ లేనేలేదు. ఇంక ముస్లింలు ఎందుకు చేస్తారు? బాబ్రీ మసీదు ర్యాలీ గురించి అప్లై చేశారు. జవాబు ఏమిచ్చారంటే, పర్మిషన్ ఇవ్వలేదని. పర్మిషను ఇవ్వలేదంటే ఆ రోజు 'ఫ్రైడే' ఉంది. అక్కడనుంచి ఎందుకు డిస్పర్స్ చేయలేదు? ర్యాలీలో ఉన్నవారి పేర్లు కూడా వచ్చాయి. ప్రెస్ కాన్ఫరెన్సులో సి.ఎం. గారు చెప్పారు, ఎం.బి.టి. వారు బాధ్యులని. ఎక్కడైనా ఎం.బి.టి. వారి గురించే చెప్పారు. ఎం.బి.టి. వారినే అరెస్టు చేస్తున్నారు. మా పార్టీ కార్యకర్తలను, మా పార్టీ సోదరులను మూడు రోజులనుంచి అరెస్టు చేస్తున్నారు. దేని గురించి పోలీసు ఫైరింగు అయింది? పోలీసు ఫైరింగు అవసరం ఎందుకు వచ్చింది?

ఈ నమాజ్ పూర్తి కాలేదు. 2 నుంచి 300 మంది ర్యాలీకి ముందే వెళ్లి స్టోన్ పెల్టింగ్ ఎట్లా చేస్తారు? ఒక గ్రూపుని కొందరు మెయిన్‌టెయిన్ చేసి, పోలీసుతో కాల్యూడ్ అయి ఇంత పెద్ద గొడవ చేశారు. వచ్చే సంవత్సరంనుండి బాబ్రీమసీదు ర్యాలీ బంద్ చేయించాలని ఒక కాన్‌స్పిరసీ జరిగింది. కాన్‌స్పిరసీలో

ఎవరున్నారో వారు రావాలి. పోలీసు కాల్బ్యూడ్ అయితే వారు కూడా రావాలి. ఎందుకు ఫైరింగు అయింది? ఫైరింగు చేస్తే, లోయర్ బాడీకి ఎందుకు చేయలేదు? చనిపోయిన వారందరూ......

(బెల్)

మీరు మళ్లీ ఈ విధంగా డిస్టర్బ్ చేస్తే ఎట్లా? నేను చెప్పేది పూర్తిగా వినండి. ఫైరింగు ఎందుకు అయింది? ఏమి అవసరం వచ్చింది ఫైరింగు చేయడానికి? గవర్నమెంటుతో పోటీలేదు. వారు సపోర్టు చేస్తున్నారు. పోలీసులతో సమస్యలేదు. మరి ఎవరు కాల్బ్యూడ్ అయ్యారు? పాపం, చనిపోయిన వారికి న్యాయం జరగాలంటే, దోషులను పట్టుకోవాలంటే, మీరు జుడిషియల్ ఎంక్వైరీ హైకోర్టు సిటింగ్ జడ్జితో జరిపించండి. మీరు చిన్న చిన్న వాటికి జుడిషియల్ ఎంక్వైరీ ఎనౌన్స్ చేస్తారు. మీరు ఆర్.డి.ఓ.తో ఎంక్వైరీ వేయిస్తే కమీషనర్, ఎ.సి.పి., డి.సి.పి., లాంటి పెద్ద స్థాయిలో ఉన్న ఆఫీసర్లను ఏ విధంగా ఎంక్వైరీ చేయగలరు? అందుచేత కనీసం రిటైర్డ్ హైకోర్టు జడ్జితో జుడిషియల్ ఎంక్వైరీ చేయించండి. అసలు ఈ ఫైరింగు ఎందుకు అయింది, ఫైరింగు ఎవరు స్టార్టు చేశారు. ఆ ట్రాఫిక్ ఎస్.ఐ. ఎందుకు ఫైరింగు స్టార్ట్ చేశారు, ఎవరి ఆర్డర్ మీద ఫైరింగు స్టార్ట్ చేశారు, ఇవన్నీ కూడా బయటపడతాయి. అక్కడ ఎ.పి.ఎస్.పి. వారిని పెట్టారు. మోర్ దెన్ 500 రౌండ్స్ ఫైర్ చేశారు. అంత పెద్ద రివల్యూషన్ ఏమొచ్చింది? నేను న్యూ సిటీకి వెళ్లినపుడు ఓల్డ్ సిటీలో గొడవ జరుగుతోందని నాకు ఇన్‌ఫర్మేషను వచ్చింది. నేను బంద్ ఆపుచేయించడానికి వెళ్లాను. ఎం.బి.టి.కి, ర్యాలీకి సంబంధంలేదు. ఎం.బి.టి. వారు మోరల్ సపోర్ట్ ఇచ్చాము. కాని ప్రెస్ కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రిగారు, కమీషనర్‌గారు ఎం.బి.టి. వారే అంతా చేశారని చెబుతున్నారు. సిస్టర్ ఆర్గనైజేషన్స్ వారు చేశారని చెబుతున్నారు. దారుషఫాలో పెద్ద గొడవ జరుగుతోంది, పోలీసు ఫైరింగు జరుగుతోంది. అక్కడ టాస్క్‌ఫోర్సు వారున్నారు. రత్నారెడ్డిగారు ఇన్‌ఛార్జ్ డి.సి.పి.గా ఉన్నారు. నేను అక్కడ మైకు తీసుకుని, వారు బహిరంగసభ చేస్తూ ఉంటే, డిస్పర్స్ అయిపోండి, ఈ పోలీసులూ వద్దు, ఏమీ వద్దు, స్టేట్ గవర్నమెంటు సపోర్టు చేస్తోంది అని చెబితే, ఈ లోపలే ఎవరో దీనిని పెద్ద గొడవ చేయాలని స్టోన్ పెల్టింగ్ చేశారు. నేనే వారి వద్దకు పోయి ఆపు చేశాను. పోలీసు వారిని ఫైరింగు చేయవద్దని చెప్పాను. అప్పటికే వారు ఫైరింగ్ చేశారు. నా ముందరే అతనికి బులెట్ తగిలింది. ఇది దారుషఫా మునిసిపల్ ఆఫీసు దగ్గర జరిగింది. ఇది జరిగిన తరువాత పోలీసులు విచారించి, అమానుల్లాఖాన్ గారూ అక్కడకు పోయి చూడండని అంటే నేను అక్కడకు వెళ్లి వారిని కంట్రోల్ చేస్తే, వారిమీద మీరు కేసులు పెడితే ఎట్లా?

(బెల్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇంకా బిజినెస్ ఉంది. తొందరగా కంప్లీట్ చేయండి. రిలవెంట్‌గా మీకు కావలసింది చెప్పారు కదా?

11.20 ఉ. శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:- ఇంత పెద్ద ఘర్షణ జరిగిన తరువాత సి.ఎం.గారు వచ్చి చూడలేదు. ఇది మతకల్లోలాల వల్ల జరిగిందని చెబితే చెడ్డపేరు వస్తుందని నేను పర్సనల్‌గా పోయి సి.ఎం. గారిని కలిసి చెబితే, దీంట్లోకి నేను రానని చెప్పారు. పోలీసువారికి ఈ విధంగా పర్మిషను ఇవ్వవలసిన అవసరమేమొచ్చింది? అంత పెద్ద విషయమేముంది? మీరు ఎందుకు బులెట్ దెబ్బలు తగిలినవారిని వచ్చి చూడలేదు? వారి ఆఫీసుకు పోయాను, ఇంటికి పోయాను. హరిజనులు, గిరిజనులు మీద దౌర్జన్యం జరిగితే లక్షల రూపాయలు ఇస్తారు. అందుకు నేను అడ్డం పడడంలేదు. అది మంచిదే. కాని ఇప్పుడు ముస్లింల మీద ఫైరింగు చేశారు. పైగా 3 రోజులనుంచి అరెస్టు చేస్తున్నారు. సిటీలో ఏమయినాకాని అమానుల్లాఖాన్, ఆయన కొడుకులు చేశారని అంటారు. మా ఇంటి చుట్టుప్రక్కల పోలీసువారు వచ్చి మా ఇంటిని రైడ్ చేశారు. మీ అబ్బాయిలు కావాలి, మీ పెద్ద అబ్బాయి కావాలి అన్నారు. గణేష్ నిమజ్జనం జరిగినా నా ఇంటిమీదకు వస్తారు. 20 సంవత్సరాల నుండి యం.ఎల్.ఏ. గా నేను చేస్తున్నాను. నన్ను రౌడీగా ట్రీట్‌చేశారు. ఏ.పి.ఎస్.పి. వారు లాఠీ ఛార్జ్ చేసి నా జీపును ధ్వంసం చేశారు. నా కార్‌ని అటాక్ చేశారు. నన్ను కొట్టారు. ఇవి చెప్పడానికి నాకు సిగ్గుగా ఉంది. డి.సి.పి. గారు వచ్చి ఆపారు. ఏ.పి.ఎస్.పి. వారికి మీరు ఎవరో తెలియదు అన్నారు. నా జీపు అద్దాలు పగిలిపోయాయి. నా జీపు నాశనం అయ్యింది. నాకు దెబ్బలు తగిలాయి. అహమ్మద్ అసదుల్లా ప్రాణాలు పోతే కనీసం రు.2.00 లక్షలు ముఖ్యమంత్రిగారు అనౌన్స్ చేయాలి. చనిపోయిన అతనికి 29 సంవత్సరాలు. చిన్న చిన్న పిల్లలు ఉన్నారు. తమ్ముడు ఉంటే అతనికి ఎంప్లాయిమెంట్ ఇవ్వమనండి. అడిగితే కేసు బుక్‌చేస్తామని అన్నారు. బులెట్ తగిలితే క్షమించాలా? ఆయన కుటుంబానికి డబ్బులు చెల్లించాలి. కేసును బుక్ చేస్తామంటే అది అన్యాయం. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మైనారిటీ అంటే ప్రేమ ఉంటే ఈ పోలీసుల వెనక ఎవరు ఉన్నారో, ఎవరు చేశారో అనేది చూడమనండి. ఇది బయటకు రావాలంటే సిట్టింగ్ జడ్జ్‌తో ఎంక్వైరీ చేయించమనండి. మామూలు ఎంక్వైరీ కాదు. మాటి మాటికి చెప్పడం ఏమిటి? ధైర్యం ఉంటే సిట్టింగ్ జడ్జితో జ్యుడీషియల్ ఎంక్వైరీ చేయించమనండి.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, నేను మాట్లాడను. చిన్న సజెషన్. బ్లాక్‌డేని వ్యతిరేకించడానికి వారికి అధికారం ఉంది..... గౌరవసభ్యులు అమానుల్లాఖాన్ ప్రసంగాన్ని ప్రారంభించేటప్పుడు బ్లాక్‌డే సెలబ్రేషన్స్ అని అన్నారు. అది ఉపసంహరించుకోమని చెప్పండి.

**Sri Asaduddin Owaisi (Charminar):-** Mr. Speaker, Sir, on 6th December, 1992, the Babri Maszid was demolished by the so called Kar Sevaks of BJP, VHP and Bajrang Dal. After that India has witnessed the worst riots it has never seen after Independence. On 6th December, 1996 a bandh was called by the Babri Maszid Action Committee.......

**శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:-** అధ్యక్షా, మాది ఒక రిక్వెస్ట్. ఇప్పుడు డిసెంబర్ 6వ తేదీ సంఘటన గురించి మాట్లాడమనండి. కాని బాబ్రీమసీద్ హిస్టరీ గురించి వారు చెబుతున్నారు..... History of that incident may kindly be deleted. That is not the subject matter. We are discussing about a particular incident. మొత్తం హిస్టరీ చెప్పడం అనేది వెరీ బ్యాడ్.

(అంతరాయం)

**శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:-** రికార్డ్‌లో వచ్చింది..... చూసి తొలగించండి.

(Interruptions from CPI-and CPM Members)

**Sri Ch. Vidyasagar Rao:-** Sir, it may be a historical issue for CPI and CPM and other secularist friends, but that is not the issue.

**Sri Asaduddin Owaisi:-** Sir, in 1528 Mir Baqua built the Babri Maszid. There was no mention of Ayodhya.

**Sri Ch. Vidyasagar Rao:-** Sir, let us confine to the subject. Let us condemn the incident.

**Sri Asaduddin Owaisi:-** It was a mosque and the mosque was built no matter what these people try to do. The secularism and democracy in India are under test now. The muslims are awaiting the decision of Allahabad High Court. I request the Hon. Chief Minister, who is also the Convenor of the United Front Steering Committee, to see that the case goes on daily basis.

(Interruption by Sri Ch. Vidyasagar Rao)

I am coming to the facts. On 6th December, a bandh was organised and a rally was taken out.

**Sri Ch. Vidyasagar Rao:-** Sir, I request you to allow me to go on record. My submission is, they can talk about the incident on

6th December, but they are talking about the Babri Maszid. It is a disputed structure. It is not Babri Maszid. This is very bad.

**Sri Asaduddin Owaisi:-** It is a mosque. That is why they have lost the elections.

**Sri Ch. Vidyasagar Rao:-** Sir, it is only the BJP which said that the Maszid should be constructed.

**Sri Asaduddin Owaisi:-** Sir, I am coming to the facts and the Babri Maszid will not leave those people who have demolished it and that is why, the people who have demolished the Babri Masjid were thrown out of power within 13 days. They could not form Government in Uttar Pradesh. All the secular forces are at it.

**Sri Ch. Vidyasagar Rao:-** Where are you there?

(శ్రీ పి. రామస్వామి, శ్రీ బద్దం బాల్‌రెడ్డిగార్లు తమ స్థానాల్లో నిలబడి మాట్లాడసాగారు)

11.30 ఉ. **Sri Asaduddin Owaisi:-** That is why, the BJP lost in Secunderabad. That is why, the BJP was defeated in Hyderabad.

**శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:-** యు.పి.లో మేము ప్రభుత్వాన్ని ఏర్పరచుకుంటే, మీరు, వారు అందరూ కలసి ప్రయత్నం..... చేసుకుని ప్రెసిడెంట్ రూల్ పెట్టించుకున్నారు, ఇటీజ్ షేమ్‌ఫుల్....

(అంతరాయం)

**Sri Asaduddin Owaisi:-** The Babri Masjid will not leave those people. The statement given by the Hon'ble Chief Minister regarding the occurrence of events on 6the December, 96 that the Government did not give permission shows that they are weak and meak. They have no control over the situation. Did the Government not have Intelligence reports? Did the Government not have reports from the Secret Branch of C.B., C.I.D. that some miscreants would be there to create trouble on 6th December? These reports are given. My submission is that the Government cannot run away by saying that the D.C.P. has not given permission and those people against the blatant violation of the Government orders or permission have taken out the

rally. This statement clearly shows that what co-ordination is there between the Government and the Police officials. I would like to bring this point to the notice of the Government. There is a lot of politics going on within the Police Department. There are three to four groups or at least two groups owing allegiance to the past Officers. The recent shake-up in the Police force did not have any impact on these groups. Now, they are trying to malign one character. My submission is that, without resorting to any lathi-charge, without resorting to any tear-gas shells the Police opened fire and it pains to note that in self-defence the Police opened fire. In the name of self-defence the Police has murdered one person viz., Sri Asadullah who was the sole bread winner of that family. They have been injured. Some of them sustained bullet wounds on the abdomen. If the Police version has to be believed that they fired in self-defence then how did they aim at the abdomen of the deceased? That person was going on motor-bike. You have vedio cassetes and you have photographs which clearly show that. They say that when the Police opened fire this man was running for safety. The second snap shows that he was lying on the ground. The situation became worse when the Police opened fire at Dar-ul-Shifa. At the Salar Jung bridge the properties were destroyed. I would like to know why did not the rowdy sheeters were rounded up before-hand? Why the Police have not taken action? Even a person having an I.Q. of 25% would not agree with your version that the deceased was in the procession. The Police authorities were repeatedly mistaken with regard to the death of Asadullah. Sri Asadullah was an innocent by-stander. Unfortunately, he had to go by that place. He was a businessman near Madina. Because of the Police firing he died on the spot. Sri Asadullah belonged to a poor Muslim family. Six months ago a gas cylinder was burst on him. Through you, I request the Government to give adequate compensation to the deceased. He was not in the procession. He was not a part and parcel of the violence. Another important point is opening of fire at Madina by the Police was well organised by a person, who till 6th December, 96 was connected with traffic police. He is S.I. of traffic police. He was posted at the sensitive area. On 6th December this S.I. Naganna ordered firing. Are

the people are responsible for what this S.I. has done? I demand that first of all, the S.I. Naganna should be suspended and charge-sheet for murder should be filed against him because he is responsible for the ordering of firing. Another unfortunate thing is that when these injured people were brought to the Hospital not a single doctor was there. The injured people were lying without medical aid like stray dogs. After we went there medicines were given. We demand thorough judicial enquiry. It is a well-planned conspiracy. We want to know the people who are behind this evil act. We would like to know who is the person who conspired this event. It is very unfortunate for the Muslims, as has been said by my predecessor, that being an MLA he was beaten up by the Police, his car was broken and his people were also beaten up. He should be respected. At the same time, if the MLA was involved in the incident, if he is responsible for any violent act he should be booked immediately. He should be brought to the law. Let them feel the fear of law. Let the people know. They should be made to understand that if we are people of higher political officer we should not be superior.

11.40
ఉ.

Till yesterday, every day the Police were surrounding 40 to 50 Muslim people who are innocent. The Police are arresting them. They have to show the facts and figures to the August House. Mr. Asaduddin who is Member of the Jameth-e-Islami was not in the procession. Why he was booked and remanded? There is no conclusive evidence against him. Yesterday the person was arrested. Jameth-e-Islami did not order for bandh. It is not part of the procession. Why are you arresting the innocent people? Through you, I request the Government that the innocent people should be identified immediately. Even if they are remanded, their names should be taken out from the F.I.R. because they have no role to play. Our Party has been alleged by the Hon'ble Member as responsible. Through you, I make a promise. You order for a judicial enquiry. Even if there is an iota of evidence against us, you book cases against us and send us to prison. The Chief Minister has right by said in his Press Conference as to who is responsible. What action you have taken

against them? The Chief Minister is interested in the development of the Old City. But the Chief Minister, in his Press Conference, said that Old City cannot be developed if there is no peace there. But, I would like to say that the development of the Old City and the peace and propsperity of the Old City are different. You cannot join the two things together. The first and foremost duty of the Government is to provide peaceful atmosphere and prosperity in the Old City. Let the Government identify the poor people. I demand that exgratia of Rs. 2.00 lakhs should be given and judicial enquiry should be ordered immediately. The enquiry by the RDO will not serve the purpose. Let the Government order judicial enquiry. They are saying that they have clear evidence to prove that some elements have joined the rally. Let the judicial enquiry be ordered. If the judicial enquiry is ordered then the whole thing will come out. This will not come out through the enquiry by the RDO. The facts will not come out. If judicial enquiry is ordered it will serve the purpose.

Lastly, I once again urge the Government to leave those innocent people who have nothing to do with the violence. The Police is responsible for their indiscriminating firing. The Police force is supposed to show some restraint in this sort of things. If you lose patience then, what is the difference between the Police and the layman? Naganna should be suspended immediately and charge of murder should be booked against him. I request that Rs. 2.00 lakhs should be given to the kith and kin of the victim because he belonged to a poor community. It is the responsibility of the Government. Another thing is that the Government should not rely on the information given to them. I am repeatedly saying that Sri Asadullah was not participant in the procession. I request the Government to immediately announce the ex-gratia of Rs. 2.00 lakhs. I also request the Government that judicial enquiry should be ordered immediately.

శ్రీ ఎం.ఎ. గపూార్: అధ్యక్షా, ఈ డిశంబరు 6వ తేదీనాడు జరిగిన దురదృష్టకరమైన సంఘటన మన ముఖ్యమంత్రిగారు యిచ్చిన సమాధానం ఒక వైరుధ్యాలపుట్ట. జరిగిన దానికి యిచ్చిన దానికీ వైరుధ్యం చాలా వుంది. గత నాలుగు సంవత్సరాలుగా ఈ డిసెంబరు అన్నది ముస్లిం ప్రజానీకం యొక్క

మనోభావాలను, ప్రజలను గాయపరచిన రోజు. ఆరోజు ప్రత్యేకించి శుక్రవారం రావడం గమనించవలసిన రోజు. నేను ప్రభుత్వానికి తెలిపేదేమంటే శుక్రవారం రోజు ముస్లింలు ప్రార్థనలకు గుమిగూడటం అన్నది సర్వసాధారణంగా అందరికీ తెలిసిన విషయమే. అయితే ఆనాడు ప్రార్థనలు చేసుకునేందుకు వాళ్ళు ప్రయత్నించారనీ, అనుమతి యివ్వలేదనీ అన్నారు. అయితే అనుమతి యివ్వని సందర్భంలో మహిళలతో సహా 15 వేల మంది అక్కడకు రావడం ఎలా జరిగిందని నేను అడుగుతున్నాను. మరి ఈ సమాధానంలో మాత్రం మహిళలతో సహా 15 వేల మంది అక్కడకు రావడం జరిగిందన్నారు. దీనికి ప్రభుత్వం సమాధానం యివ్వవలసిందిగా నేను కోరుతున్నాను. లేదూ ప్రభుత్వం అనుమతి ,యిచ్చి వుంటే -మీరు ఎందుకు తప్పించుకోజూస్తున్నారు? మీది పొరపాటని వాస్తవాన్ని సభముందు చెప్పాలి.

రెండో విషయం, మేము అనుమానం వచ్చి అడిగితే పోలీసులు పర్మిషను యిచ్చారని కొందరంటున్నారు. సరే పర్మిషను యిచ్చారు. మరి శుక్రవారం అయినప్పుడు తగిన ఏర్పాట్లు ఎందుకు చేయలేదు? ఆ ఏర్పాట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? గత సంవత్సరం కూడా ఘర్షణలు జరిగాయి. మరి పోలీసు యంత్రాగం తప్పకుండా తగు ఏర్పాట్లు చేయాల్సి వుంది. అది పూర్తిగా వైఫల్యం చెందిందని నేను తెలుపుతున్నాను. నా ప్రశ్నేమిటంటే అసలు ప్రదర్శనకు అనుమతి యిచ్చారా లేదా? పాత బస్తీలో జరిగే సంఘటనలలో ముస్లిం ప్రజానీకాన్ని రెచ్చగొట్టే విధంగా అక్కడి యంత్రాంగం పని చేస్తోంది. మీరు ట్రబుల్ క్రియేటర్స్ ఎవరు అన్నది ఎందుకు గుర్తించరు? సంఘ విద్రోహక శక్తులను ఎందుకు ఇంటరాగేట్ చేయరు? పోలీసు డిపార్టుమెంటు ఈ విషయాలను గుర్తించి వారిని ఎందుకు అరెస్టు చేయడంలేదో అర్థం కావడం లేదు. అలా వారిని గుర్తించి, ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లయితే ఈ దుస్సంఘటనను నివారించే అవకాశం వుండేది. ఈ విషయాన్ని నేను మా పార్టీ వైపు నుంచి పోలీసుల సంపూర్ణ వైఫల్యంగా భావిస్తున్నాను. వారు సమాధానంలో కాల్పులకు సంబంధించి చెపుతూ ముందుగా లాఠీచార్జీ చేయడం జరిగిందనీ, భాష్పవాయువును విడిచారనీ, ఆ తరువాత పరిస్థితిని అదుపు చేసేందుకు కాల్పులు జరపవలసి వచ్చిందని చెప్పారు. కానీ నిజానికి అలాంటి చర్యలేమీ అక్కడ తీసుకోబడలేదని, డైరెక్టుగా కాల్పులకు ఆదేశాలివ్వడం జరిగిందని పేపర్లలో వచ్చింది. పోలీసులపై ఈ ప్రభుత్వానికి కంట్రోలు లేదని తెలుస్తోంది. కంట్రోలు వున్నట్లయితే యిలా ఒక అమాయకుడు వారి దౌష్ట్యానికి బలయ్యేవాడుకాదు. మొగల్పురాలో జరిగిన సంఘటనలో పరీక్ష హాలులో వున్న పిల్లవాడికి సంబంధించిన కేసులో అతనిని పోలీసు స్టేషనుకు తీసుకుపోయి కాల్చిచంపారు. ,దానిపై వెంటనే జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేశారు. మరి ఈ సంఘటనలో 28 సంవత్సరాల అసదుల్లా మరణించాడు. అతను ఈ మధ్యనే సౌదీనుంచి యిక్కడికి వచ్చాడు. చిన్న దుకాణం పెట్టుకుని వ్యాపారం చేసుకుని

కుటుంబాన్ని పోషిస్తున్నారు. దుకాణం మూసి, మోటారు వెహికల్‌పై ఇంటికి వెళుతున్న అతనికి ఈ సంఘటనతో ఎటువంటి సంబంధంలేదు, అనూయకుడు, ప్రాణాలు కోల్పోయాడు. ముస్లింలంతా ఆనాడు మౌనంగా తమ నిరసన తెలుపుతూ, దుకాణాలను తెరవకుండా బంద్ పాటించాలనుకున్నారు. అలాగే అతనుకూడా తన దుకాణాన్ని మూసి ఇంటికి వెళుతున్నాడు. పోలీసులు గురి చూసి అతనిని కాల్చడం అత్యంత హేయమైన సంఘటన. నగర పోలీసు కమీషనరు వీడియోచూసి సంఘటనకు పాల్పడిన వారినందరిని అరెస్టు చేస్తా మన్నారు? మరి ఇప్పటికి ఎంత మందిని అరెస్టు చేశారో చెప్పండి? బయట నుండి చాలా అర్గనైజేషన్స్‌వారు చూస్తూనే వున్నారు. మహిళా కానిస్టేబుల్స్ వుండవలసినచోట్ల మహిళలు వుండటంలేదు, మగ పోలీసులే ఆడవారిని కూడా తీసుకువస్తున్నారు. ఏదో కేసుతో సంబంధం వుందంటూ, అర్ధరాత్రి అపరాత్రి లేకుండా వీరు మహిళలను ఇండ్లకు వెళ్ళి నిద్రలు లేపి అరెస్టు చేయడం, ముసుగులుతీసి చూడటం, చాలా బాధాకరమైన విషయం. వరంగల్‌లో జరిగిన సంఘటన గూర్చి మీకు తెలుపనవసరం లేదు. పోలీసు డిపార్టుమెంటు వారు కాంగ్రెసు పార్టీకి చెందిన ఎం.పి.లను, ఎం.ఎల్.ఏలను కొట్టారు. మీరు వారిపై ఎంతమందిపై చర్యలు తీసుకున్నారు? ఈ విధంగా మీరు రెచ్చగొట్టే విధానాలను అవలంభించడం సమంజసమైన పద్ధతికాదు. టి.డి.పి. ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటుందని తమ సంక్షేమం చూస్తుందనీ, నిధులను ఇస్తుందనీ ఆశించారు. వారిలో ఆ ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయకండి. పోలీసు యంత్రాంగంపై తగు చర్యలు చేపట్టి వారికి మీయందు విశ్వాసాన్ని పెంచండి వెస్టు గోదావరి జిల్లాలో జరిగిన సంఘటనలో ఆ రోజు పోలీసు అధికారులను సస్పెండు చేశారు. ఇక్కడ ఇప్పుడు ఈ విషయం అసెంబ్లీలోకి రాకముందే తగు చర్య తీసుకుని వుంటే బాగుండేది. ప్రభుత్వం నుండి పొరపాటు జరిగింది. అమాయకుడైన వ్యక్తి మరణించాడు. అతని కుటుంబానికి రెండు లక్షల రూపాయల నష్టపరిహారం ప్రభుత్వం తరఫున ఇప్పించండి. జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయించండి.

11.50 ఉ. అధ్యక్షా, దీంట్లో పరస్పరమైన వాదనలు వస్తున్నాయి. మరి గౌరవ సభ్యులు ఒకరిమీద ఒకరు చెబుతున్నారు. గుండాలు దూరారని పోలీసులు ఒప్పుకొంటున్నారు. ఎం.ఎల్.ఏలు ఒప్పుకొంటున్నారు. గుండాలను ఎవరు ప్రొవొకేట్ చేశారు. ఎందుకంటే దేవాలయాలమీద దాడి జరిగితే అది మంచి పని కాదని మేము ఖండిస్తున్నాము. హిందూ-ముస్లిం భాయి, భాయి అనేటటువంటి వాతావరణం ఏర్పడినటువంటి పరిస్థితులలో మరల మత ఉద్రేకాలు రెచ్చగొట్టడంలో ఆ పని ఎవరు చేశారు అన్నది బయటకు రావాలి. దోషులను శిక్షించాలి. కాబట్టి సిట్టింగ్ జడ్జితో ఎంక్వయిరీ చేయాలని మా పార్టీ తరఫున డిమాండు చేస్తున్నాము.

శ్రీ వి. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, 6-12-96 నాడు జరిగిన ఫైరింగ్ సంఘటనలో ఒక నవయువకుడు మరణించడం జరిగింది. పాత పట్టణంలో

ఏమైన వేడుకలు వచ్చినప్పుడు హిందువుల వేడుకలు వచ్చినప్పుడు ముస్లింలు ముస్లింల వేడుకలు వచ్చినప్పుడు హిందువులు అరచేతిలో ప్రాణం పెట్టుకొని ఉంటారు. అటువంటి సమయాన 6-12-96 రోజున ఎంబిటి వాళ్ళు బంద్ పిలుపు ఇవ్వడం జరిగింది. ఊరేగింపు జరిగేటప్పుడు హింసాత్మక సంఘటనలు జరుగుతాయన్న సంగతి మనందరికి తెలుసు. దానికి పర్మిషన్ ఇవ్వలేదని డిసిపి గారు చెప్పడం జరిగినది. ఆ రోజు మధ్యాహ్నం 1-30 సమయమున 15 వేల మంది గుంపుగూడి ఊరేగింపు వెళ్ళడం దీనిని ఇంటలిజెన్సీ డిపార్టు మెంటు ముందుగా వూహించి తగిన జాగ్రత్తలు తీసుకొని వుండవలసింది. ఇక్కడ మంత్రిగారి స్టేటుమెంటులో చార్‌కమాన్ వద్ద దేవాలయం పైన రాళ్లు వేయడం జరిగిందని చెబుతున్నారు. అటువంటి ఊరేగింపుకు పర్మిషన్ ఇచ్చారా? ఇవ్వలేదా? మీరు ఎవరికి పర్మిషన్ ఇచ్చినా హిందువుల పండుగకు పర్మిషన్ ఇస్తే అక్కడవున్న ప్రార్థనా మందిరాలను రక్షించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి. అదే విధంగా ముస్లింలకు పర్మిషన్ ఇస్తే దేవాలయాలను రక్షించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి. ప్రభుత్వం ఇంటలిజెన్సీ డిపార్టుమెంటు గాలికి వదిలివేశారు, కాబట్టి ఇన్‌సిడెంటు కావడం జరిగింది. దీనివల్ల కొంతమందికి ఆస్థినష్టం, ప్రాణ నష్టం జరిగింది. ఇంటలిజెన్సు డిపార్టు మెంటుకు ఎందుకు తెలియలేదు. పోలీసు డిపార్టుమెంటు ఎందుకు తగిన చర్యలు తీసుకోలేదు. ఊరేగింపు పోయిన దారిపొడవున ఎందుకు రక్షణ కల్పించలేదు. దీనిని బట్టి చూస్తే ప్రభుత్వ మిషనరీ, పోలీసు డిపార్టుమెంటు పూర్తిగా ఫెయిల్ అయినదని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. అసలు కారకులు తప్పించుకొంటున్నారు, అమాయకులు ఎవరైతే ఉన్నారో వారు బలిపశువులై పోతూ ఉంటారు. అసదుల్లా అనే వ్యక్తి పోలీసు ఫైరింగులో చనిపోవడం జరిగింది. అతను దుబాయినుంచి వచ్చి చిన్న వ్యాపారం చేసుకొంటున్నాడు. ఈ మధ్యనే మా నియోజకవర్గంలో రాయదుర్గలోని ప్రార్థనా మందిరంలో చిన్న దొంగతనం జరిగితే కొంతమంది సభ్యులు పోయి అక్కడ ప్రజలను రెచ్చగొట్టే ఉపన్యాసం ఇవ్వడం జరిగింది. దానిగురించి పెద్ద ఇన్సిడెంటు జరిగింది. ఎవరైతే ప్రజలను రెచ్చగొట్టే ఉపన్యాసాలు చేస్తారో వారి మీద కఠిన చర్యలు తీసుకోండి. దీని వెనుక ఎవరు ఉన్నారో పోలీసు వారికి తెలుసు. మొట్టమొదట వారిని ఎందుకు అరెస్టు చేయలేదు. అని మీ ద్వారా మనవి చేస్తున్నాను. దీనికి ఎవరు కారకులో వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలి. హైకోర్టు సిటింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి. ఆ కుటుంబానికి వెంటనే రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేయాలి. పాత పట్టణంలో హిందువులు, ముస్లింలు ఆందోళన చెంది కొంతమంది ఇళ్ళు అమ్ముకొని కొత్త పట్టణానికి వచ్చివేస్తున్నారు. చాలా బాధాకరమైన పరిస్థితి ఉన్నది. అటువంటి బాధాకరమైనటువంటి పరిస్థితిని దూరం చేయాలంటే అక్కడవున్న ప్రజలకు నమ్మకం, విశ్వాసం కలుగచేయాలని మీద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాజధానిలో దురదృష్టకరమైన సంఘటనలు మత ఘర్షణలు జరగకుండా చూడవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం పైన ఉన్నది. ఎందుకంటే ప్రభుత్వం విఫలం అయితే పోలీసు వ్యవస్థ విఫలం అయితే దురదృష్టకరమైన సంఘటనలు, మత ఘర్షణలు జరుగుతావుంటాయి. భారత దేశంలో బాబ్రీ మసీదు కూల్చిన సందర్భంలో ముస్లింలు శాంతియుతంగా ప్రదర్శనలు, బహిరంగసభలు జరుపుకొన్నారు. ఈరోజు మసీదు కూల్చిన సందర్భంలో ఊరేగింపును మీరు అనుమతి ఇచ్చారా? ఇవ్వలేదా? మీరు అనుమతి ఇవ్వలేదని స్టేటుమెంటులో. వ్రాశారు. అనుమతి ఇవ్వకుండా 15 వేల మంది స్త్రీలు, పురుషులు ఊరేగింపు తీస్తావుంటే ఏ విధంగా మీరు ఎలోవ్ చేసారు, పోలీసు ఏమి చేస్తున్నది. సిబ్బంది ఏమిచేస్తున్నది అర్థం చేసుకోవలసిన అవసరం ఉన్నది. బహిరంగ సభకు అనుమతి ఇచ్చాం. ఊరేగింపుకు అనుమతి ఇచ్చారా? హోం మంత్రిగారు స్పష్టంగా చెప్పవలసి ఉంది. అనుమతి లేకుండా 15 వేల మంది చార్మినారు నుంచి మదీనా వరకు ఊరేగింపు ఎట్లా వచ్చింది? నాకు అనుమానం కలుగుతున్నది అనుమతి ఇచ్చారు. అనుమతి లేకపోతే ఈ దురదృష్టకరమైన సంఘటన జరిగేది కాదు. మీరు అనుమతి ఇవ్వలేదని దాటవేసే ప్రయత్నం చేశారు. ఇది సరైన పద్ధతి కాదు. ఊరేగింపు జరుగుతావుంటే పోలీసు వ్యవస్థ బందోబస్తూ ఏమి చేశారు. ఏమి చర్యలు తీసుకొన్నారు అనేది గుర్తుంచుకోవలసిన అవసరం ఉన్నది. చార్మినార్ నుంచి మదీనా వరకు ఊరేగింపు శాంతియుతంగా వచ్చింది కాని అక్కడ కొంతమంది సంఘ విద్రోహశక్తులు దీనిని. ఉపయోగించుకున్నట్లు ఇద్దరు శాసన సభ్యులు స్పష్టంగా చెప్పారు. అమానుల్లాఖాన్‌గారు నిర్వాణయుక్తంగా కార్యక్రమం చేయడం జరిగింది. కాని ప్రధానంగా సంఘ విద్రోహశక్తులు ప్రవేశించి ఈ కార్యక్రమం నిర్వహించారు. తరువాత రాళ్ళు వేయడం, పోలీసువాళ్ళకు గాయాలు తగలడం జరిగింది. బాష్పవాయువు ప్రయోగించారా, లేదా? అనేది స్పష్టంగా ఆలోచించాలి. భాష్పవాయువు ప్రయోగించినట్లయితే ఇంత దూరం వచ్చేది కాదు. అది ఉపయోగించకుండానే ఫైరింగ్ స్టార్టు చేశారని నేను అంటున్నాను.

12.00 మ.

ఫైరింగ్ చేయడంతో నలుగురికి గాయాలు తగిలాయి. అమాయకుడు అసదుల్లా ఖాన్ మరణించాడు. నేను వారి ఇంటికి వెళ్ళి తెలుసుకొన్నాను, అతను అమాయకుడు, ఒక షాప్ పెట్టుకొని బ్రతుకుతున్నాడు., ఆయన రోడ్డుమీద పోతుండగా ఫైరింగ్ జరిగి మరణించడం జరిగింది. ఫైరింగ్‌లో ఇంకో నలుగురికి గాయాలు తగిలాయి. ఉస్మానియా హాస్పిటల్‌కు వెళ్ళి వారిని చూశాను. ఉస్మానియా హాస్పిటల్‌లోని డాక్టర్లు వారిని మంచి చికిత్స చేశారు. ఒకతనికి కడుపులోంచి గోలీ దూసుకుపోతే ఆపరేషన్ చేసి గోలీని తీసివేశారు. నేను స్పష్టంగా చూశాను. వేరే వారికి కూడా శరీరంలోకి గోలీలు దూసుకుపోతే వాటిని తీసివేశారు. ఉస్మానియా హాస్పిటల్‌లోని డాక్టర్లు ఈ విధంగా చికిత్స జరిపి నలుగురి జీవితాలను కాపాడారు. అందుకు ఆ డాక్టర్లకు ధన్యవాదాలు అర్పించాలి.

అసలు పెద్ద ప్రొసెషన్ తీసినప్పుడు పోలీసు బందోబస్తు ఎందుకు చేయలేదు? అసలు పోలీసుల అనుమతి లేకుండానే అంత పెద్ద ప్రొసెషన్‌ను ఎట్లా తీశారు? అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుంది. అంతేకాక చాలా విచారకరమైన విషయం ఏమిటంటే దేవాలయాలపైన దాడులు చేయడం, అక్కడ మనుషులపై దాడి చేయడం– ఈ విధంగా చాలా హద్దుమీరిపోయింది. సంఘ విద్రోహశక్తులు ఆ ప్రాంతానికి వచ్చి దాడులు చేస్తుంటే పోలీసులు ఏమిచేశారని అడుగుతున్నాను. వేరే ప్రాంతం నుంచి అక్కడికి ఎట్లా వచ్చారు? సంఘ విద్రోహశక్తులను అరికట్టడంలో పోలీసు యంత్రాంగం సంపూర్ణంగా విఫలమైందని చెప్పకతప్పదు. కాబట్టి దీనిగురించి పూర్తిగా విచారించ వలసిన అవసరం ఉంది కాబట్టి హోం మినిస్టరుగారు న్యాయ విచారణకు ఒప్పుకోవాలి. దీనికి ఎవరు బాధ్యులో న్యాయ విచారణ జరిపిస్తేనే స్పష్టంగా బయటకు వస్తుంది. ఈ ప్రభుత్వ గౌరవం, ప్రతిష్ట కూడా కాపాడబడుతుంది కాబట్టి న్యాయవిచారణ జరిపించాలి. ఇక మరణించిన అసదుల్లా ఖాన్ కుటుంబానికి రెండు లక్షల రూపాయల నష్టపరిహారాన్ని చెల్లించాలి. ఎట్లాగూ మీరు లక్ష రూపాయలు ఇస్తున్నారు, అయితే ఆయన అమాయకుడు, ఆ కుటుంబానికి వేరే ఆధారం లేదు కాబట్టి రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని కోరుతున్నాను. ఇక ఆయన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలి. ఇవి మా ప్రధానమైన డిమాండ్లు. కాబట్టి ప్రభుత్వం ఈ డిమాండ్లను అంగీకరించాలని కోరుతున్నాను. ఇకపోతే తమ విధులను నిర్వర్తించడంలో విఫలమైన పోలీసు అధికారులపై కఠినమైన చర్యలు తీసుకొంటారని నేను ఆశిస్తున్నాను.

**శ్రీ బద్దం బాల్‌రెడ్డి:–** అధ్యక్షా, భారత దేశ చరిత్ర విషయంలో ఎం.ఐ.ఎం. శాసన సభ్యుడు చెప్పడం జరిగింది. ఒక విషయం మీ దృష్టికి తెస్తున్నాను. చరిత్రను గురించి నేను చెప్పదలచుకోలేదు కాని వారు చెప్పిన విషయాలకు సంబంధించి మాత్రం మీ దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉంది. ఈ దేశం పుణ్య భూమి, ఇక్కడ అయోధ్య అనే నగరం ఉంది, ఆరోజులలో అక్కడ రామ మందిర నిర్మాణం చేసిన దానికి కారణం ఉంది. రాముడు జన్మించిన పుణ్యస్థలమది, మర్యాద పురుషోత్తముడు జన్మించిన పుణ్యస్థలంలో రామ మందిరాన్ని కట్టిన విషయం మనందరికీ తెలుసు. అయితే ఈ దేశంపైన ఎంతోమంది దండయాత్రలు చేశారు. ఆ రోజులలో బాబర్ మన దేశంపై దండయాత్ర చేసినప్పుడు అక్కడ ఏదైతే రామ మందిరం ఉందో ఆ రామ మందిర పై భాగాన ఉన్న శిఖరాలను తొలగించి.....

(అంతరాయం)

(శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్, శ్రీ అసదుద్దీన్ ఓవైసీ, శ్రీ పి.రామయ్య, శ్రీ సి.హెచ్.విఠల్‌రెడ్డి, శ్రీ ఎం.ఎ.గఫూర్, శ్రీ ఎన్. నరసింహారెడ్డి నుంచి అభ్యంతరము).

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- నథింగ్ విల్ గో ఆన్ రికార్డ్, మీ ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఎట్లండీ?.......

شری اسدالدین اویسی: ۱۹۹۲ء میں بی جے پی والے ایودھیا کے پاس جتنے بھی چھوٹے چھوٹے منادر تھے سب یہی بی جے پی والے توڑ دیئے تھے ۔ یہ بھی بی جے پی والوں کا کارنامہ ہے خود چھوٹے چھوٹے منادر کو توڑ دیئے ہیں ۔

مسٹر ڈپٹی اسپیکر ۔ آپ بیٹھ جائیے ۔

శ్రీ బద్దం బాల్ రెడ్డి:- విదేశీయులు దండయాత్ర చేశారు, బాబర్ ఆక్రమించారు...

شری اسدالدین اویسی : یہ کہانی کے طور پر بول رہے ہیں ۔ ان لوگوں کے پاس کوئی حقائق نہیں ہے ۔

شری پی راما سوامی : بدم بال ریڈی صاحب کو ختم کرنے دیجئے ۔

شری محمد امان اللہ خان : ۸۰ فیصد نقصان مسلمانوں کا ہوا ہے ۔

مسٹر ڈپٹی اسپیکر : امان اللہ خان صاحب آپ بیٹھ جائیے ۔

شری محمد امان اللہ خان : یہ غیر ضروری باتیں کر رہے ہیں ۔ نقصان تو ہم لوگوں کا ہوا ہے یہاں پر مسلم اور ہندو کا کوئی سوال ہی نہیں ہے ۔

శ్రీ బద్దం బాల్ రెడ్డి: అధ్యక్షా! ఒక విషయం మాత్రం మీ దృష్టికి తెస్తాను. అసలు డిసెంబరు 6వ తారీఖున జరిగిన ఊరేగింపుకు పోలీసులు పర్మిషన్ ఇచ్చారా లేదా అని అడుగుతున్నాను. పోలీసుల పర్మిషన్ ఇచ్చారా లేదా అని అడుగుతున్నాను. పోలీసుల పర్మిషన్ లేకపోయినా పెద్ద ఊరేగింపు

జరిపి దేవాలయాలను ధ్వంసం చేస్తే దానికి ఎవరు కారకులు? రాళ్ళు వేశారు. చెప్పులు వేశారు. ప్రక్కనే ఉన్న శివాలయాన్ని కూడా ధ్వంసం చేశారు. 1979లో ఎక్కడో ఏదో జరిగితే ఇక్కడ శుక్రవారం రోజు భాగ్యలక్ష్మి దేవాలయాన్ని ధ్వంసం చేశారు. శివాలయాన్ని ధ్వంసం చేశారు. దేశంలో ప్రపంచంలో ఎక్కడ ఏ సంఘటన జరిగినప్పటికి ఇక్కడ ప్రతి శుక్రవారం ఏదో ఒక పని ప్రీప్లాన్‌గా చేస్తున్నారు. ప్లాన్‌గా చేశారని నేను అనడం కాదు. ఇక్కడి పోలీసు కమీషనర్ రామస్వామిగారే చెప్పారు. ఈ సంఘటనకు నెల రోజులు ముందునుంచే ప్లాన్ వేసినట్లు అనుమానంగా ఉందని పోలీసు కమీషనరే చెప్పారు. ప్రీప్లాన్ వేసిన వ్యక్తులు ఎవరని అడుగుతున్నాను. హైదరాబాదు పాత నగరంలోని వివిధ బస్తీలలో రెచ్చగొట్టే విధంగా ఉపన్యాసాలు ఇచ్చింది ఎవరు అని అడుగుతున్నాను. రెచ్చగొట్టే ఉపన్యాసాలు ఇచ్చిన వారిపై తీసుకొన్న చర్యలేమిటని అడుగుతున్నాను. ఊరేగింపుకు పోలీసు పర్మిషన్ ఇవ్వలేదని అన్నారు. అయినప్పటికీ ఊరేగింపు జరిపినప్పుడు పోలీసు బలగాన్ని ఎందుకు పెంచలేదని అడుగుతున్నాను. అసలు అక్కడ పోలీసు బలగం లేదు. అసలు అక్కడ రాళ్లు రువ్విన వారు ఎవరని అడుగుతున్నాను. అక్కడ రాళ్లు రువ్విన వారు ఎవరో వారిని అరెస్టు చేయమని యం.బి.టి. వారు చెపుతున్నారు. ఎం.ఐ.ఎం. వారు చెపుతున్నారు. ఎం.బి.టి. వారు ఈ ఊరేగింపులో పాల్గొనకున్నా బంద్ కాల్‌కు పిలుపు ఇచ్చి వారి ఆధిపత్యాన్ని చెలాయించుకోవాలని చూశారు. బాబ్రీమసీదు యాక్షన్ కమిటీవారు బ్లాక్ డే పాటించాలని చెప్పినా, ఎం.బి.టి. వారు బంద్ కాల్ ఇచ్చినా వారు ఈ ఊరేగింపులో పాల్గొనకున్నా వారి ఆధిపత్యాన్ని చెలాయించుకొనే ప్రయత్నం చేశారు. ఊరేగింపులో పాల్గొన్న ఈ సంఘటనకు పాల్పడ్డ సంఘ విద్రోహ శక్తులు ఎవరు? ప్రభుత్వం వారిపై ఎందుకు చర్య తీసుకోలేదని అడుగుతున్నాను.

12.10 మ. ఇస్లామిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ వారు యీ యొక్క అవకాశాన్ని ఉపయోగించుకుని యీ రకంగా దౌర్జన్యం చేశారు. వారిని ఎందుకు అరెస్టు చేయలేకపోతున్నారు. వారు ఏ రకంగా పని చేస్తున్నారని అడుగుచున్నాను.

(అంతరాయం)

**SRI ASADUDDIN OWAISI:-** Sir, I take objection to that point. That organisation has nothing to do with this incident. It may kindly be removed from the record.

**శ్రీ బద్దం బాల్‌రెడ్డి:-** జుడిషియల్ ఎంక్వయిరీ చేయమనండి తెలుస్తుంది. ప్రశాంతంగా జరిగే ఊరేగింపులపై రాళ్లు ఎవరు వేశారు? అమాయక ప్రజలు వస్తూ పోతుంటే వారి కార్లను ధ్వంసం చేశారు. పోలీసులపై ఎవరు దాడిచేశారు? ఆర్.టి.సి. బస్సులను ఎవరు ధ్వంసం చేశారు? ఎన్నో రకాలుగా దౌర్జన్యం చేస్తూ

స్వైరవిహారం చేశారు. 5 గంటలు చేశారు. అయినా పోలీసులు ప్రశాంతంగానే వున్నారు. కాని పోలీసులు చేసిన కాల్పుల విషయం ఖండించవచ్చు. అసదుల్లాఖాన్‌ను చంపిన దానికి ఖండించవచ్చు. అమాయకుడు బలి అయ్యాడు. 5 గంటలు స్వైర విహారం జరుగుతూ వుంటే, ఎవరు ఏమి చేశారు? పోలీసు పూర్తిగా విఫలం అయింది. ఇంటలిజెన్సు పూర్తిగా విఫలం అయింది. దివాన్ దేవిడిలో, చేతనగాడి మఠంలో శివాలయాన్ని ధ్వంసం చేశారు. ఇది ఎంతవరకు సమంజసం? ఇంట్లోంచి బయటకు లాగి కొట్టడం జరిగింది. వారికి పోలీసు రక్షణ లేదు. పోలీసులు గౌడ మఠాన్ని కూడా రక్షించలేక పోయారు. సాలార్జంగ్ వద్ద అమ్మవారి మందిరం ధ్వంసం చేయడం జరిగింది. అక్కడ కూడా వీరు ఏమీ రక్షించుకోలేక పోయారు. యూనిషియన్ బజారులో దుర్గా మందిరాన్ని ధ్వంసం చేశారు. దాన్ని కూడా రక్షించలేక పోయారు. జయరామ్ ప్రింటింగ్ ప్రెస్ వున్నది. దాన్ని కూడా ధ్వంసం చేశారు. మీరు ఏమి చేయలేదు. ఇక్కడ కూడా, దివాన్‌దేవిడి, పత్తర్‌గట్టి, మీరాలమండిలో మొత్తం దుకాణాలను అన్నిటిని లూటీ చేశారు. మహిళలపై అత్యాచారాలు చేయడం జరిగింది. చివరకు శనగలు; బూర్గులు అమ్ముకునే వారిని కూడా వదలలేదు. బూర్గులు అమ్ముకునేవాని శనగలు దోచుకుని, డబ్బు దోచుకుని, చితక బాదారు. ప్రాణాలు పోయే సందర్భాలలో బ్రతికి బయటపడ్డారు. యీరకంగా భీభత్సం నాలుగు, అయిదు గంటలు జరిగింది. దీనికి సమగ్ర విచారణ జరగాలి. రెండవది — ప్రతి శుక్రవారం ఎక్కడో జరిగిన సంఘటన దృష్టిలో పెట్టుకుని యీ పాత పట్టణాన్ని భీభత్సం చేయడం జరుగుతోంది. యీ పాతపట్నంలో హిందువులు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని భయభ్రాంతుల మధ్య బ్రతుకుతున్నారు. 1990-91 ఇన్‌సిడెంట్సు జరిగినప్పుడు కూడా ఒక ఏకసభ్య కమీషన్‌ను వేయడం జరిగింది. శ్రీ కె.వి. రమణాచారి గారి కమీషన్ వేస్తే అతను కొన్ని సూచనలు యివ్వడం జరిగింది. 1991లో యిచ్చిన సూచనలను యీ ప్రభుత్వం ఈరోజు వరకు కూడా అమలు చేయడంలేదు. పాతపట్నంలో హిందువులు వుండనవసరం లేదా అని అడుగుతున్నాను. దాన్ని పాకిస్తాన్ చేస్తామని సంఘ విద్రోహులను రెచ్చగొట్టే విధంగా ఉపన్యాసాలు చేస్తూ వుంటే, అదుపు చేయలేరా? అక్కడ హిందువులు బ్రతకడం చాలా కష్టంగా వున్నది. ప్రభుత్వం రక్షణ ఇవ్వడంలేదు.

(ఇంటరప్షన్)

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- హిందూ, ముస్లింల సమస్య ఎక్కడ వచ్చింది?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మందిరాలను ఎందుకు ధ్వంసం చేస్తున్నారు?

శ్రీ మహ్మద్ అమానుల్లా ఖాన్:- ఎవరు చేశారు?

(ఇంటరప్షన్స్)

శ్రీ బద్దం బాల్ రెడ్డి:- ప్రొసెషన్ పోతున్న సమయంలో కొంతమంది కొన్ని ఆస్తులపై దాడిచేసి ధ్వంసం చేయడం జరిగింది. ఎవరివి అయితే ప్రార్థనాస్థలాలు ఉన్నాయో వాటిని ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- నేను ఛాలెంజ్ చేస్తున్నాను. 85 పర్సెంట్ ముస్లింల ప్రాపర్టి ధ్వంసం జరిగింది. దివాన్ దేవిడిలో 80 శాతం ముస్లింల కార్లు వుండె.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- దయచేసి కూర్చోండి? .. మీరు కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ బద్దం బాల్ రెడ్డి:- పాత పట్టణాలన్ని రక్షించాలని కోరుచున్నాను. పాతపట్నం విషయంలో కె.వి. రమణాచారితో కమీషన్ వేశారు. ఆ రిపోర్టు పెట్టాలని, అమలు చేయాలని కోరుచున్నాను. పోలీసు బలగాన్ని పెంచాలి. జుడిషియల్ ఎంక్వయిరి చేయాలని చెపుతున్నాను. అసదుల్లాఖాన్ ఎవరు అయితే మరణించారో వారికి ఎక్స్‌గ్రేషియా యివ్వాలని కోరుచున్నాను. దుకాణాలను లూటీ చేశారు. ఆస్తి నష్టం కలిగింది. అమాయకులు హిందువులు, ముస్లిములు వారికి కూడా నష్టపరిహారం చెల్లించాలని చెపుతున్నాను. ఒకటి మాత్రం చెప్పుతున్నాను. హిందూ ముస్లింల సమగ్రత గురించి పాటుపడుతున్నాము. పాతపట్నంలో ఎన్నుకోబడ్డ ఎం.ఎల్.ఏ.ను. కాబట్టి మేము ఎప్పుడు కూడా యీ యొక్క హిందూ ముస్లింల ఫీలింగ్సుకు వ్యతిరేకం కాదు. ఎవరు అయితే బాధ్యులో వారిపై జుడిషియల్ ఎంక్వయిరి వేసి తప్పకుండా కఠినంగా శిక్షించాలని కోరుచున్నాను. ఒకటి మాత్రం – పూర్తిగా పోలీసు, ఇంటెలిజెన్సు ఫెయిల్ అయింది. ఊరేగింపుకు అనుమతి యివ్వకుండానే, లేకుండానే ఏరకంగా ఊరేగింపు కొనసాగించారు? ఎవరు బాధ్యులో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుచున్నాను.

శ్రీ సి. కృష్ణయాదవ్ (హిమాయత్‌నగర్):- ఆరు డిసెంబరున జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమని తెలియజేస్తున్నాను. ప్రజాస్వామ్య పద్ధతిలో సభలు నిర్వహించడం, సమావేశాలను నిర్వహించుకోవడం, బహిరంగ సభలు నిర్వహించుకోవడంలో ఎవరికి తప్పలేదు. ఆరవ తేదీన అనుమతికి లేకుండా చార్మినార్ నుండి మదీనావరకు ప్రొసెషన్ తీయడం, తద్వారా అక్కడ వుండే ప్రార్థనా స్థలాల మీద దాడులు చేయడం, ఆస్తులపై దాడులు చేయడం గురించి నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఏమతానికి చెందిన వారు అయినా ఇటువంటి చర్యలను తీవ్రంగా ఖండించాలి. దీనికి సంబంధించిన వ్యక్తులు ఎవరు? ఆ ప్రొసెషన్‌లో వుండేవారు ఎవరు? వివిధ రకాలుగా ప్రకటనలు వస్తున్నాయి. ఆరవ తేదీన 1.30; 2–00 గంటల వరకు సిటీ ప్రశాంతంగా వున్నది. పాతపట్నంలో అలా జరిగిన

తరువాత నగరంలో అంతా ప్రజలందరూ కూడా భయపడుతున్న సందర్భం వుండె. అటువంటిది యీ సందర్భంగా తెలియచేస్తున్నాను. అధ్యక్షా, ఒక శివాలయంపై దాడి చేయడం, అదేవిధంగా కొన్ని దుకాణాలపై దాడిచేయడం, మీరాలమండిలో కూడా దుకాణాలను ధ్వంసం చేయడం ఏవిధంగా సమర్థనీయమో గుర్తుంచుకోవాలని మనవి చేస్తున్నాను. అదే విధంగా వ్యక్తుల కార్లు, స్కూటర్లు ధ్వంసం వేయడం జరిగింది. ఎటువంటి అనుమతి లేకుండా యీ విధమైన ప్రొసెషన్ ఎందుకు తీశారు? ఆ ప్రొసెషన్‌లో వుండేవారు ఎవరు? యీ విధంగా పాతనగరంలో ఏ చిన్న గొడవ జరిగినా కూడా జంటనగరాలలో భయభ్రాంతులు అయ్యే సందర్భం వుందని తెలియచేస్తున్నాను.

12.20 ఏదేమయినప్పటికీ పోలీసులు, ప్రభుత్వం తీసుకోవలసిన కఠినమైన చర్యలు
మ. తీసుకొని, మత సామరస్యాన్ని కాపాడాలి. గొడవలు జరగకుండా అతి త్వరలో ఇటువంటి సంఘటనలు అనేవి, నగరాన్ని శాంతియుతంగా చెయ్యాలని కోరుతున్నాను. ప్రొసెషన్‌లో పాల్గొనకుండానే, ఈ సంఘటనలో అసదుల్లా అనే వ్యక్తి చనిపోయినట్లు పత్రికలలో చూశాము. వారి కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలి. గాయపడిన వారికి నష్టపరిహారం ఇవ్వాలి. ప్రార్థనా మందిరాలు కాని, ప్రయివేటు ఆస్తులు కానీ ధ్వంసం అయిన వాటికి నష్టపరిహారం ఇవ్వాలి, ఒక మతానికి సంబంధించింది కాదు. కులమతాలకు అతీతంగా వ్యవహరించాలి. జంట నగరాలలో శాంతి, మత సామరస్యం కాపాడాలంటే జంట నగరాల శాసన సభ్యులు, ప్రభుత్వం, అధికారులు తప్పకుండా కృషిచేయాలి. మనందరి మీదా బాధ్యత ఉంది. ఏ గొడవ వచ్చినా, ఎక్కడయినా చిన్న సంఘటన జరిగినా మసీదులు కాని, మందిరాలలో కానీ, పరిసర ప్రాంతాలలో భయానక పరిస్థితి ఏర్పడుతున్నది. ఒక విషయాన్ని గుర్తు చేస్తున్నాను. మొన్న జరిగిన సంఘటనలలో బాధ్యులను కఠినంగా శిక్షించాలి. ఏ పార్టీతో సంబంధం ఉన్నా సరే, ఏ పార్టీ కార్యకర్తలయినా సరే శిక్షించాలి. అరెస్టు చెయ్యాలి. అమాయకులు ఈ సంఘటనలో గాయపడ్డారు. సమగ్ర విచారణ చెయ్యాలని కోరుతూ ముందు, ముందు ఇటువంటివి జరగకుండా చూడవలసిన బాధ్యత అధికారుల మీద, ప్రభుత్వం మీద ఉందని తెలియచేస్తున్నాను.

శ్రీ ఎం. రంగారెడ్డి:- అధ్యక్షా! ఆరవ తేదీన హైదరాబాదు నగరంలో జరిగిన విచారకరమైన సంఘటనను నేను పూర్తిగా ఖండిస్తున్నాను. అక్కడ జరిగిన సంఘటనలో పూర్తిగా దానికి సంబంధం లేని అమాయకులయిన అసదుల్లా మరణం పట్ల నేను విచారాన్ని వ్యక్తం చేస్తున్నాను. జరిగిన సంఘటనలో ఎవరయినా సరే - అక్కడున్న సంఘవిద్రోహ శక్తులు కానీ, రౌడీ మూకలు కానీ ఇంకా ఎవరయినా ఉంటే వారి మీద కఠిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. హిందూ ముస్లిమ్‌లు శాంతికి నిలయంగా ఉండాలనే ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని ఈ సంఘటన అమలు చెయ్యడం లేదు. మొన్న జరిగింది చాలా బాధాకరంగా ఉందని

మేము భావిస్తున్నాము. అసదుల్లా మరణానికి కారణమయిన ఈ సంఘటనపై పూర్తిగా న్యాయ విచారణ జరపాలి. అతని కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతున్నాను. బాధిత కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని మనవి చేస్తున్నాను.

شری پی پروشتم راؤ:- ۶ / ڈسمبر ۱۹۹۶ء کے روز اولڈ سٹی میں بند منایا گیا تھا بابری مسجد کی شہید کی یاد میں ۔ اس روز پولیس کوئی کنٹرول نہیں کر سکی ۔ پولیس بلکل فیل ہو چکی تھی آپ کی انٹلیجنس بھی فیل ہو چکی تھی ۔ اسی دن پولیس کی فائرنگ میں ایک نوجوان لڑکا جس کا نام اسداللہ خان تھا ہلاک ہوگیا ۔ اسی دن لاکھوں روپیوں کے نقصانات ہوئے ۔ ان غریب لوگوں کو جن لوگوں کو نقصان ہوا انھیں بینکوں سے لون دیا جائے ۔ ہماری گورنمنٹ کو ابھی نہیں معلوم کہ اتنا بڑا جلوس یعنی ۱۰ ہزار ۱۵ ہزار لوگ اس جلوس میں شریک ہو رہے تھے پھر پولیس کا معقول بند و بست کیوں نہیں کیا گیا ۔ پولیس لاٹھی چارج کیوں نہیں کی ۔ ٹیئر گیاس کیوں نہیں چھوڑی ۔ پولیس سیدھی فائرنگ کرتے ہوئے ۵ آدمیوں کو زخمی کر دی اسی فائرنگ کی وجہ سے ایک معصوم لڑکا ہلاک ہوگیا ۔ اس واقعہ پر جوڈیشیل انکوائری کروانے کی ضرورت ہے ۔ میرا حکومت سے مطالبہ ہے کہ جو لڑکا ھلاک ہوگیا ہے اس کے خاندان کیلئے ۲ لاکھ روپئے ایکس گریشیا دیا جائے اور اس واقعہ کی جانچ کیلئے جوڈیشیل انکوائری کروائی جائے ۔ جن لوگوں کو نقصانات ہوئے ہیں انھیں پھر سے کاروبار کرنے کیلئے لون دیا جائے یا گرانٹ حکومت کی طرف سے دی جائے ۔

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి:- అధ్యక్షా! డిసెంబర్, 6వ తేదీన హైదరాబాదులో జరిగిన దురదృష్టకర సంఘటనను ఖండిస్తూ, నా బాధను వ్యక్తం చేస్తున్నాను. తీసుకునే చర్యల వల్ల శాంతి కలగాలి. అక్కడ అశాంతికి దారి తీసిన దానిపై పరస్పర విరుద్ధ ఆరోపణలు చేస్తున్నారు. శాసన సభ ప్రొసీడింగ్స్ లైవ్ టెలికాస్ట్ చేస్తున్నారు. సున్నితమైన, మతపరమైన అంశాలను చెప్పేటప్పుడు చాలా సంయమనం పాటించాలి. లైవ్ టెలికాస్ట్ చేసే సందర్భంలో రికార్డ్ నుంచి తొలగించే అవకాశం లేదు కనుక చాలా జాగ్రత్తగా చర్చించాలి. మరింత ఉద్రిక్తతకు లోను చేసే విధంగా, రెచ్చగొట్టే విధంగా చర్చించడం సమంజసం కాదు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- మాధవరెడ్డిగారు చూసుకుంటారు.

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి:- వారికి చేయూతనివ్వాలి. హైదరాబాదులో

ప్రత్యేకంగా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చాలా సుఖశాంతులతో ఉండడం జరుగుతోంది. యువకులైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో ఉన్న సమయంలో ఆయన విలువైన సమయాన్ని, మన విలువైన సమయాన్ని ఇటువంటి సంఘటనలకు డైవర్ట్ చెయ్యడం మంచిది కాదు. హైదారాబాదులో జరిగినా, ఇటువంటి సంఘటనల ప్రభావం పరిసర జిల్లాలలో కూడా ఉంటుంది. తెల్లవారితే మహబూబ్ నగర్ జిల్లా నుంచి ఎంతో మంది కూలి పని చేసుకునే వారు ఇక్కడకు వచ్చి పని చేసుకుంటూ ఉంటారు. ఊడ్చే వారు కానీ, ఇతర పనులు చేసే వారు కానీ వారి పొట్ట పోసుకోడానికి వస్తుంటారు. ఇటువంటి సంఘటనల వల్ల మా జిల్లాలో వారికి నిద్ర రాని పరిస్థితి ఉంటుంది. గత అనుభవాలున్నాయి. ఇటువంటి సున్నితమైన అంశాలపై రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించరాదని నేను అందరికి అప్పీల్ చేస్తున్నాను. అసధుల్లా చనిపోయిన కారణంగా అతని కుటుంబానికి ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం చెయ్యాలని కోరుతున్నాను. ఈ సంఘటనకు బాధ్యులయిన వారిపైన చర్యలు తీసుకోవాలి. వెంటనే రియాక్ట్ అయినందుకు ప్రభుత్వాన్ని, హోం మంత్రిగారిని అభినందిస్తున్నాను. ఇటువంటివి పునరావృతం కాకుండా కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

12.30 మ. శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, బాబ్రీమసీదు కూల్చివేసి నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా, మజిలీస్ బచావో తహరీక్ (ఎం.బి.టి.), ఇతర ముస్లిం సంస్థలు, 1996, డిసెంబరు 6వ తేదీన నిరసన దినంగా పాటిస్తూ పాతనగరంలో బంద్‌ను నిర్వహించారు. బాబ్రీ మసీదు ఊరేగింపు సంఘం కన్వీనరు, ప్రార్థనల అనంతరం, 1996, డిసెంబరు 6వ తేదీన మక్కా మసీదు నుండి ఒక ఊరేగింపును నిర్వహించడానికి అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే గతంలో 6-12-95 తేదీన హింసాత్మక సంఘటనలను దృష్టిలో ఉంచుకొని, 30-11-96న దక్షిణ మండలం డి.సి.పి. వారి అభ్యర్థనను త్రోసిపుచ్చారు. ఇదే సమయంలో అన్ని కీలక ప్రాంతాలలో పోలీసు పికెట్లను నియమించడం ద్వారా శాంతి భద్రతలను పరిరక్షించడానికి సక్రమమయిన బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరిగింది. 5-12-96వ తేదీ సాయంత్రం నుండి పోలీసు పెట్రోలింగును నిర్వహించడమయింది.

2. అనుమతి నిరాకరణను నిర్లక్ష్యం చేస్తూ, 6-12-96వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం సుమారు 1-30 నిIIలకు ప్రార్థనల అనంతరం పైసంస్థలకు చెందిన మహిళలతో సహా సుమారు 15,000 మంది ఊరేగింపుదార్లు, బాబ్రీ మసీదును అదే స్థలంలో తిరిగి నిర్మించాలని కోరుతూ, ప్లేకార్డులను ధరించి నినాదాలను చేస్తూ మక్కా మసీదు నుండి, దార్-ఉల్-షఫాకు ఊరేగింపును నిర్వహించారు.

3. ఊరేగింపు, చార్ కమాన్ వద్దగల ఈశ్వర దేవాలయాన్ని చేరుకోగానే, ఊరేగింపులోని కొంతమంది దేవాలయంపై రాళ్ళు రువ్వి, మిసైల్సు, చెప్పులను విసిరారు. వారు, కొంతమంది పోలీసు సిబ్బందిని గాయపరచడమే కాకుండా, ఒక పోలీసు బస్సు, ఒక ప్రయివేటు కారు అద్దాలను పగులకొట్టి, ఇతర మతానికి చెందిన నేమ్ బోర్డులను ధ్వంసం చేశారు. స్వల్పంగా లాఠీ చార్జీ చేసి, పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.

4. ఊరేగింపు మదీనా సెంటరుకు చేరుకోగానే, ఆ గుంపు మరింత హింసాత్మక చర్యలకు పూనుకొంది. కొంతమంది దుండగులు, దివాన్ దేవిడీలోనికి ప్రవేశించి, చైతన్య గౌడియ మఠాన్ని ధ్వంసం చేసి, ఆ మఠంలో ఉంటున్నవారి బెడ్డింగులను తగులబెట్టి, అనేక దుకాణాలు, పోస్టాఫీసు, బ్యాంక్ ఆఫ్ బరోడా అద్దాలను పగులగొట్టి, 6 వాహనాలు, 5 ద్విచక్ర వాహనాలను ధ్వంసం చేశారు. వారు ఒక మారుతీ కారు, 3 స్కూటర్లను కూడా తగుల బెట్టారు. హింసాత్మక చర్యలను అరికట్టేందుకు, పోలీసులు లాఠీ చార్జీ జరిపి, బాష్ప వాయువు ప్రయోగించి, వాటర్ కెనాన్‌ను వినియోగించినప్పటికీ ఫలితం లేకపోయింది. పరిస్థితి అదుపు తప్పుతుండగా, పోలీసులు ఆత్మ సంరక్షణార్థం కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో మిస్రీగంజ్ నివాసి శ్రీ అసదుల్లా మరణించగా, మరో నల్గురు గాయపడ్డారు.

5. ఇది ఇలా ఉండగా, కొంతమంది దుండగులు, మీరాలం మండిలోనికి ప్రవేశించి నాలుగు ఇళ్లలోని వస్తువులను ధ్వంసంచేసి రెండు స్కూటర్లకు నిప్పంటించి, మూడు ద్విచక్ర వాహనాలకు నష్టం కలిగించారు. అయినప్పటికీ, పోలీసులు పరిస్థితిని అదుపులోనికి తీసుకురాగలిగారు. ప్రధాన ఊరేగింపుదార్లు దార్-ఉల్-షఫా వరకు దారిపొడువునా పోలీసులపైన, ప్రజలపైన రాళ్ళు మిసైల్సును మిసురుతూ విధ్వంసక చర్యలను కొనసాగించారు. దీని ఫలితంగా ప్రజలు, పోలీసు సిబ్బంది అనేక మంది గాయపడ్డారు.

6. సాలార్‌జంగ్ వంతెన వద్ద, దుండగులు ఒక అంబాసిడర్ కారుకు నిప్పుపెట్టి, ఒక మారుతీ కారును ధ్వంసం చేసి, ఒక అడ్వకేట్‌ను గాయపర్చారు. వారు ఒక పౌరునికి చెందిన స్కూటరును, నగరంలోని పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్లకు చెందిన రెండు మోటారు సైకిళ్ళను తగులబెట్టారు. రాళ్ళు విసిరిన సంఘటనలో పోలీసు జాయింటు కమీషనర్ (కో-ఆర్డినేషన్), ఇద్దరు అదనపు డి.సి.పి.లు (టాస్క్‌ఫోర్సు), ఇద్దరు పోలీసు అసిస్టెంట్ కమీషనర్లతో సహా అనేకమంది పోలీసు సిబ్బంది గాయపడ్డారు. పరిస్థితి మరోసారి అదుపు తప్పుతుండగా, పోలీసులు ఆ గుంపును చెదరగొట్టేందుకు రెండవసారి కాల్పులు జరపవలసి వచ్చింది. ఫలితంగా ఒకరు గాయపడ్డారు.

7. అల్లరి మూకలు మీర్‌చౌక్ ట్రాఫిక్ పోలీసు స్టేషనుపై దాడి జరిపి, పశ్చిమ మండలం పోలీసు డిప్యూటీ కమీషనరు కారును, అక్కడే నిలిపి ఉంచిన మరో రెండు వాహనాలను ధ్వంసం చేశారు. ఆ అల్లరి మూకలను చెదర గొట్టేందుకు దార్-ఉల్-షఫా ప్లేగ్రౌండు వద్ద పోలీసులు మరోమారు గాలిలోనికి కాల్పులు జరపవలసి వచ్చింది. ఈ సంఘటనలో ఎవ్వరూ గాయపడలేదు.

8. అన్ని కీలక ప్రదేశాల్లో పటిష్టవంతమైన పోలీసు పికెట్లను ఏర్పాటు చేసి, గస్తీని తీవ్రతరం చేస్తూ 6-12-96 తేదీ సాయంత్రానికల్లా పరిస్థితిని అదుపులోనికి తీసుకురావడమయింది.

9. మొత్తం మీద పోలీసు కాల్పుల్లో ఒక వ్యక్తి మరణించగా ఐదు మంది వ్యక్తులు గాయపడ్డారు. రాళ్ళు రువ్విన సంఘటనలో 27 మంది పోలీసు సిబ్బందితో సహా సుమారు 39 మంది వ్యక్తులు గాయపడ్డారు, రెండు కార్లు, 7 స్కూటర్లు, 2 మోటారు సైకిళ్ళతో సహా మొత్తం 11 వాహనాలకు నిప్పంటించారు. 9 బస్సులు, 5 కార్లు, 9 ద్విచక్రవాహనాలతో సహా 23 వాహనాలను ధ్వంసం చేశారు.

10. నిర్దిష్టమయిన కేసులలో 29 క్రిమినలు కేసులను రిజిష్టరు చేసుకొని, 23 మందిని అరెస్టు చేయడం జరిగింది. ~~170~~ మంది వ్యక్తులను అదుపులోనికి తీసుకొని, ఈ సంఘటనలో వారి ప్రమేయాన్ని గురించి ప్రశ్నించడమవుతున్నది.

11. అదుపు తప్పిన ఊరేగింపుదార్లు, తీవ్ర కవ్వింపు చర్యలకు పాల్పడినప్పటికీ, పోలీసులు, ఎంతో నిగ్రహంతో వ్యవహరించి, ప్రజల ఆస్తులకు మరింత నష్టం జరగకుండా, పరిస్థితిని అదుపులోనికి తీసుకురాగలిగారు.

12. 6-12-96 తేదీన హైదరాబాదు కలెక్టరు మరియు జిల్లా మెజిస్ట్రేటు, తమ ప్రొసీడింగు నెం.సి1/641/96 ద్వారా, హైదరాబాదు రెవెన్యూ డివిజన్‌లు అధికారి మరియు సబ్ డివిజినల్ మెజిస్ట్రేటుచే మెజిస్టీరియల్ విచారణ జరిపించి, సవివరమైన విచారణ నివేదికను ఒక నెలలోగా సమర్పించవలసిందని ఆదేశించారు.

అధ్యక్షా! 10 మంది గౌరవ సభ్యులు జరిగిన సంఘటనలపైన చాలా వివరంగా మాట్లాడడం జరిగింది. ముఖ్యంగా 6వ తేదీ కంటే ముందు వాస్తవానికి గత సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకొని 150 మంది రౌడీషీటర్స్‌ను అదుపులోకి ఒక రోజు ముందుగానే తీసుకున్నాము. అదీ కాకుండా సంఘటన జరిగిన తరువాత నేను ఆ ప్రాంతాలకు వెళ్లడం, హాస్పిటల్‌కు వెళ్ళడం జరిగింది. లేబర్ మినిస్టర్‌గారు రాత్రి 11 గంటల వరకూ ఉండి పేషెంట్స్‌ను చూడడం జరిగింది. చనిపోయిన వారిని పోస్టుమార్టం చేసేవరకు ఉండి తగు చర్యలు తీసుకున్న విషయం అందరికీ తెలుసు.

ఫైరింగ్ విషయానికి వచ్చినప్పుడు వాస్తవానికి మదీనా సెంటర్‌లో ఫైరింగ్ చేయడానికి ఎవరు ఆర్డర్ ఇచ్చారని గౌరవ సభ్యులు అడిగారు. ఇన్‌స్పెక్టర్, చార్మినార్ పి.ఎస్. అక్కడున్న పరిస్థితులను బట్టి ఇవ్వడం జరిగింది. దార్-ఉల్-షఫా వచ్చి ఇన్స్పెక్టర్, డబీర్‌పురా ఆర్డర్ ఇవ్వడం జరిగింది.

కొందరు గౌరవ సభ్యులు మాట్లాడుతూ లాఠీ ఛార్జీ లేకుండా, ఎలాంటిది లేకుండా అప్పుడు ఫైరింగ్ ఒకటేసారి ఓపెన్ చేశారని అక్కడి వారు చెప్పారని, పేపర్లలో కూడా వచ్చిందని అన్నారు. అది వాస్తవం కాదు. పేపర్లలో కూడా లాఠీ ఛార్జీ బాష్పవాయువు వాడారు. వాటర్ కెనాన్‌ను వాడారు, అని వచ్చింది. ఇవన్నీ వాడిన తరువాత కూడా అదుపు తప్పినందున ఫైరింగ్ చేయవలసిన అవసరం వచ్చింది. ఏది ఏమైనప్పటికీ గౌరవ సభ్యులు విషయాలు వివరంగా చెప్పారు. తప్పకుండా వాస్తవానికి ఈ సంఘటనలో బాధ్యులెవ్వరున్నారో వారినందరినీ ఏ మతానికి సంబంధించినా, ఏ కులానికి సంబంధించినా ఏ పార్టీకి సంబంధించిన వారినయినా సరే ఊరుకునేది లేదు. తప్పకుండా వారి మీద తగు చర్యలు తీసుకుంటాము.

గౌరవ సభ్యులు కొందరు మాట్లాడుతూ చెప్పారు. మైనారిటీస్‌కు ప్రభుత్వం పట్ల నమ్మకం, విశ్వాసం ఉందన్నారు. వాస్తవమే. ప్రభుత్వం గత సంవత్సరం నుంచి చేపట్టిన కార్యక్రమాలు తెలుసు. మైనారిటీస్‌కు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు ప్రభుత్వపరంగా తగు చర్యలు తీసుకుంటాము. వాస్తవంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని అమలుచేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.

